తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 30 జనవరి 2025 | పేజీలు-20

## విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి

రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



# ఎస్సీ వర్గీకరణ అమలుపై రేవంత్ రెడ్డి మాట తప్పారు

**రాష్ట్రంలో 70 శాతం ఉన్న మాదిగలే.. రేవంత్ ప్రభుత్వాన్ని కూల్చుతారు**

**కాంగ్రెస్ అది నుండి మాలల అనుకూల పార్టీ**

**సుప్రీంకోర్టు తీర్పు వచ్చి ఐదు నెలలు అవుతున్న వర్గీకరణ ఎందుకు అమలు చేయడం లేదు**

**ఫిబ్రవరి 7న జరిగే వెయ్యిల గొంతులు లక్షల డబ్బుల దరువు సభకు లక్షలాదిగా తరలి రండి**

**జడ్చర్లలో వేల గొంతులు లక్ష డప్పుల దరువు సన్నాహక సభలో మందకృష్ణ మాదిగ**



**జడ్చర్ల : జనవరి 29 (ప్రజా జ్యోతి)**

సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పై తీర్పు ఇచ్చిన పది నిమిషాల్లోనే నిండు అసెంబ్లీ లో మొదటగా స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణను అమలు చేస్తామని చెప్పి నేటి కూడా అమలు చేయకుండా మాట తప్పుతున్నారని ఇప్పటికే రాష్ట్రంలోని పంజాబ్ తో పాటు ఇతర రాష్ట్రాల్లో అమలు అవుతున్న - మిగతా2లో

# స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

**కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం**

**ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి**

**సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీ కృష్ణ**



**నాగర్ కర్నూల్, జనవరి 29 ప్రజా జ్యోతి**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో మరోసారి కాంగ్రెస్ జెండా ఎగరాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే వంశీ కృష్ణ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డిలు అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలో నియోజకవర్గ కార్యకర్త సమావేశం నివాహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ మాట్లాడుతూ ఈ రోజు కార్యకర్తల వల్లనే నేను ఎమ్మెల్యేగా మీ ఎమ్మెల్యే గా మీ ముందు ఉన్నానని,ప్రతి కార్యకర్త ఒక్కో సైనికుడీలా పని చేసి నా గెలుపుకు కృషి చేశారని అన్నారు.30 సంవత్సరాల తరువాత నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ జెండా ఎగిరింది అంటే అది కార్యకర్తల వల్లేనని అన్నారు,గత ప్రభుత్వంలో ఉన్న నాయకులు ఎన్ని ఇబ్బందులు పెట్టినా,ఎన్ని కేసులు పెట్టినా కార్యకర్తలు మొక్కవోని ధైర్యంతో - మిగతా2లో

## లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు..వేల గొంతుల కార్యక్రమానికి మాదిగ ఉప కూలాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ మండల జేఏసీ, ఎంజేఎఫ్, ఎంఈఎఫ్ నేతలు యాదగిరి, రాజు, బాలకిషన్, బాబు, రామస్వామి పిలుపు నిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణ అమలుపై రేవంత్ రెడ్డి మాట తప్పారు

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ పై నిర్లక్ష్యం చేస్తున్నారని రాష్ట్రంలో 70% ఉన్న మాదిగలే రేవంత్ సర్కార్ను కులదొస్తారని మందకృష్ణ మాదిగ అన్నారు బుధవారం జడ్చర్ల పట్టణంలోని చంద్ర ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి వెయ్యిల గొంతులు లక్ష డప్పుల దరువు సన్నాహక సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మొదటగా జడ్చర్ల న్యూ బస్టాండ్ నుండి ర్యాలీగా వచ్చి సిగ్నల్ గడ్డ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు అక్కడి నుండి ర్యాలీగా డప్పుల దరువు వేస్తూ చంద్ర ఫంక్షణాలకు హాజరయ్యారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభ ఉద్దేశించి మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్లో నిర్వహించ తలపెట్టిన వేల గొంతులు లక్ష డప్పుల దరువు సభతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చెవులు దద్దరిల్లాలని అందుకు రాష్ట్రంలోని నలుమూలల మాదిగలు తమ పిల్లల భవిష్యత్తు కై డప్పులతో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. సుప్రీం కోర్టు వర్గీకరణ పై తీర్పు ఇచ్చి ఐదు నెలలు కావస్తున్న ఇప్పటికీ వర్గీకరణ అమలులో రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన నిర్లక్ష్య వైఖరి మూలంగానే ఫిబ్రవరి 7న లక్ష డప్పుల దరువు సభ జరుపుతున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తామని టిడిపి కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీలు ఎమ్మార్పీఎస్ ను వాడుకున్నారని కానీ ఇచ్చిన మాట మీద ఎవరు నిలబడలేకపోయారని



ఐదు సంవత్సరాల పాటు అప్పటి టిడిపి ప్రభుత్వం చంద్రబాబు వర్గీకరణ అమలు చేశారని అన్నారు కానీ ప్రస్తుతం వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిపై ఘాటుగా స్పందించారు వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత మొదటగా స్పందించి నా వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి వర్గీకరణములు తెలంగాణ మొదటి రాష్ట్రం అవుతుందని గత నోటిఫికేషన్లకు కూడా ఉదయకరణ అమలు చేస్తామని చెప్పి ఇది ఆయనేనని కానీ ఇచ్చిన హామీని మరిచి నియమకాలు చేపట్టారని అన్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ పార్టీ ఆది నుండి మాలల అనుకూల పార్టీని 70 శాతం ఉన్న మాదిగలను కాదని తక్కువ శాతం ఉన్న మాలలకే అధిక ప్రాధాన్యం ఇస్తుందని అందులో భాగంగానే మూడు పార్లమెంట్ రిజర్వేషన్లు కూడా మాలలకే సీట్లు కేటాయించగా మాల కులానికి చెందిన వివేక్ ఒకే కుటుంబానికి మూడు స్థానాలు కేటాయించి మాదిగలను అవమానించారని మండిపడ్డారు కాంగ్రెస్ పార్టీ లో ఉన్న మాల నాయకులైన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లురవి వివేక్ కుటుంబం మాటలు విని ఎస్సీ వర్గీకరణ అమలుకు వెనుకడుగు వేస్తుందని విమర్శించారు రేవంత్ రెడ్డి కు తగిన బుద్ధి చెప్పేందుకే ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడిబొడ్డులో వెయిల గొంతులు లక్ష డప్పుల దరువుతో సమాధానం ఇవ్వబోతున్నామని లక్ష డబ్బుల జరుగుతో హైదరాబాద్ ఉలిక్కిపడేలా ఉలిక్కిపడేలా చేస్తామని అన్నారు. వర్గీకరణ అమలు చేస్తేనే మాదిగ జాతి బిడ్డల బతుకులు బాగుపడతాయని ఉద్యోగాలు సాధించి ఆర్థికంగా నిల దొక్కుకుంటారని రేవంత్ రెడ్డి మెడల్ వంచి అయినా సరే సుప్రీంకోర్టు వర్గీకరణ పై ఇచ్చిన తీర్పును అమలు మాదిగ జాతి బిడ్డల కొరకు ఎంతకైనా తెగిస్తామని మందకృష్ణ మాదిగ అన్నారు ఫిబ్రవరి ఏడు సభను రాష్ట్ర నలుమూలల నుండి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై లక్ష డబ్బుల దరువుతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు టైగర్ జంగయ్య కరాటే శ్రీను యాదయ్య జిల్లా ఉపాధ్యక్షుడు సురేష్ మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడగల్ యాదయ్య కౌన్సిలర్ శశికిరణ్, రామ్మోహన్, కొంగళి నాగరాజు, జంగయ్య,యాదయ్య ఎంఆర్పిఎస్ నాయకులు భారీ ఎత్తున హాజరయ్యారు.

## తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిది

**గద్దర్పై బిజెపి ఎంపి బండి సంజయ విమర్శలు కరెక్ట్ కాదు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



హైదరాబాద్ : తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర మరువలేనిదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. గద్దర్పై బిజెపి ఎంపి బండి సంజయ విమర్శలను కోమటిరెడ్డి తప్పుబట్టారు. ఊరువాడా తిరిగి తెలంగాణ కోసం ఆయన పోరాడారని గుర్తు చేశారు. గద్దర్పై బండి విమర్శలు కరెక్ట్ కాదు అని దుయ్యబట్టారు. బుధవారం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ ఉన్నాడా? బండి సంజయ్ ఉన్నాడా? అని అడిగారు. ఊరూరు తిరిగి పాటలు పాడి ప్రజలను చైతన్యపరిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. ఆయన చనిపోతే ప్రధాని మోడీ కూడా నివాళులర్పించారని, కేంద్రమంత్రి హోదాలో బండి సంజయ్ అలాంటి వ్యాఖ్యలు చేయకూడదన్నారు.సామాన్యుల నుంచి అర్జీలు తీసుకుంటున్నామని, ప్రజలతో మంత్రుల ముఖాముఖి మంచి కార్యక్రమం అని ప్రశంసించారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నామన్నారు. నల్లగొండలో బిఆర్ఎస్ మీటింగ్కు ప్రజల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో అట్టర్ ఫ్లాప్ అయిందని విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ నల్లగొండను పట్టించుకోలేదని దుయ్యబట్టారు. నల్లగొండ ప్రాజెక్టులను బిఆర్ఎస్ పడావు పెట్టిందని, 70 శాతం పనులు పూర్తయినా ఎస్ఎల్బిసిని బిఆర్ఎస్ ఎందుకు పట్టించుకోలేదన్నారు.300 ఎకరాల్లో నల్లగొండలో మహాత్మాగాంధీ వర్సిటీ ఏర్పాటు చేయించామని, కేవలం ఎన్నికల కోసమే నల్లగొండలో ఐటి టవర్ ఓపెన్ చేశారని ధ్వజమెత్తారు. 300 ఎకరాల్లో నల్లగొండలో మహాత్మాగాంధీ వర్సిటీ ఏర్పాటు చేయించామని, తెలంగాణ కోసం మంత్రి పదవిని వదిలిపెట్టి పోరాటం చేశానని, ఫ్లోరైడ్ నిర్మూలన కోసమే నిరాహార దీక్షలు చేశామన్నారు. అమెరికా నుంచి డైరెక్ట్గా వచ్చి కెటిఆర్ ఎంఎల్ఎ అయ్యారని, కెటిఆర్, హరీష్ రావు తన కాలి గోటికి సరిపోరని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ధ్వజమెత్తారు. కెసిఆర్ కొడుకుగా, అల్లుడిగా మీరు రాజకీయాల్లోకి వచ్చారని చురకలంటించారు.

## పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టాలి

**-పురుషోత్తం నారగౌని**

**తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక.**

**తెలంగాణ మీడియా పాలసీ ప్రకటించాలి.**

**తెలంగాణ ప్రెస్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి**

**జర్నలిస్టుల సంక్షేమ పథకాలు ప్రభుత్వమే ప్రత్యక్షంగా ఇవ్వాలి**

**జనగామ, జనవరి 29 :** రాష్ట్రావిర్భావం కోసం అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర పోషించిన చిన్న పత్రికలు ( స్థానిక పత్రికల ) సమస్యల పై ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఎంపానెల్మెంట్ వెంటనే చేపట్టి రుణభారంతో బ్రతుకులీడుస్తున్న పాత్రికేయులను ఆదుకోవాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని అన్నారు.తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ ఎన్నిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ అధ్యక్షతన బుధవారం రోజున జిల్లా కేంద్రంలో జరిగినది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రజాస్వామ్య విలువలు కాపాడడం లోనూ అలాగే ప్రజా సమస్యలు వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారానికి కూడా కృషి చేస్తున్న చిన్న పత్రికల పరిస్థితి చాలా దయనీయంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఎన్నో ప్రమాణాలు చేసినప్పటికీ ఒక్కటి అమలుకు నోచ కోలేదని వందలాది చిన్న పత్రికలు ఎమ్పానెల్మెంట్ లేక ప్రభుత్వ ప్రకటనలు రాకపోవడంతో ఆయా పత్రికల యాజమాన్యాలు దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నాయని వీటి గురించి అన్నీ విషయాలు స్పష్టంగా తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వీటిని ఆదుకొని తెలంగాణ అస్తిత్వాన్ని నిలబెట్టాలని అన్నారు. ప్రభుత్వం వెంటనే పట్టించుకుని, ఆర్థిక సహాయ ప్యాకేజీలను ప్రకటించాలని ఆయన కోరారు. అలాగే తెలంగాణ మీడియా పాలిసినీ ప్రకటిండం, తెలంగాణ ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇంకా, తెలంగాణ భూమి పుత్రులైన పాత్రికేయులకు మాత్రమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు తమ జీవితాన్ని పత్రికా రంగానికి అంకితం చేసి, ప్రజల గొంతుకగా నిలుస్తున్నారన్నారు . అలాగే జర్నలిస్టు స్కీమ్ లలో యూనియన్ల పాత్రను తగ్గించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా టి. ఎస్. జె. యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న యూనియన్లు జర్నలిస్టు ల సంక్షేమం కోసం కాకుండా తమ వ్యక్తిగత ప్రయోజనాలకే

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి



-మొదటిపేజీ తరువాయి

పార్టీ గెలుపుకు కృషి చేశారని,అలాంటి కార్యకర్తల సంక్షేమం వారి బాగోగుల కోసం వారి కుటుంబ బాగోగుల కోసం నేను ఎల్లవేళలా పనిచేస్తానని అన్నారు.ఏ అర్ధరాత్రి అయినా సరే కార్యకర్త ఆపదలో ఉందాలంటే వారికోసం నేను అందుబాటులో ఉన్నానని,ఇక మీదట కూడా ఉంటానని అన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి:

-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంశీ కృష్ణ

అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలని ఎన్నడు లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా సంక్షేమం కోసం నిధులు ఖర్చు చేస్తున్నారని, ముందు ముందు స్థానిక సంస్థల ఎన్నికలు,గ్రామ పంచాయతీ ఎన్నికలు వస్తున్నందున ప్రతి ఒక్కరు గ్రామాలలో సమన్వయంతో పనిచేసే గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా ఈసారి కూడా కాంగ్రెస్ జెండా ఎగరవేసి మళ్ళీ ఒకసారి కాంగ్రెస్ కార్యకర్తల బలమేంటో చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణా రావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటయ్య.

వైస్ ఎంపీపీ నిర్మల జానకి రాములు,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కొండా మన్నెమ్మ మాజీ ఎంపీపీ బండి శాంతమ్మ,మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్తను సన్మానించిన పురోహితులు అడ్డాకుల.



జనవరి 29 (ప్రజా జ్యోతి)

సనాతన ధర్మాన్ని కాపాడుతూ, పురాతన దేవాలయాలకు ఉచిత పూజ సామాగ్రిని పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త, నేను సైతం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు, రెడ్డి ప్రవీణ్ కుమార్ ను పురోహితులు బుధవారం శాలువా తో ఘనంగా సన్మానిం చారు. పురాతన దేవాలయాల కు పూజా సామాగ్రి పంపిణీ నిరంతరం కొనసాగిం చాలని, ఆలయ కమిటీ సభ్యులు, పురోహితులు కోరారు. భూత్పూర్ మండలం అమిస్తాపూర్ గ్రామంలో శ్రీ దత్త గురు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు. మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లానే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు పక్క రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రలో సైతం తెలుగువారు నివాస ముండే పురాతన దేవాలయాల్లో ప్రతిరోజు నిత్య పూజలు నిర్వహిం చేందుకు ఉచితంగా ధూప, దీప నైవేద్యాలని పంపిణీ చేయడం గొప్ప సంకల్పమని పురోహితులు కొనియాడారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పూజా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తానని తెలిపారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో కందనం, జమ్మి మొక్కలను నాటారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, సభ్యులు వీరన్న, సహదేవ్, ఆగిరి వెంకటేష్, యాదయ్య, కృష్ణారెడ్డి, అశోక్, పూజరి, పాల్గొన్నారు.

## కాట్రేవుపల్లి పాఠశాలకు స్టీల్ ప్లేట్లు వితరణ



మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం కాట్రేవుపల్లి గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థుల కోసం గ్రామానికి చెందిన జి.విజయ్ రెడ్డి అనే వ్యక్తి తన తల్లిదండ్రులు కీర్తిశేషులు కాట్రేవుపల్లి కిష్టారెడ్డి మరియు సతీమణి కిష్టమ్మ గార్ల జ్ఞాపకార్థంగా పాఠశాలకు 200 స్టీల్ ప్లేట్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం మరియు పేద విద్యార్థుల అభ్యున్నతి కై వారి కుటుంబం సభ్యులు చేస్తున్న కృషి మరువలేనిదన్నారు స్వర్గీయ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు మహేశ్వరి పాఠశాల ఉపాధ్యాయులు శివ కుమార్, రమేష్, ప్రవర్ధన్ రెడ్డి, రాజేష్, పూజిత, శ్రీకాంత్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హాఫీజ్ పెట్ డివిజన్ పలు సమస్యల పై అభివృద్ధి పనుల పై ఈ పాదయాత్ర నిర్వహించిన





**– పిఏసీ చైర్మన్ గాంధీ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్**

శేరిలింగంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి):

ఆఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీలో పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై కార్పొరేటర్లు పూజిత జగదీశ్వర్ గౌడ్,జగదీశ్వర్ గౌడ్, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కలిసి కాలనీ లో పాదయాత్ర చేసిన పిఏసి చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా యూత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీ లో మౌలిక వసతులు కలిపించినదుకు కృతజ్ఞతలు తెలియ చేస్తున్నాం అని అదేవిధంగా కాలనీ లో సీసీ రోడ్లు వేయాలని,డ్రైనేజి వ్యవస్థ ను మరియు మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, ఎమ్మెల్యే గాంధీ దృష్టికి తీసుకు రావడం జరిగినది.ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ...యూత్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు ఈ రోజు కాలనీ లో పాదయాత్ర చేయడం జరిగినది అని,యూత్ కాలనీ లో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కలిపించామని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకు వస్తామని, సీసీ రోడ్ల ను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, కాలనీ లో మంచి వాతావరణం కల్పిస్తామని, ప్రజలకు ఇబ్బంది లేకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని అన్ని రోడ్ల ను దశల వారిగా చెప్పటి పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణం పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగు పరుస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియ చేశారు, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు. అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వెంటనే చేపట్టి ప్రజలకు ఉపశమనం కలిగేలా చూడలని, సమస్యను త్వరలోనే పరిష్కరించాలని అధికారులకు పిఏసి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. అదే విధంగా ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తానని, ఎల్లవేళలో మీకు అందుబాటులో ఉంటానని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే గాంధీ తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డిఈ శ్రీదేవి, ఏ ఈ ప్రతాప్ ఇదే నాయకులు, కార్యకర్తలు, మహిళలు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కిక్ బాక్సింగ్ లో జాతీయస్థాయికి ఎంపికైన విద్యార్థులను సన్మానించిన బిజెపి నాయకులు

వనపర్తి ప్రతినిధి, జనవరి 29(ప్రజా జ్యోతి ):

హైదరాబాదు ఉప్పల్ లో జనవరి 26,27న జరిగిన రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో వనపర్తి మండలం చిట్యాల విద్యార్థులు పథకాలు సాధించి జాతీయ స్థాయికి ఎంపికైయ్యారు. ఈ సందర్బంగా విద్యార్థుల ను చిట్యాల గ్రామంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి .పెద్దిరాజు ఘనంగా సన్మానించారు.రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలలో వనపర్తి గోజూరియో కరాటే, కిక్ బాక్సింగ్ అకాడమీకి చెందిన చిట్యాల విద్యార్థులు అండర్ 10,11,12 విభాగంలో పోతుల భవ్య శ్రీ, (బంగారు పతకం) బర్కం శ్రావ్య శ్రీ (కాంస్య పతకం), అండర్ 13,14,15 విభాగంలో సింగారపు ఝాన్సీ( బంగారు పతకం ), పోతుల సిద్ధార్థ (కాంస్య పథకం )సాధించారు. ఫిబ్రవరి నెలలో దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు మాట్లాడుతూ విద్యార్థుల శారీరిక మానసిక వ్యక్తిత్వ వికాసానికి మరియు ఎదుగుదలకు కరాటే,కిక్ బాక్సింగ్ ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గ్రామీణ స్థాయి విద్యార్థులకై ప్రారంభించిన ఫిట్ ఇండియా, ఖేలో ఇండియా స్ఫూర్తితో గుజూరియో కరాటే, కిక్ బాక్సింగ్ అకాడమీ తరపున మాస్టర్ వరుణ్



చిట్యాల గ్రామం నుండి బాల బాలికలకు కిక్ బాక్సింగ్ నేర్పించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో విజేతలుగా నిలిపి వారి తల్లిదండ్రులు, గ్రామ యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచుతున్నాడని దీనిని ఇలాగే కొనసాగించి ఉన్నత విద్యతోపాటు స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు తెచ్చుకునే విధంగా వారిని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు కాటమోని శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల కోశాధికారి అమరావాది నరేందర్ శెట్టి, బూత్ కమిటీ అధ్యక్షులు క్యాదగిరి ప్రదీప్ కుమార్, శంభుల రమేష్, గుట్టగాడి ఆంజనేయులు, నరేష్ కుమార్,గుట్టకాడి రాజు, గుట్టకాడి కురుమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇంకెన్నిసార్లు మాట తప్పుతారు రేవంత్ రెడ్డి మాట తప్పడం.. మడమ తిప్పడమే

**– మాట మార్చడంలో అపరిచితుడిని మించిన రేవంత్ రెడ్డి**

**– మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దాచారం కనకయ్య**



జగదేవపూర్ జనవరి 29(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేతగాకనే సీఎం రేవంత్ రెడ్డి వ్యవరిస్తున్నారని మండల బి అర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధాచారం కనకయ్య అన్నారు.బుధవారం మండల కేంద్రములో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఇంకెన్నిసార్లు మాట తప్పుతారు సీఎం రేవంత్ రెడ్డి అని బిఆర్ఎస్ పార్టీ మండల సీనియర్ నాయకులు దాచారం కనకయ్య ప్రశ్నించారు. మాట తప్పడం – మడమ తిప్పడం.. ఇదేనా కాంగ్రెస్ మార్కు పాలనా అని ప్రశ్నించారు. పథకాల అమలులో ఇంకా ఎన్నిసార్లు మాట మార్చుతారు? ఎన్నిసార్లు ప్రజలను మోసం చేస్తారు? అని ప్రశ్నించారు. 2023 డిసెంబర్ 9న రుణమాఫీ అని మొదటిసారి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15న అని ఇంకోసారి, దసరాకు అని మరోసారి అని చెప్తూ పోయిన ప్రభుత్వం ఈరోజు వరకు 20 లక్షల మందికి రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతుబంధు తీసుకుంటే రూ.10 వేలు.. ఆ తర్వాత తీసుకుంటే రూ.15 వేలు వస్తాయని నమ్మించి నిండా ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వానాకాలంలో రైతుభరోసా ఎగవేశారని.. సంక్రాంతికి, జనవరి 26కు ఇస్తామని చెప్పి ఇప్పుడు మార్చి 31 అంటున్నారని మండిపడ్డారు. కేసీఆర్ రైతుబంధు ఇచ్చి రైతన్నకు దన్నుగా నిలిస్తే రేవంత్ దాన్ని ఎగ్గొట్టి రైతులకు భరోసా లేకుండా చేశారన్నారు. రూ.4 వేల పింఛన్, తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500, విద్యాభరోసా కార్డు, మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి సహా హామీలన్నీ ఇందిరమ్మ రాజ్యంలో ఏమయ్యాయో ఆ ఇందిరమ్మకే తెలియాలని ఎద్దేవా చేశారు..!

# లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- మాదిగ జేఏసి నేతల పిలుపు**

జగదేవపూర్ జనవరి29 (ప్రజాజ్యోతి)

ఎస్సీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల హైదరాబాదులో నిర్వహించ తలపెట్టిన లక్ష డప్పులు..వేల గొంతుల కార్యక్రమానికి మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఎంఆర్పీఎస్ మండల జేఏసీ, ఎంజేఎఫ్, ఎంఈఎఫ్ నేతలు యాదగిరి, రాజు, బాలకిషన్, బాబు, రామస్వామి పిలుపు నిచ్చారు. బుధవారం జగదేవపూర్ మండలంలో చాట్లపల్లి, జంగంరెడ్డిపల్లి, తిగుల్ నర్సాపూర్ గ్రామాల్లో ఎంఆర్పీఎస్ జెండా ఆవిష్కరించారు. కొండ పోచమ్మ ఆలయంలో ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేలా చూడు తల్లి అంటూ అమవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరూరా డప్పుల చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ 30సంవత్సరాల నుండి అలుపెరుగనిపోరాటం చేసింది అన్నారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ను స్థాపించిన నుండి మాదిగలకు మాత్రమే కాదు సబ్బండ వర్గాల కోసం పని చేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ పోరాటం ద్వారానే అందిన ఫలాలు నేడు అన్ని కులాలు పొందుతున్నాయని తెలిపారు. సబ్బండ వర్గాల ప్రజా ప్రయోజ నాల కోసం పోరాటం చేసి ఎన్నో విజయాలు సాధించిన సంఘము అని గుర్తు చేశారు. ఆరోగ్య శ్రీ పథకం రావడం మంద కృష్ణ మాదిగ కృషి



అని అన్నారు. ఎబిసిడి వర్గీకరణ అమలు జరిగితే మాదిగలతో మాదిగ ఉపకులకు న్యాయం జరుగుతుంది అని అన్నారు. భవిష్యత్తు తరాల అభివృద్ధి కోసం వర్గీకరణ అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మచ్చ గణేష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు జంగని బాలకృష్ణ, కరుణాకర్, కార్యదర్శులు మల్లేశం, కోశాధికారి బాబు, ప్రచారం కార్యదర్శి పైసా స్వామి, గోపాల్ పూర్ గ్రామ అధ్యక్షులు మాసపాక కనకయ్య, ఇటిక్యాల గ్రామ అధ్యక్షులు కుమార్, గ్రామ నాయకులు సాయిలు, కిషన్,నర్సింలు, కనకయ్య, గ్రామ పెద్దమనుషు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయిలను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు: షి టీమ్ పోలీసులు







నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి29:

నారాయణపేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఉదయం చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో షి టీమ్ పోలీసులు విద్యార్థులకు పలు సామాజిక అంశాలు అయినా ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, డ్రగ్స్, గంజాయి, ట్రాఫిక్ చట్టాలు, సెల్ ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, పోటీ పరీక్షల గురించి, లీడర్షిప్ లక్షణాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాల రాజు, చెన్నయ్య మాట్లాడుతూ...కళాశాలలో ఎవరైనా అమ్మాయిల ను వేధిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాలేజీల్లో ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ వల్ల విద్యార్థులు భయంతో సూసైడ్ చేసుకునే అవకాశాలుంటాయి కాబట్టి అలాంటి వాటికి దూరంగా ఉండాలని, చాలా మంది విద్యార్థులు చదువులు మధ్యలో ఆపేయడం జరుగుతుంది. ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడితే పేట షీ టీం సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని గంజాయి, డ్రగ్స్ కి బానిసలై తమ లక్ష్యాలను నెరవేర్చుకోక ఇతర చెడు వ్యసనాలకు అలవాటు పడటం జరుగుతుంది. కావున అలాంటి వాటికి దూరంగా ఉండి చదువుపై శ్రద్ధ కనబరిచి తమ నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాల ని తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థులు శారీరకం గా, మానసికంగా దృఢంగా ఉండాలంటే ప్రతిరోజు ఆటలు ఆడాలని, ఆటలు ఆడడం వల్ల ఆరోగ్యంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. ఆటలు ఆడడం వల్ల లీడర్షిప్ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.ప్రతి ఒక్కరు లీడర్షిప్ లక్షణాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని మైనర్లు బైక్లను డ్రైవ్ చేయరాదని ప్రతి ఒక్కరూ లైసెన్స్ ఉంటేనే వాహనాలు నడపాలని, వాహనాలు నడిపే సమయంలో రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని బైక్ నడిపే వారు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. యువకులు వాహనాలను మితిమీరిన వేగంతో నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో షి టీమ్ పోలీసులు చెన్నయ్య, ప్రిన్స్ పాల్, లెక్చరర్స్ ,భరోసాటీమ్ ప్రమీల,దేవి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేత

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):

నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని కర్ని ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ లింగమయ్య స్వామి ఆలయ అభివృద్ధికి చిట్యాల గ్రామానికి చెందిన మాజీ కో ఆప్షన్ మెంబర్ రహమత్ పాష బుధవారం రూ.లక్ష విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామస్తులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రహమత్ పాషను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గాసం చిన్న రంగప్ప, గ్రామస్తులు శ్రీనివాస్ గౌడ్, పట్నం బాలప్ప, వాకిటి అంజప్ప, ఎద్దుల చిన్న హనుమంత తదితరులు పాల్గొన్నారు.



## పది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి



వనపర్తి ప్రతినిధి జనవరి29(ప్రజా జ్యోతి)

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవతరగతి విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈఓ బి శ్రీనివాసులు అన్నారు బుధవారం మండల పరిధిలోని గోప్లాపూర్ తాండా కిష్టాపూర్ తాండా రేమద్దుల ప్రాథమిక పాఠశాలల్లో పాటు ఉన్నత పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల తెలుగు గణితం సామార్థ్యాలను పరిశీలించారు అనంతరం పదవతరగతి విద్యార్థుల తో సమావేశం నిర్వహించారు విద్యార్థులకు పదవ తరగతి కీలకమైన ఘట్టమని సూచించారు బలమైన కోరిక నెరవేరేందుకు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పట్టుదలతో చదివి మంచి జీపీఏ సాధించాలన్నారు ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్ర నాథ్ రచించిన టాప్ ర్యాంక్ కు నూరు సూత్రాలు పుస్తకాలు విద్యార్థులకు ఉచితంగా అందజేశారు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు జమీల్ పాషా సీఆర్పీ గోవింద నాయక్ ఉపాధ్యాయులు ఉన్నారు.

## పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం



జగదేవపూర్: జనవరి29(ప్రజాజ్యోతి)

పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ యూత్ నాయకుడు అలేటి సంతోష్ రెడ్డి అన్నారు. బుధవారం జగదేవపూర్లోఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయి లో అమలు చేయకుండా ప్రజలను మోస చేశారని తెలిపారు. రైతులకు ఏడాది నుండి రైతు భరోసా డబ్బులను వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం నాలుగు పథకాలు అందరికి ఇస్తామని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామమే అంటూ మిగతా గ్రామాల ప్రజలకు పథకాలు అందని ద్రాక్షగానే మారాయని తెలిపారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసమే నాలుగు పథకాలను తెరపైకి తీసుకవచ్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు అందరికి పేదలకు ఇస్తామని మభ్యపెడుతున్నారే తప్ప ఇచ్చింది లేదన్నారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పి నేటికి చాలామంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అంటూ ప్రగల్భాలు పలికి నేడు కౌలు రైతులను మరిచిపోయారని చెప్పారు. బిఆర్ఎస్ హయాంలో యాసంగిలో వాగులన్నీ నిండుకుండలా మారాయని, ప్రస్తుతం వాగులన్నీ ఒట్టిపోతున్నాయని వాపోయారు. మల్లన్నసాగర్ నుండి వెంటనే నీరు వదిలి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగి ఉండాలి: ఎమ్మెల్యే

**– రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాలను అరికట్టేందుకు విద్యార్థులు కృషి చేయాలి: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):**

ప్రతి ఒక్క విద్యార్థి చిన్నప్పటినుండి చదువుపై శ్రద్ధ కనపరుస్తూ సామాజిక అంశాలపై మరియు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బుధవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని రామ్ లీలా మైదానంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భద్రత నియమాలను పాటిస్తూ రోడ్డు ప్రయాణాలు చేయాలని, ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు జరగకుండా ఆపేందుకు కృషి చెయ్యాలని సూచించారు. అలాగే మీ ఇండ్లలో వాహనాలు నడిపే మీ నాన్న, అన్న, లేదా తమ్ముడు ఇంకా ఎవరైనా మీ బంధువులు ఎవరైనా కానీ మీకు తెలిసిన వ్యక్తులు ఉంటే వారికి తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ డ్రైవ్ చేయాలని తెలపాల్సిన బాధ్యత మీకు ఎంతైనా ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థినీ విద్యార్థులు తప్పకుండా మీరు ఇంటికి వెళ్లిన వెంబడి తల్లిదండ్రులకు, బంధువులకు ఇంటి పక్కన వారికి ప్రతి ఒక్కరికి కూడా ఈ రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. మరి ముఖ్యంగా ద్విచక్ర వాహనం నడిపే మీ



కుటుంబ సభ్యులకు తప్పకుండా హెల్మెట్ ధరించి బైక్ డ్రైవ్ చేయాలని సూచించవలసిన బాధ్యత మీదేనని విద్యార్థులకు తెలిపారు. వాహన దారులు బయటికి వెళ్లేటప్పుడు కుటుంబ సభ్యులు తమ కోసం వేయి కళ్లతో ఇంటి దగ్గర ఎదురు చూస్తున్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాల న్నారు. అధిక వేగంతోనే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగి, ప్రాణ నష్టం జరుగుతు న్నాయని పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్‌ను తప్పనిసరిగా ధరించాలని సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలను ఇవ్వ ద్దని, లైసెన్సులు లేకుండా వాహనాలను నడిపితే చట్టరీత్యా చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పోలీస్ అధికారులు రోడ్డు భద్రత నియమాలకు సంబంధించినటువంటి పోస్టర్లను పాఠశాలలలో అమర్చి దిశగా చర్యలు చేపట్టాలని పోలీస్ వారిని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐ బోధిశ్రీ, ఏఎంవిఐ రఘు బాబు, రుబీనా పర్వీన్, పోలీసు సిబ్బంది, ఆర్టిఏ అధికారులు, రాజకీయ నాయకుల, తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్ల మరమ్మత్తులకు రూ.5కోట్ల13లక్షల నిధులు మంజూరు

**– మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీష్ రావు**

**చిన్నకోడూర్ ,జనవరి 29 (ప్రజా జ్యోతి):**

సిద్దిపేట నియోజకవర్గం లోని ఐదు మండలాల్లో పలు బిటి రోడ్ల మరమ్మత్తులకు రూ.5 కోట్ల 13లక్షల నిధులు మంజూరు. అయినట్లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు ఇటీవల పలు రోడ్లు పాడయ్ పోయి ప్రజల ప్రయాణానికి ఇబ్బందిగా మారిందన్నారు.. నియోజకవర్గంలోని నారాయణ చిన్న కోడూర్ మండలం లోని చిన్నకోడూర్ చౌడారం వెళ్లే రహదారిలో చిన్న కోడూర్ పిడబ్ల్యూటి నుండి చౌడారం వరకు ముదున్నర కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు కు రూ.1కోటి 58లక్షలు, నారాయణరావు పెట మండలం లోని కోదండరావుపల్లి గ్రామం నుండి లక్ష్మి దేవి పల్లి ఎస్సి కాలనీ వరకు కిలోమీటరన్నర రోడ్డు మరమ్మత్తుకు రూ.66.30లక్షలు, నంగునూర్ మండలం లోని అక్కెన పల్లి నుండి కరీంనగర్ జిల్లా బర్డర్ వరకు కిలోమీటరన్నార. రోడ్డు మరమత్తుకు రూ.59 లక్షలు, సిద్దిపేట అర్బన్ మండలంలోని బూరుగుపల్లి వడ్డెర కాలనీ నుండి ఎన్సాన్ పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని తిప్పర వేణి కాలనీ వరకు కిలోమీటరన్నరకు రూ.66.74 లక్షలు, సిద్దిపేట రూరల్ మండలం లోని రఘూవా పూర్



నుండి హాసన్ మీరా పూర్ వరకు దాదాపు 4 కిలోమీటర్లు రూ.1 కోటి 63 లక్షలు మంజురు అయ్యాయని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించాలని సంబందిత అధికారులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆదేశించారు.

## పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**– ప్రతి రైతుకు రైతు భరోసా అందించాలి**

**– రాయపోల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ**

**రాయపోల్ జనవరి 29 (ప్రజాజ్యోతి)**



పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కర్నాల సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. రైతులకు ఏడాది నుండి రైతు భరోసా డబ్బులను వేయకుండా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రస్తుతం నాలుగు పథకాలు అందరికి ఇస్తామని కొందరికే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి ఒక గ్రామమే అంటూ మిగతా గ్రామాల ప్రజలకు పథకాలు అందని ద్రాక్షగానే మారాయని తెలిపారు. గ్రామాల్లో భూమిలేని నిరుపేదలకు ఆత్మీయ భరోసా అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికల కోసమే నాలుగు పథకాలను తెరపైకి తీసుకవచ్చారని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్లు అందరికి పేదలకు ఇస్తామని మభ్యపెడుతున్నారే తప్ప ఇచ్చింది లేదన్నారు. సన్నరకం ధాన్యానికి ఐదు వందల బోనస్ ఇస్తామని చెప్పి నేటికి చాలామంది రైతులకు బోనస్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా అంటూ ప్రగల్భాలు పలికి నేడు కౌలు రైతులను మరిచిపోయారని చెప్పారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే మరో పథకాన్ని అమలు చేస్తామని ప్రభుత్వం అనడం సిగ్గుచేటు అన్నారు

## విఠలాపూర్ లో విఠలేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



**చిన్నకోడూర్ ,జనవరి 29(ప్రజా జ్యోతి):**

మండల పరిధి విఠలాపూరం గ్రామంలోని అమావాస్య పురస్కరించు కొని విఠలాపూర్ గ్రామంలోని విఠలేశ్వర స్వామికి. పువ్వులు. పండ్లు ఫలహారాలు. నైవేద్యాలతోని గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలోని మాజీ సర్పంచ్ నవీన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ జాతరను విజయవంతం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ జనవరి 29(ప్రజా జ్యోతి )**

సూరారం కట్ట మైసమ్మ దేవాలయం వద్ద అత్యంత వైభవోపేతంగా ఫిబ్రవరి 8వ తేదీ నుంచి ఐదు రోజులపాటు నిర్వహించనున్న "శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల జాతర" ను విజయవంతం చేసేందుకు చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆలయ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కెపి. వివేకానంద మాట్లాడుతూ... కట్ట మైసమ్మ అమ్మవారి జాతరకు ప్రతి యేట లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారు. నీటి సదుపాయం, ట్రాఫిక్, ఎలక్ట్రిసిటీ, తాత్కాలిక మరుగు దొడ్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు, సీసీ కెమెరాలతో నిఘా వ్యవస్థ ఏర్పాటు, ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంపు వంటి ఏర్పాట్లను అన్ని విభాగాల అధికారులు ఆలయ కమిటీ సభ్యులతో సమన్వయం చేసుకుంటూ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అదేవిధంగా జాతరలో పోకిరిల బెడద లేకుండా షీ టీమ్స్ ను ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం బోనాల జాతర వాల్ పోస్టర్ ను, కరపత్రికను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, జిహెచ్ఎంసి ఉప కమిషనర్ మల్లారెడ్డి, సీఐ భరత్ కుమార్, ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్, వాటర్ వర్క్స్ జీఎం అశోక్, ఈఈ క్రిష్టప్ప, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ మన్నె బాలేష్, సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, ప్రసాద్, మల్లేష్, దారం సాయి, కృష్ణారెడ్డి, ఈ. సురేష్, ఇంద్రసేన, సాయి గౌడ్, మహేష్ కుమార్, శివరాజ్, వెంకటేష్, లక్ష్మారెడ్డి, గోపాల్ మరియు డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంబరాలు ఆత్మీయ భరోసా ఖాతాలో జమ

- రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం
- ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు
- బర్దిపూర్ మహిళలు, గ్రామస్తులు

**జహీరాబాద్, జనవరి 29( ప్రజా జ్యోతి న్యూస్ )**



ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ ఉపాధి హామీ కూలీలు సంబరాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల అమలులో భాగంగా ఝరా సంగం మండలంలోని బర్దిపూర్ గ్రామాన్ని ఎంపిక చేసిన విషయం తెలిసిందే. మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వ హించారు. గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలకు ఆత్మీయ భరోసా క్రింద 77 మంది ఎంపిక కాగా వారి ఖాతాలలో రూ. 6 వేల చొప్పున నగదు ప్రభుత్వం జమ చేయడంతో బుధవారం బర్దిపూర్ ప్రధాన రహదారిపై సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ధన్యవాదా లు సీఎం" అంటూ చిత్రపటానికి పాలాభి షేకం నిర్వ హించారు. అనంతరం బర్దిపూర్ గ్రామంలో మహిళలు సంబరాలు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి 592 మంది రైతులకు రైతు భరోసా క్రింద రు.67 లక్షలు జమ చేయడం జరిగిందన్నారు. గ్రామం లోని 303 ఇందిరమ్మ గృహాలు, దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్ కార్డులు మంజూ రయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ గృహాలకు సంబంధించిన మంజూరు పత్రాలను అధికారులు సిద్ధం చేశారని పేర్కొన్నారు. బర్దిపూర్ గ్రామాన్ని ఎంపిక చేయడంపై రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, ఝరాసంగం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత రావు పాటిల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## తెలంగాణలో దరఖాస్తుల తో కాలయాపనా చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం

- అరకొర రుణమాఫీతో రైతులకు పెరిగిన రుణబాధలు
- రైతు భరోసా పథకం అమలు చేయడం మండలానికి ఒకే గ్రామమ
- ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీర నగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామి

**రాయపోల్ జనవరి 29 ప్రజా జ్యోతి**

తెలంగాణలో దరఖాస్తులతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుంది తప్ప పథకాలు అమలు చేయడంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు అని ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరనగర్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి స్వామిఅన్నారు బుధవారం రాయపోల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పరి స్వామి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పరిపాలన పడకేసిందని, అప్లికేషన్స్ స్వీకరిస్తూ కాలం గడుపుతుంది అని అన్నారు. 6 గ్యారంటీలు, ఆటే పోయినవి, రైతులకు సంపూర్ణ రుణమాఫీ జడేలేదు అని. రైతు ఏడ్చిన రాజ్యంఎద్దు ఏడ్చిన వ్యవసాయం మంచిది కాదంటారు. కేసీఆర్ రైతు సంక్షేమమే లక్ష్యంగా పదేండ్లు రాష్ట్రాన్ని పాలించారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా వ్యవసాయాన్ని రైతులకు పండుగ చేశారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో అంతా తలకిందులైంది. సగటున రోజుకో రైతు తనువు చాలిస్తున్నాడు. రుణమాఫీ అరకొరగా కావడంతోపాటు ప్రభుత్వం నుంచి పెట్టుబడి సాయమూ అందడం లేదు. సాగునీటి ఇక్కట్లూ తోడవడంతో దిగుబడి పడిపోయింది. అప్పుల పాలై రైతులు బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. అని ఇకనైనా ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రంలో ప్రజలు లబ్ధి పొందారున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీల ను మర్చిపోయి అరుస్తున్నారు. ప్రజాపాలన గ్రామ సభలో అర్హులకు ఇవ్వాల్సింది పోయి అనార్హులకు పథకాలు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇవ్వడంలో అర్హులకు ఇవ్వాల్సింది పోయి అనర్హుల పేర్లు గ్రామ సభలో చదవడం కాంగ్రెస్ ప్రభుత్వం నచ్చిందన్నారు అసలైన అర్హులకు పథకాలు అందించి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతు భరోసా ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్ ఇంద్రమ్మ ఇండ్లు మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యమన్నారు కేసీఆర్ ప్రభుత్వంలో రైతుబంధు రాష్ట్రంలో ఉన్న రైతులందరికీ ఒకేరోజు రైతుల ఖాతాలో వేయడం జరిగిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటివరకు అందించని రైతు భరోసా ఇప్పుడు ఒక గ్రామానికి అందించడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.



# పేదల ఇండ్లు కూల్చాటమేనా ప్రజాపాలన

- మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్

**కుత్బుల్లాపూర్ జనవరి 29(ప్రజా జ్యోతి )**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని రాజీవ్ గృహకల్పలో గత 20 సంవత్సరాల నుండి నివసిస్తున్న పేదల ఇళ్లకు ఇరిగేషన్ అధికారులు స్థానిక ప్రజలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మార్కింగ్ ఇవ్వడం వల్ల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న వెంటనే నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ అక్కడికి వెళ్లి స్థానిక ప్రజలతో కలిసి అక్కడ ఇచ్చిన మార్కింగ్లను పర్యవేక్షించి ఎమ్మెల్యే కేపీ వివేకానంద సమాచారాన్ని తెలియపరిచారు. అలాగే అక్కడ నివసిస్తున్న ప్రజలకు మీకు అండగా మేముంటాం మీకు ఎటువంటి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉంది మీరు ఎటువంటి భయభ్రాంతులకు గురి కావొద్దు మీకు ఎల్లవేళలా మేము అందుబాటులో ఉంటాం అని వారికి భరోసా ఇచ్చారు.



## మున్సిపల్ అవుట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు రెండు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి ఏఐటీయూసీ



**కుత్బుల్లాపూర్ జనవరి 29(ప్రజా జ్యోతి )**

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మున్సిపల్ స్టేట్ కార్యదర్శి యేసు రత్నం మరియు డి రాములు మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలిసి తెలంగాణ రాష్ట్రంలో 40 మున్సిపాలిటీలకు రెండు నెలల వేతనాలు కార్మికులకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసినారు ఆ తర్వాత ఫైనాన్స్ అకౌంట్ సెక్రటరీకి వినతి పత్రం అందజేయడం జరిగినది. అదేవిధంగా అదిలాబాద్ మున్సిపాలిటీలోని కమిషనర్ ఇచ్చినటు వంటి చెక్కు నెంబర్ తీసుకొని దీన్ని పరిశీలించి అన్ని మునిసి పాలిటీలకు నిధులు మంజూరు చేసి వేతనాలు రావడానికి ఫైనాన్స్ సెక్రెటరీ తోని చర్చించి త్వరలో వేతనాలు వచ్చే విధంగా నా వంతు కృషి చేస్తానని తెలిపినారు.

## శంకర్ పల్లి పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన రెండు ఫంక్షన్ హాల్ మీద కేసు నమోదు

**శంకర్ పల్లి జనవరి 29(ప్రజా జ్యోతి)**

శబ్ద కాలుష్యం వల్ల కలిగే అనర్థాలను గతంలోనే అన్నీ ఫంక్షన్ హాల్ యాజమానులని పిలిచి చట్టం గురించి అవగాహన కలిపించి తర్వాత అందరికీ నోటీసులు అందించడం జరిగిందని శంకర్పల్లి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అన్నాడు. అయినప్పటికీ ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి 10 దాటిన తర్వాత కూడా DJ ద్వారా లేదా సౌండ్ బాక్సుల ద్వారా పెద్ద పెద్ద శబ్దాలు చేసి ప్రజా జీవనానికి మరియు ఆరోగ్యానికి ఆటంకం కలిగేలా అర్ధరాత్రి వరకు సౌండ్ పెట్టినందుకు మండలంలోని మోయిన్ ఫంక్షన్ హాల్ మరియు మణి గార్డెన్ ఫంక్షన్ హాల్ యాజమాన్యం పైన మరియు సదరు సౌండ్ యాజమానుల పైన కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు. ఇకపైన ఎలాంటి పెద్ద శబ్దాలు అనుమతులు లేకుండా లేదా అనుమతి ఉన్న రాత్రి 10 తరువాత సామాన్య ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగిస్తే సదరు ఫంక్షన్ హాల్ యజమాని పైన మరియు సౌండ్ బాక్స్ యజమాని పైన కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్థానిక సిఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## కోటిలింగాల ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు

- శివమాలలో ఉన్న శివ స్వాములు ఆలయ అధ్యక్షులు సుదీర్ పటేల్

**జహీరాబాద్, జనవరి 29( ప్రజా జ్యోతి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల కేంద్రంలోని శ్రీ కోటిలింగాల స్వామి సంగమేశ్వరుని దేవస్థానం రాయికోడు మండల పరిధి ధర్మపూర్ గ్రామంలోని మౌని అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. దేవాలయనికి భక్తులు గ్రామస్తులే కాకుండా తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక నుండి అధిక సంఖ్యలో వచ్చి శివలింగాన్ని దర్శించుకున్నారు. వచ్చే అమావాస్య శివరాత్రి సందర్భంగా శివ మాలలో ఉన్న శివ స్వాములు వచ్చి ఆలయంలో భక్తి పాటలతో మారు మోగించారు. అనంతరము భక్తులకు అన్న సమర్పణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమములో దేవాలయ పూజారులు దేవాలయ అధ్యక్షులు సుధీర్ పటేల్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి బీరప్ప స్వామి జాతర ప్రారంభం.



**టేక్మాల్(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

గొల్ల కుర్మల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్పస్వామి దేవాలయం జాతర మహోత్సవాలకు ముస్తాబయింది. ఒగ్గుబీర్లవారితో అనేక రకాల విన్యాసాలతో నిర్వహించే ఉత్సవం వారం రోజుల పాటూ కొనసాగనుంది. జాతరకు సంబందించి అన్ని రకాల వసతులతో పాటూ ఏర్పాట్లను నిర్వహకులు పూర్తి చేశారు. దేవాలయాన్ని రకరకాల రంగులతో, విద్యుత్ కాంతులతో ఎంతో ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. ఈనెల 30 నుంచి వచ్చే నెల 07వ తేది వరకు ఉత్సవాలలు కొనసాగనున్నాయి. ఈనెల 30న మంద పోచమ్మకు. 31 న మైలబోనం తీయుట, ఫిబ్రవరి 01న గంగకు వెళ్లుట, 02న బీరప్పస్వామికి బోనాల ఊరేగింపు, 03న బీరప్ప స్వామి కామరాతి కల్యాణం, 04న నాగవెల్లి వేళాలతో కథ చెప్పుట, 05న పాలు పొంగిచుట, సల్లలు చేయుట, 06న బొఋగొండకు బోనాల ఊరేగింపు. మధ్యాహ్నం గ్రామంలో గ్యారడి విద్య. రాత్రి కథ చెప్పుట, 07న కడపలు కడుగుట బీర్లవారు వెళ్లిపోవుట వంటి కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. జాతర ఉత్సవాలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ, జహీరాబాద్ ఎంపీ సురేషెషెట్కార్లు రానున్నట్లు నిర్వహకులు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## ఆదివాసీ సాధికారతతో వికసిత భారత్

**– ఎన్ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ నరేందర్ కుమార్**



**29జనవరి, 2025 హైదరాబాద్**

హైదరాబాద్‌లో 16వ ఆదివాసీ సమ్మేళనం ప్రారంభం మూలాలను విస్మరించకుండా ఆదివాసీ యువత జాతి సంస్కృతీ సంప్రదాయాల ను కాపాడుకోవాలని, తద్వారా వికసిత భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎన్ఐఆర్డీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ నరేందర్ కుమార్ అన్నారు. హైదరాబాద్‌లోని సీటీఐ ఆడిటోరియంలో నెహ్రూ యువ కేంద్రం, కేంద్ర హోంశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న 16వ ఆదివాసీ సమ్మేళనాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఏడురోజుల పాటు కొనసాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ ఆదివాసీల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సుసాధ్య మన్నారు. గౌరవ అతిథిగా హాజరైన రవాణా శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ రమేశ్ మాట్లాడుతూ అందరూ రహదారి భద్రత నిబంధనలు పాటించాలని కోరారు. మరో గౌరవ అతిథి, ఐసీఎం డైరెక్టర్ ఆర్. గణేశన్ తమ సంస్థ ఔన్నత్యాన్ని వివరించారు. వారం పాటు ఆదివాసీ, గిరిజన సంస్కృతిని చాటేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమానికి యువజన సంక్షేమ అధికారి కుష్బూ గుప్త సమన్వయకర్తగా వ్యవహరించారు. ఛత్తీస్ గఢ్, జారండ్, మహారాష్ట్రల నుంచి 220 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్ర ఏపీఏ యాదగిరి, ఎక్స్ వలంటీర్ వి. మధు కల్యాణ్, ఇందిరా గాంధీ జాతీయ అవార్డు గ్రహీత ఉప్పు ఆదిత్య, ఇతర వలంటీర్లు ఎం. శివ, అజిత్ తుత్తూరు, పవన్, పార్థివ్, ఎం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం



**తాండూర్ జనవరి 29 ప్రజా జ్యోతి:-**

తాండూరు పట్టణంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడం కోసం పట్టణ పోలీసులు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పట్టణ సిఐ సంతోష్ కుమార్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, (ఐపీఎస్), తాండూర్ డీస్పీ బాలకృష్ణ రెడ్డిల ఆదేశాల మేరకు తాండూర్ పట్టణంలోని పలు జూనియర్ కళాశాలలు, పాఠశాల వద్ద పట్టణ ఎస్సై రమేష్ నేతృత్వంలో ప్రత్యేక నిఘా పెట్టామని పట్టణ సీఐ సంతోష్ కుమార్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు వయసు కలిగిన బాలురు ( మైనర్ డ్రైవింగ్)వాహనాలు నడపడంతో రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని దానిని నివారించడం కోసం ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. 18 ఏళ్ల లోపు వయసు కలిగిన విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి 23 మందితో పాటు వాహన యజమాని పైన వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి ఈ చలాన్ విధించడం జరిగిందన్నారు. అదేవిధంగా మరికొందరిపై కేసు నమోదు చేసి తాండూర్ మున్సిఫ్ కోర్టు మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా మరో 17 మంది వాహనదారులు హెల్మెట్, వాహన పత్రాలు లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపినట్లు గుర్తించడంతో ఈ చలాన్ విధించి హెచ్చరించామన్నారు. మరో మారు పట్టుపడితే వాహనాలను సీజ్ చేయడంతో పాటు వాహనాల చట్టం ప్రకారం కేసు నమోదు చేసి తగు చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఈనెల చివరి వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. ఇట్టి కార్యక్రమములు పట్టణ పోలీసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ ట్రాఫిక్ నిబంధనల పైన అందరికి అవగాహన ఉండాలి

- రోడ్డుభద్రత పై బోయినపల్లిలోని ఎయిర్ ఫోర్స్ పాటశాల విద్యార్థులకు సిబ్బందికి అవగాహన
- రోడ్డు ప్రమాదాల నివారణ జాగ్రత్తల కు సంబంధించిన చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులను అందజేస్తున్న ట్రాఫిక్ పోలీస్ అధికారులు .. ఎయిర్ ఫోర్స్ అధికారులు 2901
- రోడ్డు ప్రమాదాల నివారణ అవగాహన్ సదస్సును ప్రారంభిస్తున్న ఎయిర్ ఫోర్స్ అధికారులు .. 2902



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ 29.(ప్రజాజ్యోతి )**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత పార్టీ ఒకరిది అని ప్రమాదాల నివారణ ట్రాఫిక్ నిబంధనల అందరూ అవగాహన కలిగి ఉండాలని సికింద్రాబాద్ నార్త్ జోన్ ఏసిపి జి. శంకర్ రాజు అన్నారు జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా హైదరాబాద్ కమీషనర్. సి.వి. ఆనంద్ , ట్రాఫిక్ అడిషనల్ సి.పి . విశ్వ ప్రసాద్ , శ్రీ. రాహుల్ హెగ్డే, డి.సి.పి ల ఆదేశాల మేరకు బుధవారం సికింద్రా బాద్ నార్త్ జోన్ ఏసిపి జి. శంకర్ రాజు ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ అనే అంశంపై బోయినపల్లి లోని ఎయిర్ ఫోర్స్ సిబ్బంది కి, ఎయిర్ ఫోర్స్ పాటశాల విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతిఒక్కరి బాధ్యత. అందుకు రహదారుల పై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని అన్నారు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం, ప్రతి ఒక్కరు తప్పని సరిగ లైసెన్స్ తీసుకోవాలి అని చెప్పారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే జరిమానాతో పాటు మూడు నెలల జైలు శిక్షను కూడా విధిస్తారుఅని ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు అదే విదంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. మోటార్ వెహికల్ చట్ట ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 119/177 మరియు 184 ప్రకారం శిక్ష తప్పదన్నారు లేదా ఆరు నెలల వరకు జైలు శిక్ష లేదా రూ. 1,000 జరిమానా లేదా రెండూ విధిస్తారు, అని హెచ్చరించారు, వాహనాలు నిర్లక్ష్యముగ నడపటం, రోడ్డు మీద ఆదమరచి డ్రైవింగ్ చేస్తే ప్రాణాలకు ఎప్పుడు ప్రమాదకరం అన్నారు. ఎయిర్ ఫోర్స్ స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రత, ప్రమాదాలు మరియు నివారణ అనే అంశం పై చిత్రలేఖనం పోటీలు నిర్వహించి మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉత్తమ బహుమతులను ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్య క్రమములో సుమారు 120 మంది ఎయిర్ ఫోర్స్ సిబ్బంది, ఎయిర్ కమాండర్ రుసుఖేష్, సి. ఈ.ఓ. ప్రేమ్ కుమార్ , బోయినపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్. రవికుమార్, బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్, కృష్ణ , హీరో మోటోకార్ప్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ సాదిక్ సాగర్ తదితరులు పాల్గున్నారు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు లో రోడ్డు ప్రమాదం

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 29( ప్రజా జ్యోతి)**



అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కర్ణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుంతపల్లి లోని అవంతి కళాశాలకు చెందిన బస్సు(TG07U3525) రోజు మాదిరిగా ఉదయం 9:10 గంటల సమయం లో కళాశాల సిబ్బంది విద్యార్థులతో కలిసి వస్తుండగా మజీద్ పూర్ మయూరి వే బ్రిడ్జ్ దగ్గర యూటర్న్ తీసు కుంటుండగా డీసీఎం డ్రైవర్(TS05UA1616) వేగంగా నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ కళాశాల బస్సును కుడి ముందు టైరు కు బలంగా ఢీకొట్టాడు. దీంతో కళాశాల బస్సు డ్రైవర్ పదిరే జంగారెడ్డి, లెక్చరర్ పంతంగి హైమావతి తలకు గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ కుడివైపు సీటు వెనుక వైపు సీట్లు గాజు గ్రిల్స్ దెబ్బతిన్నాయి. గుర్రాల చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ అంజిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు.

# జాతీయ మత్స్య ఉత్తమ రైతు పురస్కారం అందుకున్న రైతును సన్మానించిన ఎమ్మెల్యే

**- నా నియోజకవర్గానికి జాతీయ మత్స్య ఉత్తమ రైతు అవార్డు దక్కడం గర్వంగా ఉంది: ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి): నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం ఆరెపల్లి గ్రామంలో ఒక నిరుపేద ముదిరాజ్ కులంలో ఏటి ఈశ్వరమ్మ, ఎల్లన్న దంపతులకు మొదటి సంతానమైన ఏటి ఆనంద్ కుమార్ అనే వ్యక్తి తనతోపాటు కొంతమందికి ఉపాధి కల్పించాలనే సంకల్పంతో కులవృత్తిని ఎంచుకొని చేప పిల్లల పంపిణీలో ఎంతో అభివృద్ధి సాధించిన ఏటి ఆనంద్ కుమార్ ముదిరాజును తెలంగాణ రాష్ట్రంలోని 48లక్షల 82వేల ముదిరాజ్ సోదరుల తరపున 2025 సంవత్సరం జాతీయ మత్స్య ఉత్తమ రైతుగా ఎంచుకొని 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎన్ఎఫ్ డి బి జాతీయ మత్స్యసంపద యోజన వారు ఢిల్లీలో రాష్ట్రపతి భవన్ లో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చీఫ్ సెక్రటరీ నీతా ప్రసాద్ ఏటి ఆనంద్ కుమార్ ముదిరాజ్ కు జాతీయ మత్స్య ఉత్తమ రైతు అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ముదిరాజ్, మత్స్యకారులు జాతీయ మత్స్య ఉత్తమ రైతు అవార్డు పొందిన ఏటి ఆనంద్ కుమార్ ముదిరాజును శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించి ఆయనను అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలోనే మన ప్రాంతానికి చెందిన వ్యక్తి మన కులవృత్తిలో ఉన్నత స్థాయికి ఎదిగి తనతో పాటు పదిమందికి ఉపాధి కల్పిస్తూ నేడు రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ మత్స్య ఉత్తమ రైతు




అవార్డు అందుకోవడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పదేళ్ల పాలనలో ఇలాంటి గుర్తింపు లేని ముదిరాజ్ కులస్తులను గుర్తించి నేడు మత్స్యకారులకు అభివృద్ధికి అన్నివేళలా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జాతీయ మత్స్య ఉత్తమ రైతు అవార్డు పొందిన ఏటి ఆనంద్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ నాకు సహకరించి నాకు అన్ని విధాలుగా అండగా నిలిచి నేడు ఈ గుర్తింపు కారకులైన రాష్ట్ర మత్స్య శాఖ అధికారులకు, ముదిరాజులకు మరియు అనుబంధ కులాలైన కోలి..బెస్త..గుండ్లకమ్మ.. గంగపుత్రలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు తిరుపతి నరసింహులు, ఆనంద్, ఉజ్జిలి బసవరాజ్, ఆర్ నాగన్న, గద్వాల శ్రీను, మోహన్, రామచంద్రయ్య, సురేందర్, శ్రీను తదితరమ శాఖలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఐక్యతతో పోరాడి హక్కులను సాధించుకోవాలి

**- బిఎస్ఆర్కేఎస్ జిల్లా అధ్యక్షులు నర్ర భిక్షపతి**

జగదేవపూర్: జనవరి 29 (ప్రజాజ్యోతి)

కార్మికులు ఐక్యతతో పోరాడి హక్కులను సాధించుకోవాలని బిఎస్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షుడు నర్ర భిక్షపతి అన్నారు. బుధవారం జగదేవపూర్ లో మహాధర్నాకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రమ శక్తి అవార్డు గ్రహీత కామల్ల ఐలన్న పిలుపుమేరకు.వలో హైదరాబాదు లో వచ్చేనెల 03న అంజయ్య భవనం ముట్టడి ఉంటుందని పది రంగాల కార్మికులు హెల్పర్లు బోర్డును ప్రవేట్ రంగాలకు అప్ప జెప్పడం కార్మికులు నష్టపోతున్నారని తెలిపారు. ప్రయివేట్ రంగాలకు వ్యతిరేకిస్తూ వచ్చే నెల 3న మహాధర్నాను చేపడుతున్నామని, కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎల్లేష్, కిషోర్, నర్సింలు, కృష్ణ, లింగాల కనకయ్య, గ్రామ మేస్త్రి సంఘం అధ్యక్షులు ఇప్ప కనకయ్య, ఉప అధ్యక్షులు బాల్ నర్సయ్య, సలహా దారులు ఎర్ర గలయ్య, గడ్డం ఉప్పలయ్య, కనకయ్య, మల్లేశం,రాములు,ఎత్తుల రాములు, కనకయ్య, రమేష్, దాచారం కనకయ్య, తిరుపతి, జహంగీర్,నర్సింలు మండల భావన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.





# లక్ష డప్పుల,వెయ్యి గొంతులక కార్యక్రమన్ని విజయవంతం చేద్దాం రండి..

**- మండల అంబేద్కర్ సంఘల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్...**

చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 29 : వికారాబాద్ జిల్లా చౌదాపూర్ మండల్ అంబేద్కర్ సంఘాల ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ ను అమలు చేయాలని మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమంలో ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని ఫిబ్రవరి 7న హైదరాబాద్ తరలి రావాలని చౌదాపూర్ మండల అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్ పిలుపునిచ్చారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అంటరానితనంతో బాధపడుతున్న కులాలను షెడ్యూల్ కులాలుగా రాజ్యాంగం లో పొందుపరిచి షెడ్యూల్ కులాలలో ఉన్న 59 కులాలు అభివృద్ధి చెందాలని విద్యా, ఉపాధి, రాజకీయ రంగాలలో రిజర్వేషన్లను కల్పించడం జరిగింది.అలాంటి రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని ఒక కులానికి పరిమితమవుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు షెడ్యూల్ కులాలలోని అన్ని కులాలకు జనాభా ప్రాతిపదికన అందాలనే సామాజిక న్యాయం కొరకు ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 సంవత్సరాలుగా మందకృష్ణ మాదిగ నిరంతర పోరాటం చేయడం జరిగింది.నిరంతర పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అనేది సామాజిక న్యాయం అని చెప్పి సుప్రీంకోర్టు రాష్ట్రాలు వర్గీకరణను



అమలు చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం జరిగింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకృష్ణ మాదిగ ఫిబ్రవరి 7న లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా ప్రదర్శన కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా ప్రతి ఒక్క మాదిగ బిడ్డ చంకన డప్పు వేసుకొని హైదరాబాదు తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోస్గి కుమార్ కోరడం జరిగింది.

# నూతన ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 29: అలంపూర్ నియోజకవర్గం ఎర్రవలి మండల కేంద్రంలో బుధవారం రోజున నూతన ఎంపీడీవోకార్యాలయాన్ని ప్రారంభించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అనంతరం ఎంపీడీవో షాహిద్ ఖాన్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్,ఇతర అధికారులు,సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ జయప్రసాద్ కు ఘన సన్మానం

**-మెరుగైన వైద్య సేవలకు గుర్తింపు గానే అవార్డు**

**-కార్పెంటర్ సంగమ అధ్యక్షుడు సంగమేశ్వర్**

తాండూరు జనవరి 29 ప్రజా జ్యోతి: తాండూర్ పట్టణానికి చెందిన ప్రముఃఖ వైద్యుడు ఎం. జయ ప్రసాద్ ను తాండూర్ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు సంగమేశ్వర ఆధ్వర్యంలో బుధవారం రోజు శాలువ, పూల మాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ తాండూర్ పట్టణంలోని ఎంతో మంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ వైద్యుడు జయప్రసాద్‌కు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ద్వారా మెదక్ జిల్లాలో ఉత్తమ డాక్టర్ అవార్డును అందు కోవడం సంతోషకరమని అన్నారు. తాండూరు ప్రాంతంలో ఒక మంచి వైద్యుడిగా గుర్తింపు పొందిన డాక్టర్ జయప్రసాద్ అందరికీ ఆప్త మిత్రుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూర్ కార్పెంటర్ అసోసియేషన్ అధ్యక్షుడు వడ్ల సంగమేశ్వర్, సంఘం సభ్యులు సత్యా నారాయణచారి, రాములు చారి, బ్రమ్మయ్య చారి, ఆంజనేయులు, నారాయణచారి, భీమేష్ చారిలు ఉన్నారు.



# మండల కేంద్రంలో గోకర్ణేశ్వర ఆలయంలో అమావాస్య

**- సందర్భంగా ఉమామహేశ్వర పూజ అన్నదాన కార్యక్రమం**



ప్రజా జ్యోతి/ రేగోడ్: అమావాస్య సందర్భంగా మండల కేంద్రమైన రేగోడ్‌లో అమావాస్య సందర్భంగా గోకర్ణేశ్వర ఆలయంలో ఉమామహేశ్వర వ్రతం గురు స్వామి శంకర్ దంపతులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పూజారి మహేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ధార్మిక చింతనతో, దైవానుగ్రహ పాత్రులు, కావాలని వారు తెలిపారు. ప్రతి అమావాస్య రోజున వ్రతం నిర్వహించడం జరుగు తుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో భజన భక్త బృందం, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఎల్కూర్ పెద్దమ్మ దేవరకు బాస్ హనుమంతుకు ఆహ్వానం

**గద్వాల(ప్రజా జ్యోతి) జనవరి 29:**

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో ఫిబ్రవరి 4వ తేదీన జరిగే పెద్దమ్మ దేవరకు గద్వాల బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బాసు హనుమంతు నాయుడు ని తన స్వగృహం నందు ఎల్కూర్ పెద్దలు గ్రామస్తులు మర్యాద పూర్వకంగా కలిసి పెద్దమ్మ దేవరకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు డి.శేఖర్ నాయుడు, రాములు, నాగరాజు, మునిన్నా, గంగన్న, హైదర్ బాషా, తిమ్మప్ప, నాగరాజు, ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు పార్టీ, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయితో ఎన్నో అనర్థాలు

**-విద్యార్థి దశనుండే అవగాహన కలిగి ఉండాలి**

**-ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్**





**తాండూర్ జనవరి 29 ప్రజా జ్యోతి:**

డ్రగ్స్ గంజాయి, వంటి మత్తు పదార్థాలతో జాగ్రత్తగా ఉండాలని తాండూరు ఎక్సైజ్‌శాఖ సిఐ బాలగంగాధర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం రోజు తాండూర్ పట్టణంలోని వేదిక్ విశిష్ట పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ నాగభూషణం, కరస్పాం డెంట్ సుహాస్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎక్సైజ్ శాఖ సూపరిండెంట్ విజయ భాస్కర్ గౌడ్ ఆదేశానుసారం తాండూర్ ఎస్ హెచ్ఓ నేతృత్వంలో పట్టణంలోని వేదిక్ వశిష్ట పాఠశాల నందు పాఠశాల విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు వాడితే కలిగే అనర్థాలు, వ్యక్తి యొక్క ఆరోగ్యం పై పడే దుష్ప్రభావాల పై అవగాహన కల్పించామన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు కానీ ఇదివరకే డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన వ్యక్తుల నుండి ఏ ఇతర రూపంలో కూడా తీసుకునేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. బాల్య దశలో ఉన్న మీరు యవ్వనా దశలోకి అడుగు పెట్టకుండానే ఎన్నో అనర్థాలకు లోనవుతున్నారని హెచ్చరించారు. తల్లిదండ్రుల సూచనలు లేకుండా ఎలాంటి పదార్థాలను కూడా తీసుకోవద్దని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్ సిబ్బంది కృష్ణ ,రాజేందర్, భీమయ్య, రమేష్, మహేష్, కిషోర్ ,సతీష్, వేదిక్ వశిష్ట హై స్కూల్ కరస్పాండెంట్ సుభాష్, ప్రిన్సిపల్ నాగభూషణం, వైస్ ప్రిన్సిపాల్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## కరీంనగర్ బిజెపి ఎంపి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి... టిపివైఎఫ్ డిమాండ్

**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :**



ప్రజా యుద్ధనౌక గద్దర్ పై కరీంనగర్ బిజెపి ఎంపి బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ (టిపివైఎఫ్) తీవ్రంగా ఖండించారు. వెంటనే బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ బుధవారం బాలానగర్‌లో టిపివైఎస్ అధ్యక్షులు నగేష్, సతీష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టిపివైఎస్ రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల హృదయాలను గెలుచుకున్న మహోన్నతమైన వ్యక్తి గద్దర్ అని అలాంటి వ్యక్తుల గురించి మాట్లాడేప్పుడు ఆలోచించి మాట్లాడాలని బండి కి సూచించారు. మీ బిజెపి సిద్ధాంతం బడాపెట్టుబడి దోపిడిదారులను, మతోన్మాదాన్ని ప్రోత్సహించే సిద్ధాంతం అన్నారు. కానీ గద్దర్ సిద్ధాంతం శ్రామికవర్గం పేద ప్రజల తరపున అండగా ఉండి యుద్ధం చేస్తు హెచ్చు తగ్గులు లేని సమసమాజాన్ని కాంక్షించేది గద్దర్ సిద్ధాంతం అన్నారు. అలాంటి సిద్ధాంతం గురించి మతోన్మాదులకు అర్థం కాదు అని అన్నారు. బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టి పి వై ఎస్ ముఖ్య సలహా దారులు జగన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నర్సింగ్ రావు (చిట్టి), రాష్ట్ర సహాయ కార్యదర్శి అఖిల్, బాలానగర్ డివిజన్ కార్యదర్శి సుంకోళ్ళు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్‌పల్లి జంట సర్కిళ్ల డిసిలపై జర్నలిస్టుల ఆగ్రహం

**- జర్నలిస్టుల బూచితో వసూళ్ళకు పాల్పడుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**- బద్నాం చేస్తే ధర్న చేస్తాం హెచ్చరించిన కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్**

**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :**



విలేకరులను బూచిగా చూపిస్తు ఇళ్ళ నిర్మాణదారులను టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ప్రెస్‌క్లబ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు కూకట్‌పల్లి, మూసాపేట జంట సర్కిల్ డిప్యూటీ కమిషనర్‌లను కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ జర్నలిస్టులు మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది వ్యవహార శైలితో సమాజంలో జర్నలిస్టుల విలువలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విలేకరులకు డబ్బులు ఇవ్వాలంటూ నిర్మాణదారుల వద్ద నుంచి పెద్ద మొత్తంలో వసూళ్ళకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో రాతలు రాయించి వాటిని విలేకరులు రాస్తున్నా రంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టౌన్‌ప్లానింగ్ సిబ్బంది, అధికారులే వారి అవసరాల కోసం సోషల్ మీడియాలో ఉన్నవారిని విలేకరులుగా ప్రచారం చేస్తున్నారని డిసిల దృష్టికి తీసుకువచ్చారు. భవనాల వద్ద డబ్బులు ముడితే ఒక విధంగా ముట్టకపోతే మరోలా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. విలేకరులకు డబ్బులు పంచుతున్నామని చెప్పుకుతిరుగుతున్న టౌన్‌ప్లానింగ్ అధికారిపై తగిన చర్యలు తీసుకోవాలని మూసాపేట డిసి గంగాధర్‌ను డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారం చేస్తున్నవారిపై తగిన చర్యలు తీసుకోకపోతే సర్కిల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కూకట్‌పల్లి సర్కిల్ టౌన్‌ప్లానింగ్‌లో ఉన్న అవినీతి సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉపకమిషనర్ వంశీకృష్ణకు సూచించారు. ఈ సందర్భంగా డిసిలు వంశీకృష్ణ, గంగాధర్‌లు మాట్లాడుతూ ఆయా విషయాలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు యూనియన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు, రాష్ట్ర నాయకులు ఆర్ కె దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎంఏ కరీం, జర్నలిస్టు సంఘం నాయకులు మాణిక్యరెడ్డి, గంగరాజు, సదా మహేశ్, శ్రీనివాస్‌యాదవ్, చంద్ర, భాస్కర్ చారి, పవన్, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ చెరువులో డ్రోన్ సహాయంతో దోమల మందు పిచికారి చేయించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :**



శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మచెరువు పరిసర ప్రాంతాల ప్రజలు దోమల బెడద సమస్య ఎక్కువగా ఉందని స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఎంటమాలజీ సిబ్బందితో కలిసి దోమల నివారణ కొరకు ఎల్లమ్మ చెరువులో తిమేపాస్ కెమికల్ (దోమల మందు) ను డ్రోన్ యంత్రం సహాయంతో పిచ్చకారి చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దోమల నివారణకు తిమేపాస్ కెమికల్ పిచ్చకారి చేయడం వలన చెరువులో ఉన్నటువంటి దోమ గుడ్లు దోమ పిల్లలను లార్వ దశలోనే అరికట్టవచ్చు అన్నారు. ఎల్లమ్మచెరువు పరిసర ప్రాంతాలలో దోమల సమస్య ఎక్కువగా ఉందని గతంలోనే సంబంధిత అధికారులకు, శేరిలింగంపల్లి శాసనసభ్యులు పిఏసి చైర్మన్ అరేకపూడి గాంధీ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, వారు కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు. ఈ చలి కాలంలో దోమల బెడద ఎక్కువగా ఉన్న మాట వాస్తవమే, ప్రజలు ఇబ్బంది పడుతున్న మాట కూడా వాస్తవమే అందుకని నిరంతరం ప్రజల కోసమే పనిచేస్తున్న అధికారులను వారి సిబ్బందిని నిందించడం సరికాదని అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు అందరూ ప్రజల కోసమే పనిచేస్తారు అని గుర్తుచేశారు. ప్రజల ఇబ్బంది నాకు తెలుసునని, నేను కూడా ఇక్కడే జీవిస్తూ బాధితులలో ఒకడిగా ఉన్నాను కాబట్టి దోమల సమస్య ఎంత తీవ్రంగా ఉందో నాకు కూడా స్వయానుభవం ఉందని తెలిపారు. త్వరలోనే ఎల్లమ్మ చెరువులోని గుర్రపు డెక్కను శుభ్రం చేసి సమస్యను పరిష్కరిస్తామని తెలియచేసారు. కార్యక్రమంలో గుళ్ల శ్రీనివాస్, ఎంట మాలజి సూపర్వైజర్ డి.నరసింహులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం... ప్రజల వెన్నంటే ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**– కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, జనవరి 29 (ప్రజా జ్యోతి) :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని వారి సమస్యలను ఆలకించి వాటి పరిష్కారానికి వెంటనే తగు చర్యలు తీసుకుంటుందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం గతంలో చాలామంది దరఖాస్తు చేసుకున్నారు అయితే ఈ దరఖాస్తులను కొంతమంది అధికారులు సిబ్బంది ఇంకా పూర్తిస్థాయిలో కంప్యూటరైజేషన్ చేయలేదు. దీంతో ఇళ్ల దరఖాస్తుదారుల్లో ఆందోళన నెలకొంది. దీంతోపాటు నియోజకవర్గంలో మరి కొంతమంది నూతనంగా ఇళ్ళ కోసం దరఖాస్తు చేయాలనుకుంటున్న సందర్భంలో పరిస్థితిని కాంగ్రెస్ ఇంచార్జ్ రమేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన మున్సిపల్ అధికారులతో మంగళవారం సమావేశమై చర్చించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన మూసాపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లిఖితపూర్వకంగా ఓ నోట్ విడుదల చేశారు. ఇప్పటివరకు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకొని కంప్యూటర్లో నిక్షిప్తం చేయని వాటిని వెంటనే నిక్షిప్తం చేయాలని కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు కూడా నమోదు చేయాలని సూచించారు. మూసాపేట సర్కిల్ పరిధిలో 114 కెపిహెచ్బి డివిజన్ కు శైలజ, 115 బాలాజీ నగర్ డివిజన్ కు నాగరాజు, 116 అల్లాపూర్ డివిజన్ కు 117 గిరిధర్, 118 మూసాపేట డివిజన్ కు బిక్షపతి, 119 ఫతేనగర్ డివిజన్ కు రియాజ్ ఉద్దీన్ ను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. కనుక దరఖాస్తుదారులందరూ ఆయా వాది కార్యాలయంలో సంబంధిత సిబ్బందిని సంప్రదించాల్సింది గా రమేష్ తెలిపారు.



# నిరుద్యోగ యువతకు ఉచిత 'డేటా ఇంజనీర్' కోర్సు

**– ప్రకటించిన శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ**

**ముషీరాబాద్, జనవరి 29 (ప్రజా జ్యోతి) :**

తెలంగాణ యువతకు విలువైన కెరీర్ అవకాశాలను అందించే ప్రయత్నంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ, శ్రీ సత్యసాయి స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద ఉచిత డేటా ఇంజనీర్ కోర్సును ప్రవేశపెట్టనున్నట్లు సంస్థ ప్రతినిధులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా ఇంజనీరింగ్ రంగంలో విజయవంతం కావడానికి అవసరమైన నైపుణ్యాలతో నిరుద్యోగ గ్రాడ్యుయేట్‌లను సన్నద్ధం చేయడం ఈ చొరవ లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కోర్సుకు అర్హత బీఎస్సీ, ఎంఎస్సీ, బీటెక్, ఎంటెక్ లేదా ఎంసీఏలో డిగ్రీలు కలిగి ఉన్న 2021-24 పాస్-అవుట్ గ్రాడ్యుయేట్లందరికీ అవకాశం ఉంటుందన్నారు. శిక్షణా కార్యక్రమం డేటా ఇంజనీరింగ్‌లో ప్రయో గాత్మక అనుభవాన్ని అందిస్తుందని, పాల్గొనేవారు ఈ రంగంలో సంబంధిత నైపుణ్యాలను పొందేలా చూస్తారని తెలిపారు. ప్రోగ్రామ్‌లో భాగంగా, విజయవంతమైన అభ్యర్థులు కోర్సు పూర్తయిన తర్వాత ప్లేస్‌మెంట్ సహాయం కూడా అందుకుంటారని చెప్పారు. డేటా ఇంజనీరింగ్‌లో కెరీర్‌లోకి ప్రవేశించడంలో వారికి ఇది సహాయ పడుతుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం www.sethu.ai లో నమోదు చేసుకోవచ్చున్నారు. లేదా ఫోన్: 9052372023 నెంబర్ కు కాల్ చేయాలన్నారు.



# ఆర్.టి.సి డ్రైవర్లు క్రమ శిక్షణకు మారుపేరు

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 29( ప్రజా జ్యోతి )**

ఆర్టీసీ డ్రైవర్లు క్రమశిక్షణకు మారుపేరు అని రోడ్లపై నిత్యం రాకపోకలు కొనసాగించే వాహనాలకు ఆర్టీసీ డ్రైవర్లు మార్గదర్శకులుగా ఉండాలని ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏసిపి శ్రీశైలం అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హైదరాబాద్ రీజియన్ ఆధ్వర్యంలో హయత్ నగర్ వన్ డిపోలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి హైదరాబాద్ రీజినల్ మేనేజర్ సుచరితతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డ్రైవర్లు విధి నిర్వహణలో ఉన్నప్పుడు మద్యం సేవించకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించడం అభినందనీయమని, రోడ్డు భద్రత విషయంలోనూ ఇదే సమయస్ఫూర్తి కొనసాగించాలన్నారు. రాష్ డ్రైవింగ్ ఓవర్టేక్ డ్రైవింగ్ సమయంలో సెల్ ఫోన్ మాట్లాడకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా విధులు నిర్వర్తించిన ఉత్తమ డ్రైవర్లకు



సన్మానం చేసి అవార్డులు అందజేశారు. శాంతినికేతన్ గౌతమి స్కూల్ విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాసరచన డ్రాయింగ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సహాయ రీజినల్ మేనేజర్ జగన్, సుచరిత, డి ఎం లు విజయ్, శ్రీనివాస్, వనస్థలిపురం ట్రాఫిక్ ఎస్ఐ బొల్లి శెట్టి శ్రీనివాస్, శ్రీనివాస్, సహాయ మేనేజర్లు విజయ కుమారి, రమాదేవి, సత్తయ్య, శ్రీనివాస్, నరేష్ ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జ్యోతిష బ్రహ్మ పురస్కార అవార్డు గ్రహీతకు సన్మాన

**(ప్రజా జ్యోతి) జనవరి/ 29/2025**

కార్యక్రమం : మండలంలోని కున్సి గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు అయిన శ్రీకాంత చారీ గారికి ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం వారు జ్యోతిష బ్రహ్మ పురస్కార అవార్డు ను అదజేసిన సందర్భంగా కున్సి గ్రామస్తులు శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయం లో సన్మాన కార్యక్రమని నిర్వహించారు ఈ అవార్డు రావడం శ్రీకాంత చారీ గారికే కాకుండా కున్సి గ్రామానికి కూడా ఎంతో గర్వకారణమని ఇలాంటి అవార్డు మరెన్నో సాధించాలని గ్రామస్తులందరూ కోర్యారు అనంతరం ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వాళ్ళు గ్రామ పెద్దలు యువకులు పాల్గోన్నారు.



## సంగారెడ్డి ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత వారోత్సవాలు.

**– ఉత్తమ డ్రైవర్గా నారాయణఖేడ్ డిపో సయ్యద్**




**కల్హే ర్. 29. జనవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా రీజినల్ మేనేజర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మాట్లాడుతూ ప్రభు లత ఆర్టీసీలో పనిచేసే డ్రైవర్లు బస్సులను జాగ్రత్తగా నడపాలన్నారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికుల యొక్క జీవితాల భవితవ్యం కేవలం బస్సు డ్రైవర్ మీదనే ఉంటుందని కావున మద్యం సేవించి, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదన్నారు. డ్రైవర్ యొక్క గమ్యం కేవలం బస్సును జాగ్రత్తగా నడిపించే విధానంపై ఏకాగ్రత గా ఉండాలని ఆమె తెలిపారు నారాయణఖేడ్ డిపోలో పనిచేస్తున్న సయ్యద్. ఉత్తమ డ్రైవర్గా అవార్డు అందించారు. ఈ కార్యక్రమం లో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అరుణ, అన్ని డీపోల డీఎంలు పాల్గొన్నారు.

## ఢిల్లీ రిపబ్లిక్ డే వేడుకల్లో తెలంగాణ బిడ్డ సంజీవనరావుపేట విద్యార్థిని



**కల్హే ర్. 29. జనవరి. ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గనికి చెందిన విద్యార్థిని దేశ రాజధాని ఢిల్లీ లో ఎర్రకోటలో జరిగిన 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ సంజీవనరావుపేటకు చెందిన విద్యార్థిని కుమ్మరి సంజన పాల్గొంది. సంజన హైదరాబాద్ లోని కీసర మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల హాస్టల్ లో 10వ తరగతి చదువుతోంది. సంజన చదువులో చూపిన ప్రతిభకు ప్రధాని ప్రారంభించిన పీఎం యశస్వి పథకం అధికారులు అవకాశం కల్పించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సంజన మరిన్ని రివార్డులు అవార్డులు అందుకోవాలని కోరుకుంటున్నారు.

## నేడు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజా జ్యోతి నర్వ,జనవరి 29**

నేడు నర్వ మండల కేంద్రంలోని పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం ను ప్రారంభించడం జరుగుతుందని సి ఈ ఓ ఉదయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి కొనుగోలు కేంద్రము ప్రారంభోత్సవానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతితులుగా హాజరై ప్రారంభించడము జరుగుతుందన్నారు.కాబట్టి ఈ కార్యక్రమం లో పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లు ఆయా గ్రామాల రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరై విజయ వంతం చేయాలాన్నారు.

## విద్యతోనే ప్రతిఒక్కరికి ఉన్నత భవిష్యత్తు లభిస్తుంది

**- చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ...**
**- కల్వకుర్తిలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో పుస్తకాల పంపిణీ**



కల్వకుర్తి, జనవరి 29 (ప్రజాజ్యోతి):

సమాజంలో విద్యతోనే ప్రతిఒక్కరికి ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని చార్మినార్ నియోజకవర్గ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ పేర్కొన్నారు.సాలారే మిల్లత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏఐఎంఐఎం పార్టీ పట్టణ ధ్యక్షుడు అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి చార్మినార్ నియోజకవర్గ ఎమ్మెల్యే జుల్ఫికర్ అలీ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రమ శిక్షణ అంకిత భావంతో చదువులో రాణించాలని అన్నారు. విద్యతోనే భవిష్యత్తు సమూల మార్పు చెందుతుందని ప్రతి విద్యార్థి లక్ష్యాలను పెట్టుకొని ఉన్నతగా ఎదగాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జాబేర్ బిన్ సయీద్, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు జావిద్, నాయకులు మహమూద్, మజహర్, ఇసాక్, మూసెబ్, యాసర్, ఇమ్రాన్, మర్వాన్, తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమల్ బర్త్ కేర్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



నాగర్ కర్నూల్, జనవరి 29 ప్రజాజ్యోతి

నాగర్ కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో పట్టణ ప్రగతి నిధుల ద్వారా 60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అనిమల్ బర్త్ కేర్ సెంటర్ ను బుధవారం ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేశ్ రెడ్డి కలెక్టర్ బాధవత్ సంతోష్,అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి ప్రారంభించి,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ ప్రగతి నిధులను ఉపయోగించి వీధి కుక్కల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని వీధి కుక్కల పెరుగుదల నియంత్రణతో పాటు వాటి ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి స్టెరిలైజేషన్ నిర్వహించి పూర్తిగా ఆరోగ్యంగా ఉన్న తర్వాత వాటిని తిరిగి విడిచి పెడతామని, ఈ కేంద్రం ప్రారంభంతో వీధి కుక్కల నియంత్రణ ఆరోగ్య సంరక్షణ సాధ్యమవుతుందని భవిష్యత్తులో మరిన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్యాధికారి జీవీ రమేష్, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మెరుపు సమ్మె దిశగా 1962 సిబ్బంది




**- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిలిచిపోనున్న12 పశు సంచార వాహనాలు**
**- చాలీచాలని జీతాలతో ఇబ్బందులకు గురవుతున్న 1962 సిబ్బంది**
**- 1962 సిబ్బంది పై కరుణ చూపని ప్రజా ప్రభుత్వం**

కల్వకుర్తి , జనవరి 29 (ప్రజా జ్యోతి):

మూగజీవాల సేవలో ముందుంటారు కానీ వారు అందిస్తున్న సేవలపై ప్రభుత్వం మాత్రం శీతకన్ను చూపిస్తుందని 1962 సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన 1962 పశు సంచార వాహన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో మూగజీవాల ప్రాణాలు నిలుపుతున్న సిబ్బందికి మాత్రం చాలి చాలని జీతాలతో అది కూడా ఎప్పుడు వస్తుందో తెలియక అర్ధాకలి తో అలమ టిస్తున్నారు. ప్రభుత్వం సిబ్బంది జీతాల నిధులను విడుదల చేయక పోవడంతో కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారుతుందని సిబ్బంది వాపోతున్నారు. ప్రజా ప్రభుత్వం లోనైనా తమ బతుకులు మారుతాయని ఆశలు పెట్టుకున్న సిబ్బందికి నిరాశే మిగిలింది ఇక చేసేది ఏమీ లేక సిబ్బంది మెరుపు సమ్మె సైరన్ మోగిం చారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా12 వాహనాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సేవలు అందిస్తున్న సుమారు 100 వాహనాల సేవలు నిలిచిపోను న్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గానికీ ఒక వాహనం చొప్పున 100 వాహనాలు సేవలు అందిస్తున్నాయి. 1962 పశు సంచార వాహన సేవల్లో పశు వైద్యులు పారామెడిక్,సహాయకులు, కెప్టెన్లు లు సేవలు అందిస్తుండగా సిబ్బందికి సంచార పశువైద్యశాల గత కొన్ని నెలలుగా వేతనాలు లేక ఆర్థిక భారంతో కొట్టుమిట్టాడుతు న్నారు. క్షేత్రస్థాయిలో మూగ జీవాలకు సేవలు అందిస్తున్న ప్రజల నుండి అభినందనలు తప్ప ప్రభుత్వం నుండి నిధులు అందక సిబ్బంది. వేతనాలు మాత్రం అందడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 1962 మూగజీవాల సేవల ను పటిష్టంగా అమలుపరిచి క్రమం తప్పకుండా నిధులు విడుదల చేసి సిబ్బందిని ఆదుకోవాలని కోరారు. గతంలోమెరుపు సమ్మె కు పిలుపు నివ్వడం తో ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని ప్రజా ప్రభుత్వం మీద నమ్మకంతో సిబ్బంది కుటుంబ పోషణ భారం అవుతున్న సేవలు మాత్రం నిబద్ధతతో చేస్తున్నామని ప్రభుత్వం స్పందించి తక్షణమే నిధులను విడుదల చేసి జీతాలను పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు లేదంటే ఫిబ్రవరి 01 నుండి సమ్మెకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## డబ్బుతో కొంటున్న నేటి చదువులు విద్యా హక్కు చట్టం, ఫీజుల నియంత్రణ అమలయ్యేనా

అలంపూర్, జనవరి 29(ప్రజా జ్యోతి) :

విద్య హక్కు చట్టం కాగితాలకే పరిమితమైంది. ఉచిత నిర్బంధ విద్య నోటి మాటలాయే. విద్య వ్యాపారంగా మారింది. పేద కుటుంబాల పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. పేద విద్యార్థులు నేడు చదువుల్లో రాణించాలంటే కుటుంబ ఆర్థిక పరిస్థితులు అడ్డుపడుతున్నాయి.పని చేస్తేనే పూట గడిచే కుటుంబాల పిల్లలకు పై చదువులు అందని ద్రాక్ష అని చెప్పవచ్చు. జోగులాంబ గద్వాల జిల్లా అక్షరాస్యతలో రాష్ట్రంలోనే వెనుకబడిన ప్రాంతంగా పేరుగాంచింది. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు ఇబ్బడి ముబ్బడిగా ఉన్నా,ఇంకా బడి బయట పిల్లలు ఉన్నారని నివేదికలు చెబుతున్నాయి. ఇందుకు కారణం పేదరికమా విద్యా హక్కు చట్టం అమలులో లోపమా తెలియడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో అరకొర సౌకర్యాలు ఉన్నాయి. మరోవైపు విద్యార్థులు ఎన్ని తప్పులు చేసిన వారిని శిక్షించవద్దని చట్టం చెబుతుంది. విద్యార్థులకు ఇంటి వద్ద తల్లిదండ్రుల భయం లేదు, బడిలో గురువుల భయం లేదు. దీంతో విద్యార్థులు చదువులను నిర్లక్ష్యం చేసి సెల్ ఫోన్ మాయలో పడి చెడు వ్యసనాలకు గురవుతున్నారు. దీనిని పరిశీలించాల్సిన అవసరం ఉంది. కూలి కష్టం చేసి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడిలో చదివించాలని తల్లిదండ్రుల ఆశ. ప్రైవేటు పాఠశాలలో తమ పిల్లవాడు చదివితేనే గౌరవంగా ఫీలవుతున్న రోజులు. దీనిని ఆసరా చేసుకొని జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారీతిన ఫీజులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రైవేటు పాఠశాలకు అనుమతులు ఇచ్చేటప్పుడు ఆటస్థలం, బోధనా సిబ్బంది, విశాలమైన తరగతి గదులు, ఫైర్ సేఫ్టీ తదితర సదుపాయాలను అధికారులు పరిశీలించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఫీజుల వసూలు ఇష్టానుసారం అయింది. ఫీజు కట్టకపోతే ఫోన్ చేసి మీ పిల్లవాడిని ఇంటికి పంపుతామని బెదిరిస్తారు. ఆ మాటలకు కళ్ళల్లో నీళ్లు



తిరుగుతాయని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. విద్య హక్కు చట్టం ప్రకారం ప్రైవేటు పాఠశాలలు 25 శాతం ఉచిత విద్య అందించాలి. అమలు కావడం లేదు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఫీజుల వసూళ్లు, ఉత్తీర్ణత శాతం పైన ఉన్న శ్రద్ధ విద్యార్థులకు సామాజిక రుగ్మతలపై అవగాహన కల్పించడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఫీజుల నియంత్రణ విషయంలో ప్రభుత్వానికి అధికారం ఉందా? లేదా? అని సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రైవేటు పాఠశాలలు ట్యూషన్ ఫీజు మాత్రమే వసూలు చేయాలని, ఇతర ఫీజులను వసూలు చేయకుండా నియంత్రించాలని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరు మురళి ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. ఫీజుల ఖరారు, వాటి నియంత్రణ విషయంలో స్పష్టత ఇచ్చినట్లు తెలుస్తోంది. పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ వంటి ఫీజులతో ప్రైవేటు పాఠశాలలు వ్యాపారం చేయకుండా వ్యవస్థ ఉండాలని తెలంగాణ విద్యా కమిషన్ తెలిపింది. విద్యా హక్కు చట్టం అమలు కావడం లేదు,ఫీజుల నియంత్రణ లేదు. విద్యా కమిషన్ సిఫార్సులకైన చట్టబద్ధత లభిస్తుందా వేచి చూడాలి. విద్యా విజ్ఞానంతోనే చైతన్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్న విషయం అందరికీ తెలిసిందే.

## మీర్ తాహేర్ అలి కి ఆత్మీయ సన్మానం

పరిగి, జనవరి 29 (ప్రజాజ్యోతి):

మున్సిపల్ కౌన్సిలర్ల పదవి కాలం ముగియడంతో 14 వార్డులో విశేష సేవలు అందించిన మీర్ తాహేర్ అలి కి పరిగి మున్సిపల్ పరిధి బిసి కాలని మందుల సంఘం సభ్యులు ఆత్మీయ సన్మాన కార్యక్రమంను నిర్వహించి శుభాకాంక్షలు తెలుపారు. ఈ సందర్భంగా మందుల సంఘం సభ్యులు మాట్లాడుతూ మీర్ తాహేర్ అలి కౌన్సిలర్ గా చేసిన సేవలను అభినందిస్తూ. కాలనీలో ఏ సమస్య ఎదురైన తక్షణమే స్పందించారని, కొవిడ్ సమయంలో కాలని వాసులకు అన్ని విధాల ఆదుకున్నారని, అలాగే వర్షాకాలంలో కాలవలు నిండి తమ ఇండ్లలో చేరినప్పుడు దగ్గర వుండి సహాయం చేశారని, త్రాగునీటి సమస్య ఏర్పడకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించారని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, మైసగులయ్య, బాల్ రాజ్, శ్రీను, శ్రీకాంత్, సంజీవ్, మహేష్, మహ్మద్ అలీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



# బడిలో గుడిని నిర్మించవద్దు అని అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు

**గద్వాల (ప్రజా జ్యోతి) జనవరి 29:**

జోగులాంబ గద్వాల్ జిల్లా గట్టు మండలం ముచోనిపల్లి గ్రామంలో ఎంపీహెస్ పాఠశాల ఆవరణలో గుడి నిర్మాణం చేయవద్దు అని జిల్లా అడిషనల్ కలెక్టర్ కి ఆగ్రామస్థులు ఫిర్యాదు చేశారు.గుడి నిర్మాణం చేయవద్దు అని గతంలో కూడా ఎన్నోసార్లు ఎంఈఓ కి,డీఈవో కి ఫిర్యాదు చేసిన ఫలితం లేక పోయింది అందుకే కలెక్టర్ కి ఫిర్యాదు చేశాముఅన్నారు.పాఠశాల ఆవరణలో పిల్లలకు ఆటస్థలంలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.స్థలంలేని దాంట్లో గుడి నిర్మాణం ఎలా చేస్తారు పిల్లలకి ఆటలు ఆడడానికి కూడా చాలా ముఖ్యం కాబట్టి పాఠశాల ఆవరణలో గుడి నిర్మాణం వద్దు అని తమరితో విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు. స్థానిక ఉపాధ్యయులు కూడా పట్టించుకోకుండా ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్కడ నిర్మాణం చేయుట ఏంటి అని అన్నారు.కాబట్టి గుడి నిర్మాణం వేరే స్థలంలో నిర్మించాలి అని అన్నారు



ముచ్చనిప్పల్లి గ్రామంలో ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో బండరి సునంద్,ఆర్ ఎస్ పీ టీం అధ్యక్షుడు కొమ్ముల ప్రవీన్,తీన్మార్ మల్లన్న టీం అధ్యక్షుడు మరియు ముచినిపల్లి గ్రామస్థులు భాస్కర్, దేవేంద్ర, సుమన్, ప్రభాస్, ఇజ్రాయేల్, మధు, అశోక్ ,పౌలు, గోవిందు, మరెన్న ,యేసురాజు,రాజు తదితులున్నారు.

# వెంకన్న దయతో ప్రజలు సుబిక్షంగా ఉండాలి

**-వెంకట్రావుపేట జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**తొగుట జనవరి29 (ప్రజా జ్యోతి):**

వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కోరారు. మండలంలోని వెంకట్రావుపేట లో జరిగిన వెంకటేశ్వర స్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘఅమావాస్య సందర్భంగా ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని వెంకటేశ్వర స్వామి జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా ఎడ్ల బండ్ల ప్రదర్శనలో ఎమ్మెల్యే పాల్గొన్నారు .అనంతరం చౌడాలమ్మ, .ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్. ఆర్ ఐ అశోక్, కార్యదర్శి రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దోమల కొమురయ్య,



బక్క కనకయ్య, రైతు బంధు మాజీ అధ్యక్షులు బోధనం కనకయ్య, నాయకులు చిలువేరి మల్లారెడ్డి, అందే లింగం, వల్లల సత్యనారాయణ, బాలరాజు,కంది రాంరెడ్డి, డబ్బికారి పెంటోజీ, మంగ నర్సింలు, పులిగారి శివయ్య, చెరుకు లక్ష్మారెడ్డి, సుభాష్ గౌడ్, బోయిని శ్రీనివాస్, పిట్ల వెంకటయ్య, సూతరి రాములు, బండారు స్వామి గౌడ్, చిప్ప నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

# వెలకట్టలేనిది మనిషి ప్రాణం రక్త దానం చేసి నిండు ప్రాణాన్ని కాపాడటం యువశక్తి ఫౌండేషన్ లక్ష్యం

**- ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు**

**తాండూర్ జనవరి 29 ప్రజాజ్యోతి :**



ఎంతోమంది ఆర్థిక ఇబ్బందులతో శతమాతమవుతూ ఆపత్కాలంలో కావలసిన రక్త నమూనాలు దొరకక పోవడంతో ఎంతోమంది విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని వికారా బాద్ జిల్లా యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాక వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు గుర్తు చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ గర్భిణీ స్త్రీ శిరీష కు కావాల్సిన ఎ పాజిటివ్ రక్తం లభించక పోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూర్ మండలానికి చెందిన శిరీష పాలమూరు జిల్లా ఏరియా హాస్పిటల్ లో కాన్పు కోసం రావడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఆమెకు తెల్ల రక్తకణాలు పడిపోవడంతో వెంటనే ఎ పాజిటివ్ బ్లడ్ అవసరం ఉందని అక్కడి వైద్యులు చెప్పడంతో కుటుంబ సభ్యులు సంబంధిత రక్తం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసినా లభించకపోవడంతో స్థానికుల సమాచారం మేరకు కుటుంబ సభ్యులు యువశక్తి ఫౌండేషన్ని ఆశ్రయించారని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కాగితాల మధు గుర్తు చేశారు. ఫౌండేషన్ సభ్యుడైన శంకర్ రక్తం నమూనా గర్భిణీ స్త్రీ శిరీషకు సరి పోల్చడంతో రక్తదానం చేసి వారికి అండగా నిలిచామన్నారు. ఆరోగ్యం విషయంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా యువశక్తి ఫౌండేషన్ అండగా ఉంటుందని అభయమిచ్చారు. ప్రతిరోజు గర్భిణీలు, క్యాన్సర్, డయాలసిస్, తలసేమియా, డెంగ్యూ వంటి రోగులకు ఆపరేషన్ల సమయంలో కావలసిన రక్తం లభించక ఎంతోమంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఆరోగ్యావంతమైన యువతీ, యువకులు మీ యొక్క బ్లడ్ గ్రూప్ తెలుసుకొని స్వచ్ఛందనగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గర్భిణీ స్త్రీ కి రక్తదానం చేసిన యువకుడిని కుటుంబ సభ్యులు, ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ ప్రతినిధులు పరమేష్ ,శంకర్, నరేష్ ,చంద్రయ్య శ్రీను కుటుంబ సభ్యులు ఉన్నారు.

# అడవి హద్దులను చెరిపివేస్తే కఠిన చర్యలు తప్పవు




**యాలాల్ జనవరి 29 ప్రజాజ్యోతి**

అటవీ భూములలో అక్రమ సాగు చేయడం కోసం అడవి హద్దులను తొలగించి రోడ్లను వేస్తున్న అక్రమార్కులను గుర్తించి వారిపై పిడి ఆక్ట్ కేసులు నమోదు చేస్తామని థారుర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రాజేందర్ హెచ్చరించారు. బుధవారం రాస్నం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కనకరాజు తో కలిసి రాస్నం అడవి ప్రాంతంలో సదానంద రెడ్డి మరి కొంతమందితో కలసి అడవి భూములలో అక్రమంగా సాగు చేయడం కోసం చేయడం కోసం అడవి హద్దులను మూసివేసి దారి వేసుకున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఆ దారిని జెసిబి తో మూసివేయడం తోపాటు కందకాన్ని రోడ్డుకు అడ్డంగా తవ్వించడం జరిగిందన్నారు. ఎవరైతే అడవి భూముల లో అక్రమ సాగు చేస్తున్నారో, అక్రమ రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నారో వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అడవి జంతువుల ఆవాసానికి ఎవరు భంగం కలిగించిన చూస్తూ ఊరుకోబోమన్నారు. అడవులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరికి కర్తవ్యమన్నారు. అడవులు నశించి పోతే అడవి జంతువులు సమీప గ్రామాల్లో అలజడి సృష్టించి ప్రాణహాని కలిగించే ఆస్కారం అధికంగా ఉందన్నారు. అడవి జంతువుల ఆవాసాలను ఎవరు కూడా భంగం కలిగించడానికి పూనుకోవద్దన్నారు. అడవి ఉల్లంఘన చట్టాన్ని ఎవరు అతిక్రమించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఉపాధి హామీ ఉద్యోగుల జీతాలు ప్రభుత్వం అందించేలా ఎంపీడీవోకు వినతి



**అల్లాదుర్గం జనవరి 28 (ప్రజాజ్యోతి)**

అల్లాదుర్గం ఉపాధి హామీలో విధులు నిర్వహించే ఉద్యోగులకు జీతాలు ప్రభుత్వం వెంటనే విడుదల చేసేలా చూడాలని కోరుతూ ఎంపీడీవో చంద్రశేఖర్ కు ఈజిఎస్ ఉద్యోగులు గురువారం వినతి పత్రం అందించారు.చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు నిర్వహిస్తున్న తమలాంటి చిన్న ఉద్యోగులకు మూడు నెలలుగా జీతాలు విడుదల కాకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఏదో ఒక నెల జీతాలు రాలేదంటే సర్దుకుంటామని కానీ మూడు నెలలుగా ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వెంటనే ఉపాధి హామీ ఉద్యోగులకు జీతాలు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, టి ఏ లు స్వామి, జ్యోతి, తదితరులున్నారు.

## కొప్పోల్ ఉమా సంగమేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తులు ...

**- మౌని అమావాస్య పురస్కరించుకొని పుణ్య స్నానాలు**



పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పుల్ ఉమా సంగమేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం మౌని అమావాస్య సందర్భంగా భక్తులు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర భక్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. తెల్లవారు జాము నుంచే భక్తులు ఆలయానికి పోటెత్తారు. మౌని అమావాస్య కోనేరు లో భక్తులు పుణ్య స్నానాలు చేసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుండే పార్వతీ సమేత సంగమేశ్వర స్వామి వారికి భారీ సంఖ్యలో హాజరైన భక్తులతో పరిసరాలు ఆధ్యాత్మికశోభనీ సంతరించుకున్నాయి.ఓం నమశ్శివాయ పంచాక్షరి మంత్రంతో ఆలయం మారుమోగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీ అధికారులు పోలీసులు భక్తులకు ఏర్పాటు చేశారు. కిష్టప్ప గారి సంగమేశ్వర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.. అడిషనల్ డిఎస్పి ఎస్ మహేందర్ కొప్పుల్ సంగమేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## మహిళల భద్రత షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం

**-షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాస్**



శామీర్ పేట్, జనవరి 29,(ప్రజాజ్యోతి)

మహిళల సంరక్షణ,భద్రతే షీ టీమ్స్ ప్రధాన లక్ష్యం అని షీ టీమ్ ఇంచార్జి ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మూడుచింతలపల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో షీ టీం పేట్ బషీరాబాద్ డివిజన్ శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో షీ టీంపై ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీ టీం అంటే ఏమిటి, అది ఎలా పనిచేస్తుంది, మహిళలకు ఏ విధంగా ఉపయోగ పడుతుందో అవగాహన కల్పించారు. ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, ఫోన్ కాల్స్, సోషల్ మీడియా ద్వారా వేధింపులు, బాల కార్మికుల వేధింపులు, బాల్య వివాహాలు, సైబర్ టీం గురించి వివరించారు. ప్రభుత్వం మహిళలకు పూర్తి భద్రత ఇవ్వాలనే ఉద్దేశంతోనే షీ టీం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. షీ టీంను ఎలా సంప్రదించాలనే విషయాలను, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 కి కాల్ చేయాలని లేదా నేరుగా కార్యాలయంలో సంప్రదించవచ్చని ఆయన అన్నారు. ఫిర్యాదు దారుల వివరాలు కచ్చితంగా రహస్యంగా ఉంటాయని, మహిళల రక్షణ కోసమే ఎల్లవేళలా షీ టీం అందుబాటులో ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురైతే నిర్భయంగా ఉంటూ బాధపడకూడదని, ఆపదలో ఉన్న స్త్రీలకు సహాయం అందించేందుకే షీ టీం ఉందని భరోసా ఇచ్చారు. సుమారు 150 మంది బాలురకు, 200 మంది మహిళలకు షీ టీంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం ఇన్చార్జ్ తుల్జారాం, కానిస్టేబుళ్లు వెంకటేష్, రాజేష్, అనూష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్, ఉపాధ్యాయులు, బాలురు, మహిళలు పాల్గొన్నారు.

# రవాణా శాఖ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- కంటి ఆరోగ్యం పై డ్రైవర్లు శ్రద్ధ వహించాలి**
**- జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరెడ్డి**



వికారాబాద్ ప్రతినిధి, జనవరి 29(ప్రజా జ్యోతి):

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా బుధవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వికారాబాద్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో రోడ్డు ప్రమాదాల బారిన పడి సంవత్సరానికి దాదాపు రెండు లక్షల మంది ప్రాణాల్ని కోల్పోతున్నారు. దీని ప్రభావం ఆయా కుటుంబాల పైనే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థపై కూడా ఎంతో ప్రభావం చూపుతుందని, ఈ రోడ్డు ప్రమాదాలని తగ్గించవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాలు ఈ సందర్భంగా ఆయన ఎప్పుడైనా ఎవరికైనా జరగవచ్చు. నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని సూచించారు. ముఖ్యంగా 2 వీలర్ వాహన చోదకులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి. ఫోర్ వీలర్ వాహనదారులు కచ్చితంగా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. పాదచారులు రోడ్డు కుడివైపు వెంబడి అజాగ్రత్తగా నడవకుండా ఎల్లప్పుడూ ఎడమవైపు నడవడంతో పాటు వాహనాల రాకపోకడలను గమనిస్తూ జీబ్రా క్రాసింగ్ వద్ద రోడ్డు దాటాలని జాగ్రత్తలు తెలియజేశారు. వాహనదారులు, డ్రైవర్లు తమ తమ కుటుంబాలని దృష్టిలో ఉంచుకొని రోడ్లపై అప్రమత్తంగా, అతిజాగ్రత్తగా వాహనాలు నడపాలని, రోడ్ల పైన వెళ్లే ఇతరుల భద్రత కూడా మన బాధ్యతగా భావించాలని, క్షణం ఏమరపాటు కూడా ఎంతో నష్టం చేకూర్చే ప్రమాదానికి, ప్రాణనష్టానికి దారితీస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రత్యేకంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నెల రోజులపాటు నిర్వహించామని తెలియజేశారు. రానున్న కాలంలో మన వికారాబాద్ జిల్లాలో రోడ్డు ప్రమాదాలని వీలైనంత తగ్గించడమే తమ లక్ష్యమని, సామూహికంగా కృషి చేస్తే దీనిని కచ్చితంగా సాధించగలమని, కావున ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్టీఏ మెంబర్ జాఫర్ మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని కళ్ళ యొక్క ప్రాధాన్యతని వివరించారు.అలాగే నిర్లక్ష్యం కారణంగానే అనేకమంది రోడ్డుపై మరణిస్తున్నారు ఇది ఎంతో బాధాకరమైన విషయం ఏది కోల్పోయిన తిరిగి పొందగలం కానీ ప్రాణమే పోతే ఏం పొందలేము ఏది సాధించలేము అని అన్నారు. ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటిస్తూనే రెగ్యులర్ గా హెల్త్ చెకప్ లు చేయించుకుంటూ ఉండాలని, మద్యం సేవించి ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపైకి వాహనాలు తీసుకురాకూడదని తెలిపారు. రోడ్డు భద్రతలు పాటించడం వల్ల సమాధానం నివారించవచ్చునని కావున మనం నిర్లక్ష్యం విడిచి అందరం కలిసి బాధ్యతగా వ్యవహరిద్దాం అన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలు, స్కూల్ బస్సు డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు ,రవాణా వాహన డ్రైవర్లు సుమారు 100 మందికి పైన పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. రవాణా శాఖ తరపున ఉచితంగా కళ్లద్దాల పంపిణీ జరుగుతుందని ఆర్టీవో వెంకట రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో వెంకటరెడ్డి ,ఆర్టీఏ మెంబర్ జాఫర్, ఎం వి ఐ జోసెఫ్ హాల్ట్ , ఏ ఎం వి ఐ లు కిషోర్, శ్రీలక్ష్మి, వరుణ్ కుమార్ ,ఎఓ రజని, హెడ్ కానిస్టేబుల్ వెంకట్ యాదవ్ , కానిస్టేబుల్స్ రాఘవేంద్ర, ప్రియాంక గౌడ్, రవాణా శాఖ మినిస్టీరియల్ స్టాఫ్ సిబ్బంది, మహావీర్ ఇన్స్టిట్యూట్ వైద్య బృందం, డ్రైవర్లు ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కళ్ళకల్ రాఘవేంద్ర హొటల్ పేరుతో మోసాలు

**- రెవెన్యూ అధికారులతో పాటు ఫలాధికారులకు ఫ్రీగా తిండి పెడుతున్నాం అంటున్న కౌంటర్ మ్యాన్**
**- పలు అధికారులకు తిండి పెడుతున్న మీరెవరు ప్రశ్నించడానికి అని హొటల్ వర్కర్స్**
**- పలుమార్లు ఇడ్లీలో వెంట్రుకలు నెలవారి ఫుడ్ ఇన్స్పెక్టర్ల మామూలే అంటున్న ఓటల్ యజమాని**




మనోహరాబాద్, జనవరి 29 ( ప్రజా జ్యోతి )

మనోహరాబాద్ మండలంలో పలు అధికారులకు మధ్యాహ్న సమయంలో ఫ్రీగా తిండి పెడుతున్నాం అనే కౌంటర్ మ్యాన్ తెలిపారు. పలుమార్లు ఇడ్లీలో వెంట్రుకలు వచ్చిన ఫుడ్ ఇన్స్పెక్టర్లు పట్టించుకోకుండా పత్రికలో ప్రచురితమైన వార్తను చూసి మామూళ్లు వసూలు చేసుకోపోయారని కళ్ళకల్, రాఘవేంద్ర హొటల్ క్యాషియర్ తెలిపారు. ఈ విషయం ఇలాగ ఉంటే వేటు చూసుకునే మిషన్ మాది కాదంటూ ప్రజలను మోసాలు చేస్తూ ఐదు రూపాయల నుంచి 10 వరకు దోచుకుంటున్నారు. ఈ విషయంపై ప్రజా జ్యోతి ప్రశ్నించగా, నీవెవరు అంటూ ఏ అధికారికైన ఫిర్యాదు చేసుకో నీకు దమ్ముంటే అని అధికారులకు నెలవారి మామూలు కాకుండా రోజువారీగా తిండి పెడుతున్నామని కళ్ళకల్ రాఘవేంద్ర హొటల్ క్యాషియర్ బుధవారం, ఇష్టానుసారకంగా మీడియాతో మాట్లాడారు. అధికారులకు లేని శ్రద్ధ మీడియాకు ఎందుకని వ్యాఖ్యానిస్తూ మీడియాను ఎద్దేవ చేశారు. రోజువారీగా వచ్చిన అధికారులే పుణ్యానికి తిని పోతుంటే మీకేమి బాధనిపిస్తుందని ప్రజా జ్యోతిని ప్రశ్నించారు. వెంటనే ఫుడ్ ఇన్స్పెక్టర్ కు చీము నెత్తురు ఉంటే ప్రభుత్వం ఇస్తున్న జీతం తీసుకున్నట్లయితే సిగ్గు శరం లేకుండా కళ్ళకల్ రాఘవేంద్ర హొటల్ పై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. అయ్యా కలెక్టర్ మీ పాలనలో అధికారులు ఇదేనా పరిస్థితి మెదక్ జిల్లాలోని పలువురు ప్రశ్నిస్తున్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



పెద్దశంకరంపేట ప్రజా జ్యోతి

జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా బుధవారం కెఎన్ఆర్ఎస్ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో కోలపల్లి టోల్ ప్లాజా వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 161 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ట్రక్కు లారీ డ్రైవర్లకు, కారు డ్రైవర్లకు,ద్విచక్ర వాహనదారులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం జాతీయ రహదారిపై పాటించవలసిన నియమ నిబంధనలపై వివరించి కరపత్రాలు పంచారు.ఈ కార్యక్రమంలో ఆర్ఈ రెహమాన్ ఖాన్,ఎస్పిపిఎల్ ప్రాజెక్ట్ హెడ్ ప్రభాకర్ రెడ్డి,పెద్దశంకరంపేట ఎస్సై శంకర్, ఇన్సిడెంట్ మేనేజర్ ఖాజా మొయినుద్దీన్,సేఫ్టీ మేనేజర్ బాలరాజు, స్థానిక పోలీస్ సిబ్బంది,ఐఎంఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# ఏడుపాయల్లో భక్తజనం మాఘ స్నానానికి కిక్కిరిసిన భక్తులు



– దుర్గామాతను దర్శించుకున్న అదనపు కలెక్టర్, ఎస్పీ



మెదక్ (ప్రజాజ్యోతి) కొల్చారం, జనవరి 29

తెలంగాణాలోనే ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన ఏడుపాయల పరిసర ప్రాంతాలన్ని భక్తజనంతో కిక్కిరిసి పోయాయి. బుధవారం మాఘ అమవాస్యను పురస్కరించుకుని తరలి వచ్చిన జనం ఏడుపాయల మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి దుర్గమాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుండి సాయంత్రం వరకు వేల సంఖ్యలో భక్తులు చెరుకొగా అమ్మవారి వద్ద క్యూలైన్లన్ని నిండిపోయాయి, అమ్మనామస్మరణతో ప్రాంగణ మంతా దద్దరిల్లింది. రాష్ట్రంలోని పలు జిల్లాల నుండే గాక మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల నుండి భారీ ఎత్తున భక్తులు చేరుకొని వేకువ జాము నుండే మాఘస్నానాలు ఆచరించి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి లు దుర్గామాత దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగూరు ప్రాజెక్టు నుండి నీటిని విడుదల చేయడంతో భక్తుల సౌకర్యార్థం షవర్ బాత్ లను ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందన్నారు. అమ్మవారిని ఆలయ అధికార యంత్రాంగం అంగరంగ వైభవంగా అలంకరించారు. ధేవస్థానం ఏర్పాటు చేసిన షవర్ల వద్ద వృద్దులు, మహిళలు చిన్నారులు స్నాన మాచరించారు. నది మడు గులలో వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. ఏలాంటి ప్రమాదాలు జరుగకుండా గజ ఇత గాళ్లను ఏర్పాటు చేశారు. అదికంగా తరలి వచ్చిన భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం. తలనీలాలు సమ ర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఏలాటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ , ఇవొ తగు చర్యలు చెపట్టారు. టిఎస్ ఆర్ టి సి బస్సులు పలు పట్టణాల నుండి ఏడుపాయలకు ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తిస్థాయిలో పోలీస్, ప్రత్యేక దళాలతోబందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే జాతరలో ఎలాంటి అవాం చనీయ సంఘటనలు జరుగకుండా డి ఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పొలిసులు గట్టి బందొబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలొ సిబ్బంది సూర్య శ్రీనివాస్, రవికుమార్, ప్రతాప్రెడ్డి, మదుసూద న్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ వ్యాఖ్యలు వెనకకు తీసుకోవాలి

– మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు

– గద్దర్ పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ ఆందోళన

– మండల కేంద్రంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం




యాచారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ గద్దర్ పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో మండల మాల మహానాడు ఆందోళనకు దిగింది. మాల మహానాడు మండల అధ్యక్షులు మండలి గోపాల్ ఆధ్వర్యంలో ఆ నాయకులు మండల కేంద్రంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించారు. అనంతరం గద్దర్ పై సంజయ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న మాల మహానాడు అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు, గోపాల్ మాట్లాడారు. నిరు పేదల అభివృద్ధికి నిరంతరం పోరాడిన ప్రజా గాయకుడు గద్దర్ అని ఆయనను కించపరిచి మాట్లాడడం ప్రజల మనోభావాలను అగౌరవపరచడమే అన్నారు. అణగారిన బతుకుల బాగుకోసం ఉద్యమించిన వ్యక్తి గద్దర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన కాలికి గజ్జె కట్టి ఊరూరు తిరిగి ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకతను ప్రజలకు చాటి చెప్పి వారిలో చైత్యన్యాన్ని నింపి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో ముఖ్య భూమికను పోషించారని అన్నారు. భాధ్యతాయుతమైన కేంద్ర మంత్రి పదవిలో ఉండి ఓ మహోన్నత వ్యక్తిపై అలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. అనుచిత వ్యాఖ్యల్ని వెంటనే బండి సంజయ్ వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని లేని క్రమంలో ఆందోళన ఉదృతం చేస్తామన్నారు. నిరసన ఆందోళనలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్హేర్ భక్తిశ్రద్ధలతో పండరీపూర్ క్షేత్రానికి భక్తుల దిండిగా పాదయాత్ర

కల్హ ర్. 29. జనవరి ప్రజా జ్యోతి..



సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలం పరిసర ప్రాంతాల నుంచి పండరీపూర్ మహా క్షేత్రానికి బయలుదేరి వెల్లిన భక్తుల పాదయాత్ర కొనసాగింది.గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి కరణ్ మహారాజు ఆధ్వర్యంలో వందల సంఖ్యలో భక్తులు శ్రీకరన్ మహారాజ్ వెంట తరలి. వెళ్తున్నారు. కర్ణాటకలోని మూర్కి గ్రామం నుంచి నిళంగా పట్టణం వైపు పాదయాత్ర కొనసాగుతున్నట్లు నిర్వాహకులు రవీందర్ నాయక్, సంజీవులు తెలిపారు. రహదారి పడుగున ఆ ప్రాంత ప్రజలు అడుగడుగున స్వాగతం తోరణాలతో పండరిపురానికి వెళుతున్న భక్తులకు సబ్ పరివార చర్యలు చేస్తూ వారి వెంట కదిలి వెళుతున్నారు .

# వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం



చేవెళ్ల జనవరి 29(ప్రజా జ్యోతి):

చేవెళ్లలో అశేష జనవాహిన మధ్య వెంకటేశ్వరస్వామి రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. చేవెళ్ల భక్తులతో కిటకిటలాడింది. రథోత్సవ కార్యక్రమం పురస్కరించుకుని స్వామి వారికి పంచామృతాభిషేకాలు, సహస్రనామా అర్చనలు జరిపారు. విశ్వకర్మలు (కర్రతో) తయారు చేసిన రథాన్ని రంగు రంగు పుష్పాలతో వస్త్రాల తో అలంకరించారు. రచ్చబండ వద్ద ప్రత్యేక పూజలు జరిపి అక్కడ నుంచి శ్రీవేంకటేశ్వర దేవాలయం వరకు రథాన్ని తీసుకెళ్లారు. సాయంత్రం నాలుగు గంటలకు దేవాలయం వద్ద స్వామివారిని రథంపై ప్రతిష్టాపన చేశారు. అక్కడ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. మంగళ వాయిద్యాలతో... డప్పుల మోతలతో ఊరేగింపు చేశారు. రథోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు నలుమూలల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చేవెళ్ల సీఐ పోలీసులతో బందోబస్తును ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో పూజారులు, గ్రామస్థులు, వివిధ పార్టీల నాయకులు వివిధ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కేశంపేట హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు



కేశంపేట జనవరి 29 ( ప్రజా జ్యోతి)

మౌని అమావాస్య సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో స్వామివారికి అభిషేకం చేసి పూల మాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులు భజన కీర్తనలు ఆలాపించారు భజన కీర్తనలు అలా పించిన వారిలో కాకునూరు రంగయ్య స్వామి జట్టూరి వెంకటరెడ్డి కడియాల నరసింహులు జూలపల్లి చెన్నయ్యఅనసూజ పాల్గొన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ తలసాని వెంకట్రెడ్డి మటమ్ చంద్రశేఖర్ యాదయ్య చారి మాజీ ఎం పీ పి సజ్జల విశ్వనాథం తోపాటు ఆయా గ్రామాల భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## మూడు పసిడి పథకాలు సాధించడం గర్వకారణం

**- డిఈఓ సుశీందర్ రావు**

**- గోల్డ్ మెడల్ సాధించిన అక్షితకు డీఈఓ అభినందనలు**



**యాచారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

యాచారం జెడ్పీ హైస్కూల్ కు చెందిన అక్షిత గోల్డ్ మెడల్ సాధించడంతో హెచ్ఎం నరసింహ ఆధ్వర్యంలో బుధవారం డిఈఓ సుశీందర్ రావును పిడి మల్లేష్, టీచర్ సీతారాం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో 3 పసిడి పతకాలు సాధించిన అక్షితను డిఇఓ సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయిలో అక్షిత మూడు విభాగాల్లో బంగారు పతకాలు సాధించడం ప్రభుత్వ పాఠశాలలకు గర్వకారణమని డిఇఓ అన్నారు. అక్షిత భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అభిలషించారు. అక్షితను ప్రోత్సాహించ దానికి జిల్లా విద్యాశాఖ నుంచి అన్ని సహాయ సహకారాలు అందించనున్నట్లు డీఈవో తెలిపారు.

## హైదరాబాద్ బీజాపూర్ రోడ్డు పనులను ప్రారంభించాలి

**- రిలే దీక్షకు చేస్తున్న మల్లారెడ్డికి మద్దతు తెలిపిన వివిధ పార్టీల నాయకులు**





**చేవెళ్ల జనవరి 29(ప్రజా జ్యోతి):**

హైదరాబాద్ -బీజాపూర్ రహదారి విస్తరణ పనులను వెంటనే చేపట్టాలని కోరుతూ మల్లారెడ్డి రిలే దీక్షకు పలువురు సంఘీ భావం తెలిపారు. చేవెళ్ల మండలంలోని షాబాద్ చౌరస్తా సమీపంలో బుధవారం దీక్ష చేశారు. షాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన మల్లారెడ్డి సామాజక అంశాలపై తరచూ స్పందిస్తుంటాడు. ఈ రోడ్డు విషయంలో పలుమార్లు అధికారులతో మాట్లాడి పోలీసుల నుంచి అనుమతి తీసుకొని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రిలే దీక్ష చేపట్టాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ జరగకపోవడంతో నిత్యం అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ప్రజల ప్రాణాలు పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. సంక్రాంతి తర్వాత రోడ్డు పనులు ప్రారంభిస్తామన్న రోడ్ల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎక్కడ పోయాడన్నారు. ప్రజల ప్రాణాలు పోతుంటే ప్రభుత్వానికి పట్టదా అని హెచ్చరించారు. పనులను వెంటనే ప్రారంభించి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వాలకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# ఇచ్చింది ఆరు గ్యారెంటీలు! నెరవేర్చింది ఆరా గ్యారంటీ

**- రానున్న రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం**

**- ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్**

**- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి బిజెపి జెండా ఆవిష్కరించిన డాక్టర్ లక్ష్మణ్**



**చేవెళ్ల జనవరి 29(ప్రజా జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చింది ఆరు గ్యారెంటీలు కానీ అమలు చేసింది మాత్రం అరా గ్యారెంటీ మాత్రమే అని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. బుధవారం చేవెళ్ల మండల కేంద్రంలోని షాబాద్ చౌరస్తాలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు.డాక్టర్ లక్ష్మణ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి,మర్రి శశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, సీనియర్ నాయకులు కంజర్ల ప్రకాష్ లు హాజరైనారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మణ్ మాట్లాడుతూ. ఆరు గ్యారెంటీలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంటుందని అన్నారు. 2029 ఎన్నికలే లక్ష్యంగా బిజెపి ముందుకు సాగుతుందని అన్నారు. పది సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి అవినీతి లేకుండా 25 లక్షల కోట్లు రూపాయలు పీఎం కిసాన్ కింద రైతుల ఖాతాలో వేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టి పబ్బం కడుపుకునేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. రైతు భరోసా పేరుతో రైతులను నమ్మించి మోసం చేస్తున్నారని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ తడాఖా చూపించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో ప్రతి మండలంలో 100 అతిపెద్ద బిజెపి పార్టీ జెండాలను ఆవిష్కరిస్తానన్నారు. జిల్లాలో ఏడు అసెంబ్లీ స్థానాలలో బిజెపి పార్టీ గెలుపు కొరకు రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బీజేవైఎం స్టేట్ ప్రెసిడెంట్ సెవెళ్ళ మహేందర్, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజనేయులు గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ తోకల శ్రీశైలం రెడ్డి, షాద్ నగర్ ఇన్చార్జ్ అందే బాబయ్య, జిల్లా కార్యదర్శి వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి, యువ నాయకులు డాక్టర్ మల్లారి వైభవ్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ అడ్వైజరి కమిటీ సభ్యుడు సామ మాణిక్య రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ధార్మిక శాఖ సభ్యులు కేశపల్లి వెంకట్ రాంరెడ్డి, కందవాడ బిజెపి నాయకులు గౌండ్ల కృష్ణ గౌడ్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్ రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు పత్తి సత్య నారాయణ, పిసరి సతీష్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, చేగూరి ప్రవీణ్ రెడ్డి, చాకలి శ్రీనివాస్, భార్గవ్ రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్, శేఖర్ రెడ్డి, గణేష్ జై సింహ రెడ్డి, నల్ల నవీన్, దామోదర్, అభిలాష్, కసిరి శ్రీనివాస్, రవీందర్, రామకృష్ణ, రామన్నగూడ దయాకర్, మల్లేష్, మహేందర్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రేట్ ప్లేస్ టు వర్క్ సర్టిఫికేషన్ సాధించిన శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్

**- ఆర్థిక సంవత్సరం 25లో అద్భుతమైన శక్తి పంప్స్ పనితీరు**

**- శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్**

**జూబ్లీహిల్స్, జనవరి29 (ప్రజాజ్యోతి) :**

శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ సందర్భంగా శక్తి పంప్స్ (ఇండియా) లిమిటెడ్ చైర్మన్ దినేష్ పాటిదార్, కంపెనీ పనితీరుపై మాట్లాడుతూ మా కంపెనీ ప్రతిష్ఠాత్మకమైన గ్రేట్ ప్లేస్ టు వర్క్" సర్టిఫికేషన్ను సంపాదించిందని అన్నారు. ఇది మా బలమైన ప్రేరేపిత బృందానికి నిదర్శనం అని, ఇది కంపెనీ స్థిరమైన వృద్ధికి దోహదపడింది అన్నారు. ఆర్డర్ల అమలు కార్యాచరణ సామర్థ్యాల పెరుగుదల ద్వారా కంపెనీ బలమైన మొత్తం ఆర్థిక పనితీరును అందించిందని, దీని ఫలితంగా గణనీయమైన మార్జిన్ విస్తరణ కూడా జరిగిందని తెలిపారు. ఆర్డర్ ఇన్ఫ్లో ఊపందుకుందని, ఫలితంగా దాదాపు రూ. డిసెంబర్ 31, 2024 నాటికి 20,700 మిలియన్ల (జిఎస్టితో సహా) చెల్లించాల్సి ఉంది అని, ఇది ఒక సంవత్సరంలోపు పూర్తి చేయాలని తెలిపారు. ఈ త్రైమాసికంలో, కంపెనీ మహారాష్ట్రలోని మాగెల్ త్యాలా సౌర్ క్రుషి పంప్ పథకం కింద రూ. 7,543 మిలియన్ల (జిఎస్టితో సహా) విలువైన 25,000 పంపుల లెటర్ ఆఫ్ ఎంప్యానెల్మెంట్ను అందుకుందని వివరించారు. రూ.750 బిలియన్ల పెట్టుబడి వ్యయంతో మద్దతు ఇవ్వబడిన పిఎం సూర్య ఘర్ ముఫ్ట్ బిజిలి యోజన వంటి ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా బలోపేతం చేయబడిన సౌర పైకప్పు ఒక ఆశాజనక అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం, అలాగే వారి స్థిరత్వ లక్ష్యాలను చేరుకోవడానికి, పునరుత్పాదక ఇంధన పరిష్కారాలను వ్యవసాయంతో అనుసంధానించడం పై ప్రభుత్వం దృష్టి సారించడంతో గణనీయమైన అవకాశాలను మేము అంచనా వేస్తున్నాము అని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం ఎలక్ట్రిక్ మోటార్లు ,కంట్రోలర్ల తయారీలోకి ప్రవేశించడం ద్వారా మేము వ్యూహాత్మకంగా మా వ్యాపార నమూనాను వైవిధ్యపరిచాము అని తెలిపారు. ఈవీ రంగంలో, మేము ఓఈఎంల నుండి పైలట్ ఆర్డర్లతో పురోగమిస్తున్నాము అని, ఇది భవిష్యత్తులో మాకు ఒక ముఖ్యమైన అవకాశాన్ని అన్లాక్ చేయవచ్చునని తెలిపారు.



## కేశంపేట్ మండల బీజేపీ అధ్యక్షులుగా రొల్లు రాధికారమేష్ గౌడ్

**కేశంపేట జనవరి 29(ప్రజా జ్యోతి)**

కేశంపేట మండల బీజేపీ నూతన అధ్యక్షురాలిగా అల్వాల గ్రామానికి చెందిన రొల్లు రాధికరమేష్ గౌడ్ ను నియమించారు. ఈ సందర్భంగా రాధికారమేష్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ నాపై నమ్మకం ఉంచి కేశంపేట్ మండల అధ్యక్షులుగా నియమించినందుకు పార్టీ నాయకుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేస్తానని తెలిపారు. మహిళ నైన నాకు మండల పార్టీ బాధ్యతలు అప్పగించడానికి సహకరించిన మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి డి కె అరుణమ్మకు, మరియు జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డికి, రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీవర్దన్ రెడ్డి, అందే బాబయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి దేపల్లి అశోక్ గౌడ్, కేశంపేట్ మండల మాజీ అధ్యక్షులు రఘురాం గౌడ్, సీనియర్ నాయకులకు, ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



## నకిలీ మద్యం అమ్ముతున్న వ్యక్తులను అరెస్టు చేసిన ఎన్ ఫోర్స్ మెంట్ హైదరాబాద్ బి బృందం

**శేరిలింగంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

అసిస్టెంట్ కమిషనర్ హైదరాబాద్ సూచనల మేరకు ఏ ఈ ఎస్ హైదరాబాద్ పర్యవేక్షణ లో షో అమీర్‌పేట్ బృందంతో కలిసి ఏసి ఎన్‌ఫోర్స్‌మెంట్ బి బృందం రూట్ వాచ్ నిర్వహించారు. 29/01/2025 న బుధవారం కృష్ణా నగర్, అమీర్‌పేట్ లో నకిలీ మద్యం (బ్రాండ్ డూపింగ్ - బ్రాండ్ మిక్సింగ్) కేసును గుర్తించారు.రవాణా, విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. ఏ 1).మనీష్ R/o కృష్ణా నగర్ఏ 2) పవన్ కృష్ణా నగర్. స్వాధీనం చేసుకున్న దొంగనోట్లు1). (6) గ్లెన్‌ఫిడిచ్ బాటిళ్లు ఒక్కొక్కటి 15 సంవత్సరాలు 750 మి.లీ.2) (3) అమృత్ ఫ్యూజన్ బాటిళ్లు ఒక్కొక్కటి 750 మి.లీ.3) హెూండా యాక్టివా నంబర్ TS 09 FS 13464) రెండు మొబైల్ ఫోన్లు ఏ1 వారి ఇంటి సాయి నగర్ కాలనీ,అయ్యప్ప సొసైటీ, మాదాపూర్, శేరిలింగంపల్లిలో దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు.1) (6) రాయల్ సెల్యూట్ బాటిళ్లు ఒక్కొక్కటి 750 మి.లీ.2) (3) గ్లెన్‌ఫిడిచ్ బాటిళ్లు ఒక్కొక్కటి 12 సంవత్సరాలు 750 మి.లీ.3) (3) చివాస్ రీగల్ బాటిళ్లు ఒక్కొక్కటి 12 సంవత్సరాలు 750 మి.లీ.4). (1) రాయల్ బ్రాకులా బాటిల్ ఒక్కొక్కటి 18 సంవత్సరాలు 700 మి.లీ.5 (1) బ్లాక్ లేబుల్ బాటిల్ ఒక్కొక్కటి 750 మి.లీ.మరిన్ని అరెస్టు చేసిన వ్యక్తులు 3. రుద్రప్రతాప్ ఒరిస్సాను



ఓడించారు.ఏ 4.రింకు జెనా ఒరిస్సాను ఓడించారు.ఏ 5. సూర్య ప్రతాప్ రౌత్ ఒరిస్సా అధికారిమరో ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారు.మూడు మొబైల్స్ కూడా స్వాధీనం చేసుకున్నారు.వివిధ విదేశీ మద్యం బ్రాండ్ల 63 ఖాళీ మద్యం సీసాలను కూడా స్వాధీనం చేసుకున్నారు.తరువాత, నిందితులు, స్వాధీనం చేసుకున్న మొత్తం 23 విదేశీ మద్యం సీసాలు మరియు 63 ఖాళీ సీసాలు, ఒక ద్విచక్ర వాహనం, ఐదు మొబైల్ ఫోన్లు పంచనామా ముసుగులో ఉన్న కేసు పత్రాలను తదుపరి ఓదర్యాప్తు కోసం అమీర్‌పేట ఎస్‌హెచ్‌ఓకు అప్పగించారు.

## చేబర్తి పెద్ద చెరువు కు ప్రత్యేక పూజలు

**మర్కూక్ జనవరి 29(ప్రజాజ్యోతి)**

కూడవెల్లి వాగు జాతర ప్రారంభం అయిన సందర్భంగా బుధవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి పెద్ద చెరువు లో గ్రామస్తుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మైసమ్మ తల్లికి, ఎల్లమ్మ తల్లికి, హనుమాన్ స్వామికి కొబ్బరికాయలు కొట్టి విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ తాజా మాజీ సర్పంచ్ అశోక్, తాజా మాజీ ఉప సర్పంచ్ స్వామి, జాలని యాదగిరి, ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి, స్వేరో సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు చిన్ని కృష్ణ, యువ నాయకుడు పోయిల బాలస్వామి, సారధి ఫౌండేషన్ చైర్మన్ గుడాల శేఖర్ గుప్త, మాట్లాడుతూ కూడవెల్లి వాగు జాతర ప్రారంభమైన సందర్భంగా కూడవెల్లి జన్మస్థలమైన చేబర్తి పెద్ద చెరువులో ప్రత్యేక పూజలు నిర్వహించి, చేబర్తి పెద్ద చెరువును పర్యాటక ప్రాంతంగా చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు దాదాపు 108 ఎకరాల విస్తీర్ణం కలిగిన పెద్ద చెరువు ద్వారా దాదాపు 300 ఎకరాల ఆయకట్టు ఉన్న ఈ



ప్రాంతాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా తీసుకొని అభివృద్ధి చేయాలని, చేబర్తి నుండి గంగాపురం వరకు చెరువు కట్టపై బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో నాయకులు జయరాం, నర్సింలు, గంధమల్ల తిరుపతి, గుడాల నరేష్, కరుణాకర్, సత్యం, గాలేష్, మహేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రోటోకాల్ పై ఎమ్మెల్యేతో బహిరంగ చర్చకు మేము సిద్ధమే

**- పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,**
**- సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 29:**

కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించడం లేదని బిఆర్ఎస్ నాయకులు ప్రకటనలు చేయడం సమంజసం కాదని,నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి ప్రోటోకాల్ పాటించడం లేదనే విషయం పై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని శివ్వంపేట మండల పిఏసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులి మామిడి నవీన్ గుప్తా సవాల్ విసిరారు.బుధవారం నాడు నవీన్ గుప్తా స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించారు.ప్రజా ప్రభుత్వం పై బీఆర్ఎస్ నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని వారు హెచ్చరించారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై దాడులకు ప్రయత్నిస్తే, ప్రతి దాడులకు మేము సిద్ధంగా ఉన్నామని వెంకటరామిరెడ్డి, నవీన్ గుప్తాలు స్పష్టం చేశారు,13 నెల కాలంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వం హామీలు ఇచ్చిన పథకాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు, పదవుల విలువలు తెలుసుకొని బిఆర్ఎస్ నాయకులు మాట్లాడాలని వారు హితవు పలికారు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కి ఎంత దూరం ఉంటే అంత మంచిదని ఆమె వెనుక ఉన్నవారిని తొక్కి వేసే అలవాటు కేవలం సునీత లక్ష్మారెడ్డి, కే ఉందన్నారు,మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఆశీర్వాదం వల్లే ఎమ్మెల్యేగా సునీత లక్ష్మారెడ్డి, గెలిచిందని వారు స్పష్టం చేశారు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి, ఓడినప్పటికీ ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని ఈ



విషయాన్ని ప్రజలు గమనించాలని వెంకటరామిరెడ్డి, నవీన్ గుప్తాలు అన్నారు, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వెంట ఉన్నవారందరూ ముందు ముందు సర్వస్వం కోల్పో యే ప్రమాదం ఉందని, అందరు జాగ్రత్తగా ఉండాలని వారు అభిప్రాయపడ్డారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, నాయకులు అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని వెంకటరామిరెడ్డి, నవీన్ గుప్తా ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్ రెడ్డి, నాయకులు బానోత్ రవి నాయక్, వారాల గణేష్, బలవంత్ రెడ్డి, బిజిలిపురం సత్తయ్య, కమలయ్య గారి వెంకటేష్, దానబోయిన కృష్ణ ,వంజరి నాగభూషణం, బాసంపల్లి ప్రభులింగం గౌడ్,ఇసారపు రాజు గౌడ్,ఇసారపు శ్రీనివాస్ గౌడ్, సరిగారి నారాయణ, లస్కరి ఆంజనేయులు, మెతుకు మల్లేష్ ,సోను, నారాయణ గారి యాదగిరి, సల్మాన్, బొట్టు కృష్ణ, మణికంఠ గౌడ్, ఇసుగారి వర్ధన్ తదితరులు ఉన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పై ఆటో డ్రైవర్ లకు అవగాహన సదస్సు



**యూసఫ్ గూడా, జనవరి 29 (ప్రజాజ్యోతి ) :**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా ట్రాఫిక్ వెస్ట్ జోన్ పరిధిలో కోట్ల విజయ భాస్కర రెడ్డి స్టేడియంలో 300 మంది ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ ముఖ్య అదితిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లకు పలు ఉల్లంఘనలు (యూనిఫాం వేసుకోకపోవడం, స్టాప్ లైన్ దాటడం, సిగ్నల్ జంప్, లైసెన్సు లేకపోవడం, సరైన రిజిస్ట్రేషన్ లేకపోవడం , సరైన ప్రదేశంలో పార్క్ చేయక పోవడం, వేరే వ్యక్తులకు ఇవ్వడం, ఇన్సూరెన్స్ లేకపోవడం మొదలైనవి) మరియు వాటి వల్ల జరిగే నష్టాలను, ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పై పలు సూచనలు చేశారు. అనంతరం ఆటో డ్రైవర్ల సమస్యలను (జిల్లాల నుండి వచ్చే ఆటోలు,టాక్సీ రిజిస్ట్రేషన్ కానీ ద్విచక్ర వాహనలు (ఓల, ఉబర్) వల్ల వారికి (ఆటో డ్రైవర్లకు) జరిగే నష్టాలను ఆటోడ్రైవర్ లు ట్రాఫిక్ అధికారులకు తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల వారితో సమన్వయం చేస్తామని డీసీపీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో హరిప్రసాద్ ( ఏసిపి వెస్ట్ జోన్ (ట్రాఫిక్) , జూబ్లీ హిల్స్,బంజారా హిల్స్ మరియు పంజా గుట్ట ఇన్స్పెక్టర్‌లు మరియు సిబ్బందితో పాటు ఎస్ఆర్ నగర్ ట్రాఫిక్ పోలీస్‌లు పాల్గొన్నారు.

## బొల్లారం ఆర్మీ పాఠశాలకు బాంబు బెదిరింపు

**- చెన్నై నుండి మెసేజ్ వచ్చిందన్న అధికారులు...**




**సికింద్రాబాద్ /కంటోంమ్మెంట్ 29 (ప్రజాజ్యోతి).**

హైదరాబాద్ బొల్లారంలోని ఆర్మీ పబ్లిక్ పాఠశాలకు బుధవారం ఆకతాయిల బాంబు బెదిరింపు ఈమెయిల్ రావడంతో ఆర్మీ అధికారులు, స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆర్మీ, పోలీస్ అధికారులు విద్యార్థులను ఇంటికి పంపించి పాఠశాలలో, చుట్టు పక్కల ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేసారు. బాంబు బెదిరింపు ఆర్మీ పాఠశాలకు గుర్తుతెలియని వ్యక్తులు మెయిల్ ద్వారా మెసేజ్ పంపించినట్లు ఆర్మీ పోలీస్ అధికారులు గుర్తించారు. కాగా ఈ బాంబు బెదిరింపు మెసేజ్ మెయిల్ బెదిరింపు తమిళనాడు ఈరోడ్ నుండి వచ్చినట్లు సమాచారం. అయితే ఈ మెసేజ్ ఫేక్ మెసేజ్ అని, గుర్తు తెలియని ఆకతాయిలు ఈ పనిచేసి ఉంటారని అధికారులు తేల్చారు. ఇలాంటి వదంతులు ప్రజలు నమ్మాల్సిన అవసరం లేదని ఈ విషయమై ఆర్మీ అధికారులు, పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉన్నారని ఓ అధికారి తెలిపారు.అయితే గత రెండు మూడు రోజులుగా ఇలాంటి మెసేజ్ లే వస్తున్నట్లు సమాచారం. కాగా పాఠశాల ఆవరణలోకి అధికారులు మీడియాకు అనుమతి నిరాకరించారు.

## వెంకన్న స్వామిని దర్శించుకున్న సేవెళ్ల మహేందర్



**చేవెళ్ల జనవరి 29(ప్రజా జ్యోతి):**

బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ల మహేందర్ బుధవారం చేవెళ్ల గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామిని బిజెపి మండల అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి తో కలిసి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారులు మహేందర్‌కు తీర్ధ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కుంచం శ్రీనివాస్, ఇంద్రసేనారెడ్డి, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, ధనుష్, చేగూరి ప్రవీణ్ రెడ్డి, జై సింహా రెడ్డి, అభిలాష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, మాచెందర్ రెడ్డి, బిజెపి బిజెవైఎం జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

## లక్ష డప్పులు వేయి గొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి

**– విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ళ జంగయ్య**

**– ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**



**యాచారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగనున్న లక్ష డప్పులు వేయి గొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నందివనపర్తిలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పాల్గొన్న వీహెచ్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య ఇతరులు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు అన్ని కులాలు మద్దతు తెలిపాయని అన్నారు. నాయకులంతా గ్రామాల్లో సమర్థవంతంగా పనిచేసి అన్ని గ్రామాల నుంచి మాదిగలంతా మహా ప్రదర్శనలో అసంఖ్యాకంగా డప్పు కళారూపాలతో పాల్గొనేలా సన్నద్ధం చేయాలని కోరారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి సిద్దాపురం శ్రీకాంత్, మండల అధ్యక్షులు మూలి మహేష్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు బోడ ముత్యాలు, గ్రామ అధ్యక్షులు మూలి వెంకటేష్ ప్రధాన కార్యదర్శి పంది సుధాకర్, సీనియర్ నాయకులు వెంకటరమణ, రాందాస్, బుగ్గ రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజా జ్యోతి నర్వ,జనవరి 29**

నేడు నర్వ మండల కేంద్రంలోని పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రం ను ప్రారంభించడం జరుగుతుందని సి ఈ ఓ ఉదయ్ కుమార్ ఒక ప్రకటన లో తెలిపారు.ఇట్టి కొనుగోలు కేంద్రము ప్రారంభోత్సవానికి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముఖ్య అతితులుగా హాజరై ప్రారంభించడము జరుగుతుందన్నారు.కాబట్టి ఈ కార్యక్రమం లో పాలకవర్గ సభ్యులు, డైరెక్టర్లు ఆయా గ్రామాల రైతులు, ప్రజలు, ప్రజా ప్రతినిధులు తదితరులు హాజరై విజయవంతం చేయాలాన్నారు.

## నారాయణపేట ఎమ్మెల్యే సంతకాన్ని ఫోర్జరీ చేసిన నిందితులు అరెస్ట్:సిఐ శివశంకర్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి29:**



నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి గారి నకిలీ లెటర్ ప్యాడ్ తయారుచేసి దానిమీద ఎమ్మెల్యే గారి సంతకాన్ని ఫోర్జరీ చేసి దాన్ని మరికల్లో గల కోటకొండ గురుకుల పాఠశాల లో వాచ్మెన్ అపాయింట్మెంట్ కొరకు వాడిన ఐదుగురు వ్యక్తుల అరెస్టు చేయడం జరిగిందని నర్వ మండలం పెద్దకడమూరుకు చెందిన సాకలి శైలేష్ అనే వ్యక్తి గతంలో బీసీ గురుకుల పాఠశాలలో 2017 నుండి 24 మార్చి వరకు అతిథి హిందీ అధ్యాపకుడిగా పని చేసినాడు అట్టి సమయంలో అతనికి గురుకులాలకు సంబంధించిన అధికారులతో కొంత సాన్నిహిత్యం ఏర్పడింది దాన్ని ఆసరాగా చేసుకున్న నిందితుడు అనేక మందికి గురుకుల లో సీట్లు ఇప్పిస్తానని మరియు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికేవాడు.ఆ క్రమంలో ప్రస్తుతం మరికల్లో ఉన్న కోటకొండ బీసీ గురుకుల పాఠశాల వాచ్మెన్ పోస్ట్ గురించి పైరవీ చేస్తానని అక్కడే స్వీపర్గా పనిచేస్తున్న తన వరుసకు మరదలు అయ్యే జ్యోతి అప్పటికే వాచ్ ఉమెన్ గా పనిచేస్తున్న సత్యమ్మ కు తెలుపగా అందుకు ఇద్దరు కలిసి శైలేష్ ను సంప్రదించగా అట్టి దానికి ఒప్పుకొన్న శైలేష్ పనిచేయడానికి లక్ష రూపాయలు అడిగి దీనికి ఎంఎల్ఏ నారాయణపెట గారి రికమండేషన్ లెటర్ కావాలి కానీ నేను ఆ యొక్క లెటర్ నకిలీది తయారు చేస్తా మరియు ఆమె యొక్క సంతకం కూడా నేనే ఫోర్జరీ చేస్తానని వారికి తెలిపి అందుకు వారు కూడా ఒప్పుకొనగా తర్వాత సత్తెమ్మ తనకు తెలిసిన వారి నుండి లక్ష రూపాయలు జ్యోతి కి ఇవ్వగా జ్యోతి అట్టి దానిలో 15000 ఉంచుకొని మిగతా 85000 శైలేష్ కి ఇచ్చింది తర్వాత నారాయణపేటలో అరుణ్ అనే వ్యక్తి వద్ద అతనికి 5000 ఇచ్చి అతని జిరాక్స్ సెంటర్లో నారాయణపేట ఎమ్మెల్యే గారు లెటర్ ని ఎడిట్ చేసి జిరాక్స్ తీసుకొని దానిమీద ఎమ్మెల్యే గారి సంతకాన్ని ఫోర్జరీ చేసి హైదరాబాదులో గల బిసి వెల్ఫేర్ కార్యాలయంలో అందజేసి అక్కడ నుండి మరికల్ ప్రిన్సిపాల్ అందేటట్లుగా చేసినాడు ఇట్టి విషయం ప్రిన్సిపాల్ ద్వారా గా ఎమ్మెల్యే గారి ఆఫీస్ కి తెలిపగా అట్టిది నకిలీగా గుర్తించిన ఎమ్మెల్యే గారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా దానిపై విచారణ చేపట్టి ఈరోజు పైన పేర్కొన్న నిందితులైన శైలేష్, జ్యోతి, సత్తెమ్మ,రాందాస్ మరియు అరుణ్ లను నారాయణపేట ఎస్ఐ వెంకటేశ్వర్లు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని సిఐ శివ శంకర్ తెలిపారు.

## మహిళల భద్రతకు పోలీస్ షి టీమ్

**అలంపూర్, జనవరి 29(ప్రజా జ్యోతి) :**



రాష్ట్ర ప్రభుత్వం మహిళల భద్రత కోసం పోలీస్ షి టీం బృందాన్ని ఏర్పాటు చేసిందని సభ్యులు శేషన్న, దివ్యవాణి, హనుమంతు, లోకేశ్వరి తెలిపారు. ఎస్పీ టి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో షీ టీం పోలీస్ బృందం బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే షి టీమ్ ఫోన్ నెంబర్ 8712670312 కు కాల్ చేసి సమచారం ఇవ్వాలని, వేధించే వారి భరతం పడతామని అన్నారు. సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ షి టీమ్ సభ్యులు పాఠశాల విద్యార్థినులకు తెలిపారు. విద్యార్థినులకు షి టీం సేవల గురించి, వేదింపులకు గురైనప్పుడు షి టీం ను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. మహిళల రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాల్లో ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు, లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు.వేధింపుల రకాలు, షి టీం ను అప్రోచ్ అయ్యే విధానం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు.బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి, పోక్సో కేసుల నమోదు, శిక్షల గురించి వివరించారు. మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు , లోకేశ్వరీ మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## పోటీపరిక్షాల్లో క్విజ్ పోటీలు దోహదపడుతాయి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్.

**– జడ్చర్లలో నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు**

**జడ్చర్ల జనవరి 29 (ప్రజా జ్యోతి)**



బిగ్ హెల్ప్ వారి సౌజన్యంతో జడ్చర్ల నియోజకవర్గ స్థాయి క్విజ్ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గత పది సంవత్సరాల నుండి నియోజకవర్గ స్థాయిలో కోడుగల్ పాఠశాల కేంద్రంగా బిగ్ హెల్ప్ సహాయంతో విద్యార్థుల సమగ్రభివృద్ధి కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. జిల్లా విద్యాధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ క్విజ్ నిర్వహణ వల్ల విద్యార్థులకు పోటీ పరీక్షల్లో లాభం చేకూరుస్తాయని తెలిపారు. బిగ్ హెల్ప్ వారు జిల్లా మొత్తం యూనిట్ తీసుకొని సేవా కార్యక్రమాలు చేయాలని జిల్లా విద్యాశాఖ సంపూర్ణ సహకారం అందిస్తానన్నారు. గెలుపు ఓటములు సమానంగా తీసుకోలన్నారు. మండల విద్యాధికారి మంజులా దేవి మాట్లాడుతూ విద్యార్థులకు క్విజ్ పోటీల వల్ల పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన మార్కులు రావడానికి అవకాశం ఉందన్నారు. క్విజ్ లో మొదటి స్థానం బాయ్స్ బాదేపల్లి రెండో స్థానం జిల్లా పరిషత్ పాఠశాల కోడుగల్, జిల్లా పరిషత్ పాఠశాల ఆలూరు గెలుపొద్దాయి. ఈ కార్యక్రమంలో సీఎంఓ బాలు యాదవ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి లక్ష్మి, బిగ్ హెల్ప్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శంకరయ్య ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ శెట్టి అసిస్టెంట్ డైరెక్టర్ అమరేందర్ రెడ్డి మిడ్జిల్ ఎంఈఓ సుధాకర్ రాజాపూర్ సుధాకర్ ఎంఈఓ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు అనంతప్ప జగదీష్, యుగంధర్, వెంకటరామి రెడ్డి, మల్లయ్య. మారుతి నారాయణ ,చంద్రకళ లక్ష్మీ, లక్ష్మీదేవమ్మ ఉపాధ్యాయ సంఘం నాయకులు తాహేర్ సునీల్ వివిధ పాఠశాల విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు షాహినాపర్వీన్, కృష్ణయ్య, అమరేందర్ రెడ్డి, ఉమాదేవి, స్లీవారెడ్డి, శశిధర్, శరణప్ప, అనసూయ, అబ్దుల్ బారి, కరుణాకర్, గోవర్ధన్, శ్రీనివాస్ శెట్టి, ఆంజనేయులు, మల్లికార్జునలింగం, కృష్ణ, తాహేర్, అంజలీదేవి, రవికుమార్, మదన్ కుమార్, అశోక్, లావణ్య పాల్గొన్నారు.

# డా. అగర్వాల్ హెల్త్ కేర్ ఐపీఓకు గ్లోబల్ ఇన్వెస్టర్ల ఆసక్తి

**శేరిలింగంపల్లి, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

డా. అగర్వాల్ హెల్త్ కేర్ లిమిటెడ్ ప్రారంభ ఐపీఓకు గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందనను అందుకుంది. సింగపూర్ ప్రభుత్వం, గోల్డ్‌మన్ సాక్స్, ఫిడెలిటీ సహా అనేక మందికి చెందిన అంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ. 875.50 కోట్లు సమీకరించింది. ఈ అంకర్ బుక్‌లో మోర్గాన్ స్టాన్లీ, టోకు యూరప్, మానిటరీ అథారిటీ ఆఫ్ సింగపూర్, గవర్నమెంట్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, నొమురా, పోలార్ క్యాపిటల్ ఫండ్స్, ది ప్రుడెన్షియల్ అష్యూరెన్స్ కంపెనీ, హెచ్ఎస్ బిసి గ్లోబల్ తదితర ప్రముఖ విదేశీ సంస్థలు పాల్గొన్నాయి. ఇప్పటికే, ఆనంద్ రాఠీ, ఎస్బిఐ సెక్యూరిటీస్, మెహతా ఎక్విటీస్, అద్రోయిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్, మాస్టర్ ట్రస్ట్ క్యాపిటల్, గియోజిత్ ఫైనాన్షియల్ లాంటి బ్రోకరేజ్ సంస్థలు ఈ ఐపీవోకు “సబ్‌స్క్రైబ్” రేటింగ్ ఇచ్చాయి. డా. అగర్వాల్ హెల్త్ కేర్ దేశంలో ఆదాయ పరంగా అతిపెద్ద నేత్ర సంరక్షణ సంస్థగా ఉన్నట్లు విశ్లేషకులు చెబుతున్నారు. సంస్థ వార్షిక ఆదాయం 1,332 కోట్లు, నికర లాభం 362 కోట్లు, పన్నుల తర్వాత నికర లాభం95 కోట్లుగా ఉంది. ఐపీవో తర్వాత దీని విలువ 1,26,983.7 మిలియన్లుగా ఉండనుంది. డా. అగర్వాల్ హెల్త్ కేర్ ప్రస్తుతం 14 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 117 నగరాల్లో 193 కేంద్రాలను కలిగి ఉంది. అంతర్జాతీయంగా 9 ఆఫ్రికన్ దేశాల్లో 16 కేంద్రాలు ఉన్నాయి. సంస్థ చైర్మన్ డా. అమర్ అగర్వాల్ నేతృత్వంలో, నయన సంరక్షణ రంగంలో 35 ఏళ్ల అనుభవంతో అభివృద్ధి చెందుతూ, 25% మార్కెట్ వాటాతో గణనీయమైన స్థాయిలో ఎదుగుతోంది.

# శిక్షణ ఫౌండేషన్ వారి మెటీరియల్ తో విద్యార్థులకు ఉపయోగం

**-శిక్షణ ఫౌండేషన్ మెంటర్ జి రమేష్**

**పరిగి, జనవరి 29 (ప్రజాజ్యోతి):**



వికారాబాద్ జిల్లా పరిగి మండలం ఎంపీపీ ఎస్ పరిగి అర్జున్ వాడ ప్రాథమిక పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ వారు విద్యార్థులకు ఫ్లాష్ కార్డ్స్ ను అలాగే ఫ్లాష్ కార్డ్ రికార్డ్ వర్క్ బుక్ ను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా పరిగి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాం మాట్లాడుతూ శిక్షణ ఫౌండేషన్ వారు అందించినటువంటి ప్రతి మెటీరియల్ కూడా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పరిగి మండలంలోని 56 ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఫౌండేషన్ కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషమని విద్యార్థుల కు ఫ్లాష్ కార్డ్, ఫ్లాష్ కార్డ్ రికార్డు వర్క్ బుక్ అందించినందుకు శిక్షణ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఈ మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రజలను మళ్ళీ మోసం చేయాలని చూస్తుంది

**బొంరాస్ పెట్ జనవరి 29 (ప్రజాజ్యోతి):**



బొంరాస్ పెట్ మండలం కేంద్రంలో కొడంగల్ మాజీ శాసనసభ్యులు పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలను మభ్యపెట్టి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో దగ్గర పడుతున్న సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మాయమాటలు మీ మళ్లీ మోసం చేయాలని చూస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు భాగంగా రైతు భరోసా పూర్తిగా అందించాలని గుర్తు చేశారు. రెండుసార్లు రైతు భరోసా ఇవ్వక పోవడం చాలా దారుణమని, సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజక వర్గం లో చంద్రవంచ సభలో మాట్లాడిన నాలుగు పథకాలు ప్రారంభం లో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి 15 నిమిషాల్లో రెండు సార్లు మాటలు మార్చడం జరిగిందని అన్నారు. వీటిని ప్రజలు గమనిస్తున్నారు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను సరైన గుణపాఠం చేస్తారని తెలిపారు. ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ అనేక పథకాలు అలాగే అనేక పథకాలు అమలు కాలేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, కోట్ల యాదగిరి, దేశ్య నాయక్, చాంద్ పాషా, నర్సింలు నాయక్ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి

**బొంరాస్ పెట్ జనవరి 29 (ప్రజాజ్యోతి):**



బొంరాస్ పెట్ మండల కేంద్రంలో బుధవారం రోజు బిజెపి మండల అధ్యక్షులు సిహెచ్ నర్సింలు అధ్యక్షతన కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీల కొరకు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తీయబెట్టారు. జనవరి 26 కోస్గి మండల పరిధిలోని చంద్రవంచాలో ముఖ్యమంత్రి స్వయాన హామీలు అమలు చేసిన చేస్తున్నట్లు చెప్పి అప్పుడే మాట మార్చి రైతులకు ఇంతగానో మోసం చేశారని ఈరోజు రాత్రి 12 తర్వాత రైతు భరోసా బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని చెప్పి అదే రోజు మాట మార్చడం సరైనది కాదని తెలిపారు. ఓ బి సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాబాయ్ నాయుడు మాట్లాడుతూ హైడ్రా పేరుతో పేదలపై విరుచుకుపడుతూ కేసీఆర్ను మించిన నియంతల రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి జగదీష్ సాగర్, మండల కార్యదర్శి ముకుందు, శ్రీనివాస్ సాగర్ ప్రజాపతి అడవయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# మంటల్లో కాలిన 10 క్వింటాల్ల మిర్చి

**-మిర్చికి నిప్పు పెట్టిన గుర్తు తెలియని వ్యక్తులు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జనవరి 29:**



అయిజ మండలం తొత్తినోని దొడ్డి గ్రామానికి చెందిన భార్కి భీమన్న మిర్చి బస్తాలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. మిర్చికి ధరలు లేకపోయిన ప్పటికీ నష్టాలులో ఉన్న రైతులు ఏదో విధంగా పండించిన మిర్చి పంటను మార్కెట్‌కు తీసుకువెళ్లి అమ్ముక రావాలని బస్తాల్లో నింపారు భోజనం చేసేందుకు ఇంటికి వెళ్లి గంట తరువాత వచ్చి చూసేసరికి బస్తాలకు నిప్పంటుకుని మండుతున్నాయి. అది చూసిన రైతుకు గుండె తరుక్కుపోయింది వెంటనే మంటలను ఆర్పగా 10 క్వింటాల్ల వరకు మిర్చి కాలిపోయినట్లు రైతు తెలిపారు. ఈ సంఘటనపై అయిజ తహసీల్దార్ కు ఫిర్యాదు చేసినట్లు రైతు భీమన్న తెలిపారు ఇటి విషయంపై ఎవరైతే మిర్చి కి నిప్పుపెట్టినారో అటు వారిని గుర్తించి తగిన శిక్ష వేయాలని పోలీస్ వారిని భీమన్నా కోరుతున్నాడు.

# భూముల సర్వేను నిర్వహించిన తాసిల్దారు బి వెంకటేష్



**(ప్రజా జ్యోతి) జనవరి/29/2025/**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సుమారు పది సంవత్సరాల క్రితం డబ్బులు ఇవ్వబడిన కృష్ణా మండలంలోని గూడెబల్లూరు గ్రామంలో సర్వే నిర్వహించి, సంగం బండ హై లెవెల్ కెనాల్ కు భూసేకరణ పూర్తి అయిన వివిధ రైతుల భూములను పంచనామా నిర్వహించి ఇరిగేషన్ శాఖకు అప్పగించడం అయినది. ఇట్టి సర్వే నందు మండల తాసిల్దార్ .వెంకటేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ అమరేందర్ రెడ్డి , DIA సర్వేయర్ తాను,DEE సతీష్ కుమార్, AEE వెంకటేష్ మరియు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

**ప్రజా జ్యోతి నర్వ మండలం జనవరి - 29**



10వ తరగతి విద్యార్థులకు సులభంగా అర్థంచేసుకునే విదంగా రూపొందించిన 2D,3D,యానిమేషన్,క్యూర్ కోడ్ తో కూడిన స్టడీ మెటీరియల్స్ ను నేడు నర్వ మండల పరిది లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కేజిబీవి పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ తెలిపారు. మధ్యాహ్నం 2:00 గంటలకు నర్వ మండల కేంద్రం లోని లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర మక్తల్ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి సొంత నిదులతో ఎర్పాటు చెసిన స్టడీ మెటీరియల్ ను మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవి పాఠాశాలల విద్యార్థులకు అందజేయడం జరుగుతుంది. కావున మండలంలోని, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,ఎస్సి, ఎస్టి, బీసి, మైనారిటీ, మహిళ, కిసాన్, యువజన కాంగ్రెస్, విభాగాల అద్యక్షులు, కార్యదర్శులు, అన్ని గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, విద్యార్థుల తల్లి దండ్రులు, పత్రికా విలేఖరులు, ప్రింట్ మీడియా, డిజిటల్ మీడియా సోదరులు హాజరు కావాలన్నారు.

## విద్యార్థులకు మానసిక ప్రశాంతత చాలా ముఖ్యం

**-ప్రిన్సిపల్ జి.మాధవి**




**నాగర్ కర్నూల్, జనవరి 29 ప్రజాజ్యోతి**

విద్యార్థులకు పౌష్టికాహారంతో పాటు మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని కళాశాల ప్రిన్సిపల్ జి.మాధవి అన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర బాల్ స్వస్త్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 300 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి నట్లు ప్రిన్సిపాల్ జి మాధవి తెలిపారు. పరీక్షలు సమీపించడంతో విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి ఎలాంటి ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు వ్రాయుటకు వైద్యులు డాక్టర్ మహతి, డాక్టర్ అభిషేక్ రెడ్డి లు పలు సూచనలు చేశారు. విద్యాభ్యాసం ఒత్తిడి రహితంగా మెరుగైన విద్యకు ఆరోగ్యం తోడ్పడుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు పౌష్టికాహారంతో మానసిక ప్రశాంతత కూడా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త స్వప్న, ఫార్మసిస్ట్ వినోద్ ,అధ్యాపకులు రవి ప్రకాష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడి పందేల స్థావరాలపై పోలీసుల దాడులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 29 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మక్తల్ మండలం గుడిగండ్ల గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెం పెట్టుకొని కోడిపందాలు ఆడుతుండగా టాస్క్ ఫోర్స్,మక్తల్ పోలీసులు అంజదా బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో దాడులు ఒక్కసారిగా దాడులు నిర్వహించడంతో అక్కడ ఉన్న కొంతమంది పారిపోగా ముగ్గురు వ్యక్తులను పోలీసులు పట్టుకున్నారు. ఆ ముగ్గురు వ్యక్తుల నుండి కోళ్లను, 10,000/- రూపాయలను, 10 ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. కోడిపందాల స్థావరం పై పోలీసులకు ఒకసారిగా దాడులను నిర్వహించడం తో కొంత మంది పరారయ్యారని ముగ్గురు వ్యక్తుల నుండి స్వాధీనం చేసుకున్నటువంటి 10 ద్విచక్ర వాహనాలను పట్టుకొని సీజ్ చేయడం జరిగిందని అట్టి వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని మక్తల్ ఎస్సై -2 ఆచారి తెలిపారు.

## స్కూటీని వెనకనుంచి ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

**యాచారం, జనవరి 29 (ప్రజాజ్యోతి):**

స్కూటీని కారు ఢీకొనడంతో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందారు. బుధవారం సిఐ నరసింహారావు తెలిపిన వివరాల మేరకు తక్కళ్ళపల్లిలో హాచరీస్ లో పశ్చిమ బెంగాల్ కు చెందిన బాపి రెహమాన్ (40), జాబెల్ (38) కూలీలుగా పనిచేస్తున్నారు. అయితే వీరు ఇరువురు ఈనెల 28న స్కూటీ (బిఆర్ నెం టీఎస్ 11 ఈఎన్ 2632)పై తమ సొంత పనుల కోసం యాచారం వెళ్లి రాత్రి 9 గంటలకు తక్కల్లపల్లికి తిరిగి వస్తుండగా యాచారం నుంచి మాల్ వైపు వెళుతున్న కారు (బిఆర్ నెం. టీజీ 05 ఎ 8272) డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంతో స్కూటీపై వెళు తున్న ఇద్దరు వ్యక్తులను వెనక నుంచి ఢీ కొట్టాడు. దీంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలవ్వడంతో విషయం గమనించిన కొందరు వారిని సమీప స్టార్ లైఫ్ ఆసుపత్రికి తరలించారు. స్కూటీ నడుపుతున్న రెహమాన్ మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించారని తెలిపారు. కాగా గాయాలైన మరో వ్యక్తి జాబెల్ చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. మృతుడు రెహమాన్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

## ప్రభుత్వం ఉపాధి హామీ ఉద్యోగులకువేతనాలు చెల్లించాలి ఏపీవో శంకర్

**మోమిన్ పెట్ జనవరి 29 (ప్రజా జ్యోతి)**



ఉపాధి ఉద్యోగులకు జీతాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పెండింగ్లో ఉన్న జీతాలు చెల్లించి న్యాయం చేయాలని ఏపీవో శంకర్ అన్నారు బుధవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయము లోఎంపీడీవో విజయలక్ష్మి కు ఉపాధి హామీ ఉద్యోగులు పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉపాధి హామీ ఉద్యోగులకు మూడు నెలల నుంచి వేతనాలు రావడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఉపాధి హామీ ఉద్యోగులకు వెంటనే ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు జీతాలు రాక కుటుంబాలు గడపడం కష్టంగా మారిందని వారు అన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలు పెట్టిన నాలుగు పథకాలలో ఒకటైన ఆత్మీయ భరోసా విజయ వంతానికి పండుగ సెలవులు అనకుండా రాత్రింబవలు కష్టపడి పనిచేసిన మా కష్టాన్ని కూడా గుర్తించకుండా మూడు నెలల జీతాలు ఇవ్వకపోవడం వల్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు వచ్చాయి .కుటుంబ నిత్యవసర సరుకులు కొనుక్కోవడానికి రోజువారి విధులకు హాజరు కావడానికి బండిలో పెట్రోల్ కు బస్సు కిరాయిలకు పైసలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని అన్నారు పాల బిల్లు కూరగాయల ఇంటి అద్దె పిల్లల చదువులకు ఫీజులు బ్యాంకులో తీసుకున్న రుణాలు ఈఎంఐ కట్టలేక చిట్టి కట్టే వారికి సకాలంలో డబ్బులు ఇవ్వక గత రెండు నెలలుగా జీతాలు వస్తాయని ఆశతో రోజువారి ఖర్చులకోసం స్నేహితుల బంధువుల దగ్గర చేతి బదులు చేసిన వాటికి ఇంతవరకు తిరిగి డబ్బులు ఇవ్వలేక అందరి ముందు మా పరువు పోతుంది మళ్ళీ ఎవరినైనా పైసలు బదులు అడిగితే ఎక్కడ కూడా మమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని అన్నారు పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి శాసన మంత్రి జీతాలు ఇచ్చేటట్లు తగిన చొరవ తీసుకొని శాఖ అధికారులకు ఆర్థిక శాఖ అధికారులకు ఆదేశాలు వచ్చినప్పటికీ శాఖ అధికారులు నిర్లక్ష్యం ప్రిన్సిపల్ సెక్రెటరీ ఇవ్వని జీతం ఇచ్చినట్టు చెప్పడం ఆర్థిక శాఖ వారు ఇచ్చిన నిధులను తిరిగి తీసుకోవడం మమ్మల్ని మరింత బాధకు గురి చేస్తుందన్నారు ప్రభుత్వం తక్షణమే పెండింగ్ జీతాలు ఇస్తూ ప్రతి నెల ఒకటవ తేదీన జీతం విడుదల చేయాలని ద్వారా ప్రభుత్వానికి మనవి చేయుచున్నామని ఇట్టి మా ఆవేదనను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు పోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో ఈసీ కె వికాసు టి ఏ గంగయ్య, వెంకటేష్, రాములు, ఎల్లయ్య, సీవో సతీష్, రాజు, పి ఎ ఎస్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, ఎఫ్ ఏ అడివి రెడ్డి , జనార్ధన్, మాణిక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దామర్ చెడ్ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్ర శ్రీశైలం ఉపాధ్యక్షుడు జగదీష్

**బషీరాబాద్ జనవరి 29 ప్రజా జ్యోతి**



బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామంలో బుధవారం రోజు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కృష్ణ, ఎర్ర కిష్టప్ప, అంజిలప్ప, గోపాల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎర్ర శ్రీశైలం, ఉపాధ్యక్షులు జగదీష్, ఎర్రబాబు, ప్రధాన కార్యదర్శి కె వెంకటేష్, కార్యదర్శి ఎం గోపాల్, సాహయ కార్యదర్శి కె సాయప్ప, అధికార ప్రతినిధి బాలరాం, ప్రచార కార్యదర్శి నందిస్, కార్యనిర్వాహక సభ్యులు, ఈ సురేష్, సి అశోక్, ఎర్ర వెంకటేష్, ఎర్ర రాఘవ్, లవ్ కుమార్, ఎర్ర జగదీష్ లను ఏకగ్రీవ గ్రామ పెద్దల సమక్షం లో ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవం గా ఎన్నుకు న్నందుకు గ్రామ పెద్దలకు ధన్యవాదాలు, ఫిబ్రవరి 7న హైదరాబాదు లో జరిగే లక్ష డప్పులు వేయ్యి గొంతుకల కార్యక్రమానికి మా గ్రామ తరఫునుంచి తరలివెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తా మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కే మొగులప్ప, వై సాయప్ప, నాని, వై గోపాల్, గ్రామ పెద్దలు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదు

**- మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా,**

**- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమణ గౌడ్,**



**జనవరి 29 (ప్రజాజ్యోతి):**

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి గౌరవానికి భంగం కలిగిస్తే ఊరుకునేది లేదు,శివ్వంపేట మండల కేంద్రంలో బుధవారం నాడు విలేకరుల సమావేశం నిర్వహించిన మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రమణ గౌడ్ లు మాట్లాడుతూ,,ప్రభుత్వ ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాని కాంగ్రెస్ నాయకులు అధికారిక కార్యక్రమాలలో ప్రోటోకాల్ ఉల్లంఘిస్తూ ఎమ్మెల్యే గౌరవానికి భంగం కలిగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను పార్టీ సభలుగా మారుస్తున్నారని విమర్శించారు. గ్రామాలలో సర్పంచ్ ఎలక్షన్ కోసమే ప్రభుత్వం పథకాల ఆశ చూపుతుందని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు.రాబోయే లోకల్ సర్పంచ్ ఎన్నికల కోసమే నాలుగు పథకాలు అంటూ మండలంలోని ఒక్క గ్రామానికి మాత్రమే ఇవ్వడం సిగ్గుచేటు అని అన్నారు,కాంగ్రెస్ నాయకులకు దమ్ముంటే అన్ని గ్రామాల ప్రజలకు అర్హులైన వారందరికీ పథకాలు వచ్చేలా కృషి చేయాలి...ఇకనైనా కాంగ్రెస్ నాయకులు చౌకబారు విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు. లేనిపక్షంలో సర్పంచ్ ఎలక్షన్ లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు అని వారు అన్నారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాఘ అమావాస్య సందర్భంగా బగలాముఖి శక్తిపీఠంలో ప్రత్యేక పూజలు!





**– భక్తులకు అన్నదానం నిర్వహించిన స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త – స్వరూప రాణి కుటుంబసభ్యులు!!**

**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 29:**

దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బుధవారం మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు,బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంక రించి,అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రా యామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మ వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి,నానా విధఫలాలతో నైవేద్యం సమర్పిం చడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణం లో అమ్మ వారికి మహామంత్ర హావనము అత్యంత వైభవంగా నిర్వహిం చడం జరిగింది. మాఘ అమావాస్య పర్వదినం కావడంతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర, ఢిల్లీ రాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిట లాడింది. మాఘ అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి దర్శన భాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి ప్రతి అమావాస్యకు మాదిరిగానే స్వర్గీయ పబ్బ అంజయ్య – రామమ్మ జ్ఞాపకార్థం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త – స్వరూప, పబ్బ మహేష్ గుప్త – స్వాతి దంపతులు తమ స్వంత డబ్బుల తో బాగా అమావాస్య సందర్భంగా వేలాదిగా తరలి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్య క్రమంలో మాజీ తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్) ఛైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి పుణ్య దంపతులు, తెలుగు చలనచిత్ర నిర్మాత, వారాహి చలనచిత్ర బ్యానర్ కొర్రపాటి సాయి, శివంపేట గ్రామపంచాయతీ మాజీ పాలకవర్గం సభ్యులు,పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, భగలాముఖి శక్తిపీఠం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రత కల్పించమని ఎస్సైకి వినతి మండల సెక్రెటరీలు,ఎంపీఓలు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**

గ్రామాలలో నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలలో లబ్ధిదారులకు చేకూరవలిసిన ప్రభుత్వ పథకాల విషయంలో అనర్హుల పేర్లు నమోదై అర్హుల పేర్లు గల్లంతయాయని గ్రామాలలో ప్రజలు అధికారుల పట్ల అసభ్య కరమైన పదజాలంతో దూషిస్తున్నారని బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్సై లింగం కి ఫిర్యాదు చేశారు. గతంలో జక్కపల్లి, నత్నాయపల్లి, లింగాపూర్, రామ చంద్రపూర్ గ్రామ పంచాయతీ సెక్రెట రీలపై గ్రామస్తులు కొంత మంది ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ పథకాల విషయంలో అసభ్యకర పదజాలంతో దూషించారని పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా చూడాల ని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్సై ప్రభుత్వ అధికారుల విధి నిర్వహణలో ఎవరైనా ఆటంకం కలిగించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# వెంకట్రావుపేట జాతరలో పాల్గొన్న చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట జనవరి29 (ప్రజా జ్యోతి ) :**

వెంకటేశ్వర స్వామి దయతో ప్రజలంతా పాడి పంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని వెంకట్రావుపేట లో జరిగిన వెంకటేశ్వర స్వామి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘ అమావాస్య సందర్భం గా ఏటా ఇక్కడ జాతర నిర్వహించడం అనవాయితీగా వస్తుందని, వెంకటేశ్వర స్వామి జాతర కోసం వేలాది మంది భక్తులు తరలి రావడం జరుగు తుందన్నారు.. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంధారి లత నరేందర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షడు అక్కం స్వామి.మాజీ సర్పంచ్ సీలివెరీ రాంరెడ్డి. వెంకటేషం. తోగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షడు సాయి.నాయకులు ఎన్నం భూపాల్ రెడ్డి.పంది రాజు. బెజ్జనబోయిన అనిల్.రాములు గ్రామ పార్టీ అధ్యక్షులు ఒళపు నారాయణ. NSUI మండల అధ్యక్షులు ప్రవీణ్. జంగాపల్లి ఆంజనేయులు. బరేంకల స్వామి. పంది నాగరాజు. కలేపు రాజు .ఇందిరమ్మ కమిటీ సభ్యులు మహమ్మద్ షఫీ. యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్. రమేష్. సాజిద్. తదితరులు పాల్గొన్నారు..



# పంచాయతీ సెక్రెటరీ పై తిరగబడిన ఇద్దరు వ్యక్తులకు కేసు నమోదు

**మోమిన్ పేట్ జనవరి 29 (ప్రజా జ్యోతి )**



పంచాయతీ సెక్రెటరీ విధి నిర్వహణలో ఉండగా ఇద్దరు వ్యక్తులు దుర్భాషలాడిన సంఘటన మోమిన్పేట్ మండల పరిధిలోని మల్రెడ్డి గూడెంలో చోటు చేసుకున్నది ఎస్సై అరవింద్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి బుధవారం మోమిన్ పెట్ మండలం మల్రెడ్డి గూడెం గ్రామానికి చెందిన పట్లోల విజయభాస్కర్ రెడ్డి టేకులపల్లి గ్రామానికి చెందిన నీ రడి మాణిక్యం అనే ఇద్దరు వ్యక్తులు పంచాయతీ సెక్రెటరీ విధి నిర్వహణలో ఉండగా ప్రకృతి వనం నర్సరీ స్థలం విషయంలో పంచాయతీ సెక్రటరీ వీధులకు ఆటంకం కలిగించి ఇద్దరు వ్యక్తులు ఆమెపై దుర్భాషలాడటం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఇద్దరు వ్యక్తులను ఎస్సై అరవింద్ ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత,

**– మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా**



**శివ్వంపేట ప్రజాజ్యోతి జనవరి 26:**

శివ్వంపేట మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బ్యాగరి చంద్రయ్య ఇటీవలే మృతి చెందడం జరిగింది,ఈ విషయాన్ని గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా తన సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొగ్గుల యాదగిరి, చేర్వలా అశోక్, నాయిని వేమారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కుమ్మరి శంకర్, బిఆర్ఎస్ నాయకులు చిక్కుడు బాలేష్, బ్యాగరీ నవీన్, బ్యాగరి నరేందర్, బ్యాగరీ పవన్, మ్యాదరి ప్రసాద్, బొగ్గుల కుమార్, కుమ్మరి కృష్ణ, తదితరులు ఉన్నారు,

# నల్లవాగు ప్రాజెక్ట్ రబీ సీజన్ సాగునీటి విడుదల నిలిపివేత.

**కల్హే ర్. 29 జనవరి ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో కల్హేరు మండలంలోని చిన్న నీటి పారుదల ప్రాజెక్ట్ నల్లవాగు రబీ సీజన్ ఆయకట్టుకు రెండో విడత విడుదలవుతున్న సాగునీటిని గురువారం నిలుపుదల చేస్తున్నట్లు నల్లవాకు ప్రాజెక్టు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అలేఖ్య రెడ్డి తెలిపారు. ప్రాజెక్టు ఎడమ తూము కాలువ ద్వారా ఆరుతడి పంటలకు సాగు నీరు అందిస్తున్నామని. రెండో విడత విడుదల వ్యవధి పూర్తవడంతో నిలిపివేసి ఫిబ్రవరి నెల 15 వ తేదీ 3వ విడత సాగునీళ్లందిస్తామన్నారు తెలపడం జరిగింది

## రైతు భరోసా దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు.

**– రైతులు సద్వినియోగం చేసుకోవాలి... ఏ డి ఏ నూతన్ కుమార్**

**కల్హే ర్. 29 జనవరి ప్రజా జ్యోతి**



సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ ఆఫీసుల్లో మరియు అన్ని మండల కేంద్రాలలో .రైతు భరోసా పథకం కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఏ డి ఏ నూతన్ కుమార్ తెలిపారు. ఇప్పటివరకు రైతు భరోసా కొరకు దరఖాస్తు చేసుకోలేని వారికి నారాయణఖేడ్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు తమ ధ్రువపత్రాలను మండలం వారీగా వ్యవసాయ శాఖ ఆఫీసుల్లో కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. 2024 డిసెంబర్ చివరి వరకు పూర్తయిన రిజిస్ట్రేషన్లు, డిజిటల్ ప్రక్రియ పూర్తయిన వారు తమ పట్టా పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు ధ్రువపత్రాలను అందజేయాలని సూచించారు.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

**– విద్యుత్తు అంతరాయం పై ప్రణాళిక రూపొందించండి**

**– సమీక్షా సమావేశం లో సిఈ యు బాలస్వామి స్పష్టం**



**మెదక్ (ప్రజాజ్యోతి )**

సమాజం మరియు ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపకుండా ఊహించని విధంగా విద్యుత్తు ఆగిపోకుండా విద్యుత్తు అంతరాయం నివారించేందుకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని సీఈ,యు బాలస్వామి స్పష్టం చేశారు. బుధవారం నాడు మెదక్ సర్కిల్ ఇంచార్జ్ సిఈ నేతృత్వంలో జిల్లా అధికారి సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ శంకర్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని డివిజన్ కార్యాలయంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ పై డిఈ, ఏడి లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఈ బాలస్వామి మాట్లాడుతూ విద్యుత్తు అంతరాయం కావచ్చు కమ్యూనికేషన్లు, నీరు మరియు రవాణాకు అంతరాయం, రిటైల్ వ్యాపారాలు, కిరాణా దుకాణాలు, గ్యాస్ స్టేషన్లు, ఎటిఎం లు, బ్యాంకులు మరియు ఇతర సేవలు కొనసాగెందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య పరికరాల వినియోగాన్ని నిరోధించండి.విద్యుత్తు అంతరాయం చిట్కాలు ఫ్రీజర్లు మరియు రిఫ్రిజిరేటర్లను మూసి ఉంచండి. జనరేటర్ని ఉపయోగించండి, కానీ ఆరుబయట మరియు కిటికీలకు దూరంగా మాత్రమే. మీ ఇంటిని వేడి చేయడానికి గ్యాస్ స్టవ్ లేదా ఓవెన్ ఉపయోగించవదు. ఎలక్ట్రికల్ సర్జ్ నుండి నష్టాన్ని నివారించడానికి ఉపకరణాలు మరియు ఎలక్ట్రానిక్లను డిస్కనెక్ట్ చేయండి. మందులను శీతలీకరించడం లేదా శక్తి-ఆధారిత వైద్య పరికరాలను ఉపయోగించడం కోసం ప్రత్యామ్నాయ ప్రణాళికలను కలిగి ఉండలన్నారు .సమీక్షా సమావేశం లో చీఫ్ ఇంజనీర్ యు బాలస్వామి తో పాటు మెదక్, తుప్రాన్, నర్సాపూర్, డిఈఈ చంద్ పాషా ఏడిలు మోహన్ బాబు ,రమణారెడ్డి ట్రాన్స్కో డిఈ లు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలు ప్రభుత్వ ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి

**-ఇద్దరు పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు**

**-సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.రఘు**

**నాగర్ కర్నూల్, జనవరి 29 ప్రజా జ్యోతి**

జిల్లా ప్రజలు జిల్లా ఆసుపత్రిలో అందించే ఉచిత ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆర్.రఘు అన్నారు.బుధవారం జిల్లా పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఇద్దరు పురుషులకు కుట్టు కోతలేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు సూపరిండెంట్ డాక్టర్ ఆర్.రఘు ఒక ప్రకటనలో తెలిపారు.నో స్కల్పెల్ వ్యాసెక్టమీ(ఎన్ ఎస్ వి) ఆపరేషన్లు ప్రత్యేక ప్రభుత్వ శిక్షణ పొందిన వైద్యులతో ఆపరేషన్లు నిర్వహిండం జరిగిందని, ఈ ఆపరేషన్ అత్యంత సులువుగా చేయవచ్చని ఆపరేషన్ అనంతరం అదే రోజు పేషంట్లను డిస్చార్జ్ చేయడం జరిగిందని అన్నారు.ఈ ఆపరేషన్ చేసుకోవడంతో పురుషులకు ఎలాంటి బలహీనతలు రావని సాధారణంగానే జీవించవచ్చునని సంసార జీవితంలో ఎలాంటి మార్పు ఉండన్నారు.ఈ ఆపరేషన్ లో ప్రత్యేక వైద్యులు డాక్టర్ సి.హనుమంతరావు, రెసిడెన్షియల్



మెడికల్ అధికారి డాక్టర్ రవి శంకర్, డాక్టర్ దశరథం,డాక్టర్ సంతోష్ అభిరామ్,హెల్త్ అసిస్టెంట్ టి.యాదగిరి సిబ్బంది పాల్గొన్నారు.

## 2006 సంవత్సరంలో ఏర్పాటు చేసుకున్న రోడ్డును 2025 లో పునరుద్ధన

**– జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్ హాయత్నగర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీ రోడ్ నం 5 నుండి ఆర్టీసీ సూపర్వైజర్ కాలనీ రోడ్డు మీదుగా జాతీయ రహదారి పైకి సులభంగా వెళ్లేందుకు 2006 సంవత్సరంలో 19 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన రోడ్డును వినాయక్ నగర్ కాలనీ వాసులు శర్మ మరియు 2006లో వివిధ కాలనీలతో కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి అధ్యక్షుడిగా గుర్రం బాల్ రెడ్డి మరయు కమిటీ సహకారంతో చేసిన రోడ్డును ఈరోజు ముఖ్యఅతిథిగా ఆహ్వానించి జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి తో వివిధ కాలనీ సంక్షేమ సభ్యులు అందరూ కలిసి రోడ్డును పునరుద్ధరణ చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 2006 సంవత్సరంలో అప్పుడున్న చీఫ్ సెక్రటరీ ,కలెక్టర్ మరియు సంబంధిత అధికారులతో విన్నవించుకొని జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసుకొని భూగర్భ డ్రైనేజ్ మరయు రోడ్డు భవిష్యత్తులో అభివృద్ధి చెందే కాలనీలకు ఎంతో ఉపయోగపడుతుందని అధికారుల్ని స్వయంగా ఇక్కడికి రప్పించి ఏర్పాటు చేసిన రోడ్డును, ఈరోజు నా చేతిలో మీదుగా మళ్లీ పునరుద్ధరణ చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని ఇక్కడికి విచ్చేసిన వారందరికీ మరియు అప్పటి జేఏసీ కమిటీ సభ్యులందరికీ నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. బొమ్మల గుడి వద్ద నుండి ప్రయాణించే



వివిధ కాలనీవాసులు మరియు ప్రధానంగా వినాయక నగర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ వాసులందరికీ సులభంగా జాతీయ రహదారి పైకి వెళ్లే విధంగా ఈ రోడ్డు ఉంటుందని అన్నారు. అదేవిధంగా ప్రధానంగా ఉన్న కాలనీల డ్రైనేజ్ ట్రంక్ లైన్ ఈ రోడ్డు లైన్ నుండే ఉందని తెలియజేశారు. ప్రత్యేక శ్రద్ధతో ఎంతోమంది కాలనీ ప్రజలకు ఉపయోగపడుతుందని ఆలోచనతో రోడ్డును పునరుద్ధరణ చేయడానికి ఆలోచించి వెలికి తీసి సహకరిస్తున్న వినాయక నగర్ కాలనీ సంక్షేమ సభ్యులకు మరియు ఆర్టీసీ కాలనీ సంక్షేమ సభ్యులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సభ్యులు సీతరామ శర్మ .బాల్ రెడ్డి,కళ్లెం రవీందర్ రెడ్డి, కళ్లెం శంకర్ రెడ్డి,జట్ట మహేష్, కొండల్ రెడ్డి,.యాదగిరి,.లక్ష్మణ,లక్ష్మయ్య,, శ్రీనివాస్,రమణ,ప్రకేష్ రెడ్డి,కృష్ణ మరయు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎంపిక పై హర్షం అభినందించిందిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్,( ప్రజాజ్యోతి )29 జనవరి 25**

క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వివిధ శాఖల ఉద్యోగులను కొనియాడారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైన విద్యా, వ్యవసాయం, పంచాయతీ విభాగాల ఉద్యోగులను శాలువాలతో కలెక్టర్ సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యువజన మరియు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ (ఏ ఐసిఎస్ )ఉద్యోగుల క్రీడా పోటీలలో భాగంగా ఈనెల 24 మరియు 25 తేదీలలో హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో మన జిల్లా తరఫున 20 మంది క్రీడాకారులు వివిధ క్రీడా పోటీలలో పాల్గొనడం జరిగిందని అందులో నలుగురు వివిధ శాఖల్లో పని చేస్తూ పోటీల్లో పాల్గొని క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎంపికయ్యారు అన్నారు .ప్రతి ఏటా ప్రభుత్వం ఉద్యోగులకు క్రీడలు నిర్వహిస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ప్రభుత్వమే అన్ని ఖర్చులు భరించి క్రీడాకారులను పంపడం జరుగుతుందన్నారు. వీరందరూ కూడా ఫిబ్రవరి నెల మొదటి వారంలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని వివరించారు. ఉద్యోగులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే విధినిర్వహణలో చురుకుగా పనిచేస్తారు. ప్రభుత్వం క్రీడలకు ఎంతో




ప్రాధాన్యం ఇస్తుందని అన్నారు. ఉద్యోగుల ఎంపిక పట్ల ఆయా శాఖ అధికారులను అభినందించారు. అనంతరం జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులను శాలువాలతో సన్మానించారు. 1. సతీష్ – మండల పంచాయతీ అధికారి(ఎంపీవో ) తూప్రాన్– క్యారమ్స్ 2. రాజశేఖర్ గౌడ్ –అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ (ఏఈవో ) – 400 మీటర్ల పరుగు. 3. శ్వేతా కుమారి పి.డి. బి విద్యాశాఖ –హాకీ క్రీడ 4. శారద పి.డి బి విద్యాశాఖ–హాకీ క్రీడ, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎం. నగేష్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి నాగరాజు, జిల్లా అగ్రికల్చరల్ అధికారి వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేటలో మొదలైన ఎన్నికల కోలాహలం..

**సర్పంచ్ బరిలోకి ఎనిమిది మంది అభ్యర్థులు....**

**మొదలుపెట్టిన నాయకుల ప్రచారం..**

**వేడెక్కుతున్న రాజకీయం.......**

**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతి చిట్టి శ్రీకాంత్ గౌడ్..**










పెద్ద శంకరంపేట లో రాజకీయం వేడెక్కింది మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానిక ఎలక్షన్ నోటిఫికేషన్ రాకముందే స్థానిక ఎలక్షన్ల కోలాహలం మొదలైంది. మేము సిద్ధం అంటూ ఇప్పటినుండి జోరుగా ప్రచారాలు జరుగుతున్నాయని సమాచారం సర్పంచ్ ఎలక్షన్ లోకి కాంగ్రెస్, బి ఆర్ఎస్, బిజెపి, పోటీ పడనున్నాయి.. ఎలక్షన్ పోటీలో కాంగ్రెస్ పార్టీ నుండి4 గురు సర్పంచ్ అభ్యర్థులు ఎలక్షన్ బరిలోకి దిగుతున్నారని ,టిఆర్ఎస్ నుండి ఇద్దరు అభ్యర్థులు బిజెపి నుండి ఇద్దరు అభ్యర్థులు బరిలో ఉన్నారని పెద్ద శంకరంపేట లో గుసగుసలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే 11 నెలలుగా వాయిదా పడుతూ వస్తున్న సర్పంచ్ ఎలక్షన్లు జనవరి ఆఖరి వారంలో నోటిఫికేషన్ వచ్చే సమాచారం ఉందని ఫిబ్రవరిలో మూడు విడుదలుగా ఎలక్షన్లు జరుగుతాయని పెద్ద శంకరంపేట్ ప్రభుత్వ అధికారులు ముందస్తు ఓటర్ జాబితాలను తాజాగా వార్డు వార్డులుగా తాజాగా 18 సంవత్సరాలు నిండిన కొత్త పేర్లు కూడా నమోదు చేసి పొందుపరిచారు.. పెద్ద శంకరంపేట్ గ్రామంలో 1 వార్డు నుండి 14 వార్డులు ఉండగా మొత్తం ఓటర్ల సంఖ్య 6595మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 3250,, స్త్రీలు3345 మంది ఓటర్లు ఉన్నారని స్థానిక ఎలక్షన్ సమరంలోకి పోటీ పడనున్న అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ నుండి ..1) ఆర్యన్ సంతోష్ కుమార్ 2) తాజా మాజీ సర్పంచ్ అలుగుల సత్యనారాయణ. 3) విగ్ర%శీ% వేణుగోపాల్ గౌడ్ 4) విగ్ర%శీ% రాజన్ గౌడ్ ఉన్నారు . టిఆర్ఎస్ పార్టీ నుండి1) మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. 2) ఆ సూరి మురళి పంతులు పోటీలో ఉంటారని.. భారతీయ జనతా పార్టీ నుండి బండ్ల శ్రావణ్ కుమార్. ఎర్ర అంబదాస్ గౌడ్ పోటీలో ఉంటారని ప్రజలు అంచనా వేస్తున్నారు.. అయితే సర్పంచ్ ఎలక్షన్ లో ఏ పార్టీ గుర్తు ఉండదు కనుక ఇండిపెండెంట్ అభ్యర్థులు కూడా సర్పంచ్ కు ఎంతమంది పోటీలో ఉంటారో చూడాలి. కాంగ్రెస్ పార్టీ నుండి నలుగురు పోటీలో అధిష్టానం నిర్ణయానికి ఎవరు కట్టుబడి ఉంటారో నారాయణఖేడ్ నియోజకవర్గ ఎమ్మెల్యే సంజీవరెడ్డి సర్పంచ్ గా ఎవరి పేరు నమోదు చేస్తారో ఇండిపెండెంట్గా ఎవరు పోటీ చేస్తారు చూడాలి. అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీలో నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి పెద్ద శంకరంపేట్ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ కు ఖరారు చేస్తారా,, లేదా పేట బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆసురి మురళి పంతులు కు టికెట్ దక్కుతుందా చూడాలి. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ కు బి ఆర్ ఎస్ నుంచి టికెట్ దక్కితే బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మురళి పంతులు ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీలో ఉంటాడా, లేదా చూడాల్సి ఉంది అయితే మొదటిసారిగా పెద్ద శంకరంపేట్ లో సర్పంచ్ బరిలోకి దిగనున్న బిజెపి భారతీయ జనతా పార్టీ పోటీలో ఉందంటున్నారు. భారతీయ జనతా పార్టీ నుంచి బండ్ల శ్రావణ్ కుమార్,, ఎర్ర అంబదాస్ గౌడ్ బరిలోకి ఉన్నారని. ఇందులో నుంచి ఏ ఒక్క అభ్యర్థి, పెద్ద శంకరంపేట్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ పడనున్నారని సమాచారం, ఈ ఎనిమిది మంది అభ్యర్థులలో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలక్షన్ పోటీలో ఎవరుంటారు. ఎంతమంది అభ్యర్థులు నామినేషన్ వేస్తారో ఎంతమంది అభ్యర్థులు విత్ డ్రా లు చేసుకుంటారు .ఎవరు పోటీలో ఉంటారో గెలుపు ఎవరిని వరిస్తుందో పెద్ద శంకరంపేట్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ప్రజలు ఎవరికి పట్టం కడతారో వేచి చూడాల్సి ఉంది

# రిజర్వాయర్ల కెనాల్ భూసేకరన వేగవంతం చేయాలి

**సిద్దిపేట :** రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్ల డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్లో రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్ డిస్ట్రిబ్యూషన్ కెనాల్ భూసేకరణ ప్రక్రియ గూర్చి ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇరిగేషన్ శాఖ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిజర్వాయర్ కెనాల్ గురించి పూర్తి వివరాలను కలెక్టర్ కి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి నీటిని పంపిణీ ప్రక్రియ కు సంబంధించిన మెజర్ కెనాల్ పనులు దాదాపు పూర్తయిన మైనర్ మరియు సబ్ మైనర్ కెనాల్ యొక్క భూసేకరణ ప్రక్రియ పూర్తి అయితే జిల్లాలో ఆయకట్టు గణనీయంగా పెరిగే ఆస్కారం ఉందని తెలిపారు. భూసేకరణ అనేది ఆయా గ్రామాల్లో ఒక్కో కారణం చేత అడ్డంకులు ఎదురవుతున్నందున్న అన్ని విషయాలను నోట్ చేసుకుని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు పీల్డులో ఒక




ప్రక్కా ప్రణాలికతో వెళ్లాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కెనాన్ నిర్మించేందుకు కావలసిన భూసేకరణ వివిధ మండలాల వారీగా మండల రెవెన్యూ, ఇరిగేషన్ ఒక టీం గా ఏర్పడి ఆయా గ్రామాల్లో కాలువల భూసేకరణ వేగవంతంగా జరపాలి. కాలువలో వల్ల జరిగే ప్రయోజనాలను వివరిస్తూ భూసేకరణ జరపాలని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ల్యాండ్ ఆక్యువెషన్, గీత, ఆర్డిఓ సదానందం, ఇరిగేషన్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## NIEPID లో ప్రారంభమైన దివ్యంగన్ ల స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ మీట్.



%చీ×జూ×ణ% దివ్యంగన్ ల స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ మీట్ ను ప్రారంభిస్తున్న అతిధులు రామకృష్ణ ,పాణిగ్రాహి ,,%ణతీ% చంద్రమతి %దీ ఎ% రాంకుమార్ ..

**సికింద్రాబాద్ /కంటోంమ్మెంట్ 29 (ప్రజాజ్యోతి)** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ ఆఫ్ ఇన్టాలెక్చువల్ దిసబులిటీ మేధో వైకల్యాలు( %చీ×జూ×ణ% ) గతంలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది మెంటల్లి హ్యాండీక్యాప్ వికలాంగులు (ఎన్ఐఎంహెచ్) అని పిలిసేవారు ,సికింద్రాబాద్‌లోని బోయినపల్లి మనోవికాస్‌నగర్‌లో 1984 లో భారత ప్రభుత్వ సామాజిక న్యాయం %డ% సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వయంప్రతిపత్తమైన సంస్థగా స్థాపించబడింది ఈ ప్రస్తుత %చీ×జూ×ణ% దివ్యంగన్ బోయినపల్లి . మేధో వైకల్యం ఉన్న వ్యక్తుల ప్రారంభ గుర్తింపు, అంచనా, విద్య, శిక్షణ మరియు పునరావాసంకు సంబంధించిన పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టడానికి మానవ వనరుల అభివృద్ధిని ప్రోత్సహించడం ఇన్స్టిట్యూట్ జాతీయ ప్రయోజనాల దృష్ట్యా మేధోపరమైన వైకల్యాలు (దివ్యాంగజన్) ఉన్న వ్యక్తులకు నాణ్యమైన సేవలను అందించడానికి అంకితం చేయబడింది. 29 . 30 . రెండు రోజుల పటు జరిగే దివ్యంగన్ స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ మీట్ బుధవారం సికింద్రాబాద్‌లోని బోయినపల్లి మనోవికాస్‌నగర్‌లో గల %చీ×జూ×ణ% లో ఘనంగా ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి వాసవి ఇంటర్నేషనల్ సంస్థల అధిపతి రామకృష్ణ , %చీూజ +వీ% పాణిగ్రాహి , లా కాలేజ్ ప్రిన్సిపాల్ ,%ణతీ% చంద్రమతి ,ఇండియన్ ఆయిల్ ప్రతినిధి ప్రణయ్ %చీ×జూ×ణ% డైరెక్టర్ %దీ ఎ% రాంకుమార్ లు ముఖ్య అతిధులుగా ఫల్గుణి 30 వ దివ్యంగన్ ల స్పెషల్ ఎంప్లాయీస్ నేషనల్ మీట్ 2025 ను ప్రారంభించారు , ఈ సందర్బంగా %చీ×జూ×ణ% డైరెక్టర్ %దీ ఎ% రాంకుమార్ మాట్లాడుతూ .. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థల్లో శిక్షణపొందుతున్న దివ్యాంగులు తమ ప్రత్యేకతలను చాటుకోవడానికే 30వ జాతీయస్థాయి స్పెషల్ ఎంప్లాయిస్ మీటు నిర్వహిస్తున్నట్లు ఇది మేధో వైకల్యం ఉన్న వ్యక్తుల వృత్తిపరమైన సామర్థ్యాలను ప్రదర్శించడానికి విజయవంతమైన నమూనాగా పరిగణించబడుతుంది అని అన్నారు ,దివ్యాంగులకు ఉపాధిని కల్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసేందుకు వివిధ సంస్థలు ముందుకొస్తుండడం శుభసూచికమన్నారు. అలాంటి. సంస్థల్లో ఆలిమ్కి, ఆశా, ఎన్టీపీసీ, యూత్ ఫర్ జాబ్స్, వాసవిక్లబ్, ఫినోమ్, ఐటీసీ, లయన్స్ క్లబ్లంటి ప్రఖ్యాతిగాంచిన సంస్థలు అందిస్తున్న సహకారం మరువలేనిదా అన్నారు. పలు సంస్థలు సాధారణ పౌరులకు ధీటుగా దివ్యాంగులకు సమాన హక్కులను కల్పించడమేకాకుండా సమాన వేతనాలు ఇస్తుండడం సంతోషకరమని అన్నారు. దేశ నలుమూలల్లో సుమారు 150 సంస్థలు దివ్యాంగులకు ప్రత్యేక శిక్షణనిస్తున్నాయని తెలిపారు. ఈనెల 30న ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవవర్మ హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కొల్లి నాగేశ్వర్రావు, సతీశ్, చంద్రమతి, డాక్టర్ సమీర్, మర్రి ప్రవీణ్, అశోక్, ప్రణయ్ లతోపాటు నిపిడ్ డయల్ విభాగాధిపతి శ్రీనివాస్, డాక్టర్ శ్రావణ్, ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.